
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

2-7-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 153 పేజీలు: 10+4 వెల: 6.50

**మేథా పాట్కర్‌కు ఐదేళ్ల జైలు, జరిమానా** 5లో

**పార్లమెంటు ఆవరణలో కూటమి ఎంపీల నిరసన**

# తొలిరోజు 94% పెన్షన్లు పంపిణీ

**విజయవాడ,జులై 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి సోమవారం గంటన్నర పాటు నిలిచిపోయింది.నేటి నుంచి ఏపీలో పెంచిన సామాజిక పెన్షన్లను పంపిణీ కార్యక్రమం పెనుమాకలో సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించారు.పెన్షన్లు పంపిణీ జరుగు తుండగా ఉన్నట్లుండి సర్వర్‌లో సాంకేతిక లోపం ఏర్పడింది. పెన్షనర్లు ఐరిస్, థంబ్ పడకపోవడంతో పంపిణీ నిలిచింది.ఈ లోపం ఎందుకు ఏర్పడిందనే అంశంపై ఆరా తీస్తున్నారు.సర్వర్‌లోపం ఏర్పడటానికి కారణాన్ని అన్వేషించారు.మొదట ఇందుకు పలు కారణాలను ఊహించారు.మానవ తప్పిదమా? సాంకేతిక లోపమా! అనే విషయంలో అధికారులు ఆరా తీసారు.చివరికి సాంకేతిక లోపంగా గుర్తించారు.

ఇందుకు గంటన్నర వరకు సమయం పట్టింది.సాంకేతిక లోపాన్ని సరిదిద్ది ఈ సాయంత్రానికి కల్లా 61లక్షలమందికి పెన్షన్‌ను పంపిణీ చేసారు. మొత్తం 65లక్ష పైచిలుకు పెన్షన్ పంపిణీ దారులున్నారు. మిగిలిన నాలుగు లక్షల మందిపై లబ్దిదారులకు రేపు నెన్షన్‌ను అందిస్తారు. ముందే ప్రకటించినట్లు పెన్షన్లు పంపిణీ మంగళ వారం కూడా కొనసాగుతుంది.



సోమవారం పెనుమాకలో లబ్దిదారుకు పెన్షన్ అందిస్తున్న చంద్రబాబు, అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు, చిత్రంలో మంత్రి లోకేష్, అధికారులు తదితరులు

# మీకు..నేనున్నాను

**ప్రజలకు సిఎం చంద్రబాబు భరోసా**

**వారికి ఇక ఎలాంటి కష్టాలు రానివ్వనని హామీ**

**పెనుమాకలో లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందించిన సిఎం చంద్రబాబు**

**నులకమంచంపై కూర్చొని వారిచ్చిన టీ తాగిన సిఎం**

**విజయవాడ,జులై1, ప్రభాతవార్తప్రతినిధి:** "నేనుండగా మీకు కష్టం రానివ్వను, ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటా,ఎన్నికల్లో గెలిచింది నేను కాదు,మీరు" అంటూ ఏపీ సీఎం నారా చంద్ర బాబు నాయుడు సోమవారం పెనుమాకలో ఇంటింటికి తిరుగుతూ స్వయంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసారు.సాక్షాత్తు ముఖ్యమంత్రి పెన్షన్లు అందించేందుకు.తమ బాగోగులు తెలుసుకునేందుకు నేరుగా తమ ఇంటికే తన కుమారుడు,మంత్రి లోకేష్‌తో కలిసిరావడంతో లబ్ది దారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్‌భరోసా కార్యక్రమం పండుగ వాతావరణంలో ఆరంభమైంది. 65లక్షల 18వేల496 మంది వివిధ ఫింఛన్‌దారులకు గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింట ఫించన్లు పంపిణీకి సంబంధించి రూ.4వేల 399.89 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.మంగళగిరి నియోజకవర్గం పెనుమాక ఎస్టీకాలనీలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.ఆయన నేరుగా తమ కాలనీలోకి రావడం అక్కడి నివాశితులను ఆశ్చర్య చకితులను చేస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్,ఇతర అధికారులతో కలిపి పూరిగుడిసెలో ఉన్న లబ్దిదారు బాణావత్ >>2


లబ్ధిదారు ఇచ్చిన టీ తాగుతున్న చంద్రబాబు

**ఈ పెన్షన్ పండుగ**

# చరిత్రాత్మకం

**ఒకే నెలలో పింఛన్లకు రూ.4408 కోట్లు ఖర్చు చేస్తున్నాం: సిఎం**

**అమరావతి,జులై 1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పండుగ వచ్చిందని సిఎం నారా చంద్రబాబునాయుడు సంతోషం వ్యక్తంచేశారు.ఒకేనెలలో పెన్షన్లకు రూ. 4,408 కోట్లు ఖర్చుచేయటం చారిత్రాత్మకమని, ఇంత కంటే శుభదినం మరొకటిలేదని అన్నారు. సోమ వారం ఉదయం మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలోని ఎస్టీ కాలనీలో లబ్దిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో >>2

# వడివడిగా అమరావతి

**గత ప్రభుత్వ నిర్వాకంతో పోలవరానికి రూ.70వేల కోట్ల నష్టం: సిఎం**

**విజయవాడ, జులై1,ప్రభాతవార్తప్రతినిధి:** పేదల ప్రయోజనాలకు అత్యధిక ప్రాధాన్యత నిస్తూ తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమం వారి జీవన ప్రమాణాలు పెంపులో మొదటి అడుగుపడిందన్నారు.సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని మహానేత ఎన్టీఆర్ చెపారు. ఆయన స్పూర్తితో మా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.మహిళల మీద అత్యాచారాలకు పాల్పడే వారికి ఇదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు.గత ప్రభుత్వ అయిదేళ్ళు ప్రజలను అణచివేయాలని చేసింది. చివరికి ప్రజలే ఆ ప్రభుత్వాన్ని తరిమి కొట్టారు. మా ప్రభుత్వంలో ప్రజలకు పూర్తి స్వేచ్ఛ ఉంటుందన్నారు. పెనుమాకలో ఫించన్లు పంపిణీని ప్రారంభించిన అనంతరం మసీదు సెంటర్‌లో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో గ్రామస్తులు, అబ్దిదారులతో ఆయన మాట్లాడారు.కొత్త ప్రభుత్వంలో మొదటగా ఫించన్లు పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. రాజధాని విషయంలో జగన్ ప్రభుత్వం దురాన్యాయంగా వ్యవహరించిందన్నారు.రాజధాని ఉనికి లేకుండా చేసిందన్నారు.ఇప్పుడు అధికార బాధ్యతలు మనం చేపట్టిన క్రమంలో రాజధాని నిర్మించుకునే విషయంలో ఒక స్పష్టతతో ముందుకు వెళ్ళాలన్నారు.రెండున్నర నుంచి మూడేళ్ళలో రాజధాని నిర్మాణం మనం పూర్తి చేసుకోవాలన్నారు.ఇందుకు అనుగుణంగా అడుగులు వేస్తున్నామన్నారు.కీలక కార్యాచరణ చేపట్టామన్నారు. రాజధాని పునర్మిణాం కూడా మనకు ఒక పెద్ద సవాలు లాంటిది. ఇం >>2

# 100% గ్రామాలకు రక్షితమంచినీరు అందిస్తాం


సోమవారం గొల్లప్రోలులో ఎన్టీఆర్‌భరోసా పింఛన్ల చెక్కును ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సిఎం పవన్

**పంచాయితీరాజ్‌లో అప్పులు చూసి జీతం వద్దని చెప్పేశా..**

**కాకినాడ మాఫియా స్వరూపం బయటపడుతోంది**

**గొల్లప్రోలులో పింఛన్లు పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం పవన్**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,జులై 1, ప్రభాతవార్త :** రాష్ట్రాభివృద్ధి.. ప్రజా సంక్షేమం కోసం నేను బలమైన సంకల్పంతో ఎన్నికలకు వచ్చాను.. ప్రజలంతా జనసేనను వందశాతం విశ్వసించారు. వందకు వంద స్ట్రయిక్ రేటు ఇవ్వాలని కోరితే.. ప్రజలంతా నిండు మనసుతో ఆశీర్వదించారు. ఇప్పుడు పాలనలోనూ అదే బలమైన సంకల్పాన్ని చేసుకుంటున్నాను.. వం దశాతం గ్రామాలకు పూర్తిస్థాయి రక్షిత మంచినీటి పథకం అమలైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేయాలి.. ప్రతీ గ్రామం గొంతు తడవాలి .. ప్రతీ ఇంటికి లోటు లేకుండా నీరు అందాలి.. కాలుష్యపు నీరు లేకుండా ప్రజలందరి ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలి అన్నదే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అన్నారు. మొన్నటి వరకు ఎన్నికల సమయంలో విమర్శలు, ప్రతి విమర్శలు అయిపోయాయి. ఇప్పుడు పూర్తిగా పాలన పరమైన సవాళ్లను అధిగమించాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేసిందనీ, వాటిని గాడిలో పెట్టేందుకు పూర్తిస్థాయిలో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సోమవారం పిఠాపురం నియోజకవర్గం, గొల్లప్రోలులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. రూ.3వేల పింఛనును రూ.4వేలకు పెంచి ఏప్రిల్ నుంచి అమలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీమేరకు గత మూడు నెలలకు సంబంధించిన రూ.3వేలు కలిపి మొత్తంగా రూ.7వేలు పింఛను పంపిణీ చేశారు. పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలుకి చెందిన దివ్యాంగురాలు మేడిశెట్టి నాగమణికి మొదటి పింఛను అందించారు. అనంతరం పింఛనుదారులతో స్వయంగా మాట్లాడి వారి సాధక బాధకాలు తెల్సుకున్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడారు. నన్ను నిండు మనసుతో ఆశీర్వదించి గెలిపించిన పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు వేలవేల ధన్యవాదాలు. గెలవగానే పెద్ద ఊరేగింపు నిర్వహించాలని చాలా మంది చెప్పారు. అయితే నియోజకవర్గానికి ఏదైనా మేలు కలిగించే విషయంతోనే వారి ముందుకు వచ్చి కృతజ్ఞతలు చెప్పుకోవాలని తలంపుతో ఈరోజు పింఛన్ల పంపిణీ >>2



## పెన్షన్ల పంపిణి అతి పెద్ద విజయం

**సమాచార మంత్రి పార్థసారధి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జులై1:** రాష్ట్రంలో దిగ్విజయంగా సాగిన పెన్షన్ల పంపిణీ ప్రక్రియ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సాధించిన అతిపెద్ద విజయంగా అందరూ భావిస్తున్నారని సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖ మంత్రి డాక్టర్ కొలుసు పార్థసారధి వెల్లడించారు. సోమవారం విజయవాడ తాడిగడప లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివిధ పెన్షన్ల పంపిణీ ప్రక్రియపై మంత్రి మాట్లాడారు. దాదాపు రాష్ట్రంలో 61.76లక్షల మందికి ఎన్నడూ లేనివిధంగా ఒకే రోజు 12గంటల సమయంలో దాదాపు రూ. 4,170 కోట్లు పెన్షన్లుగా పంపిణీ చేశామని మంత్రి తెలిపారు.ఇంత పెద్దమొత్తంలో పెన్షన్ల పంపిణీ ప్రక్రియ ఒక రికార్డు అనిపేర్కొన్నారు. ఉదయం 6గంటల >>2

# 4న హస్తినకు సిఎం

**కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల, మరికొందరితో భేటీ అయ్యేఅవకాశం**

**విజయవాడ,జులై 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు జూలై4న ఢిల్లీకి వెళ్ళనున్నారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి ఆయన ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు.చంద్రబాబు అక్కడ కేంద్ర ఆర్ధిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు నేతలతో సమావేశం అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. కేంద్రం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు.కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రానికి గతంలో రావాల్సిన నిధులు, కొత్తగా తెచ్చుకోవాల్సిన పథకాలపై నిర్మలా సీతారామన్‌తో చర్చించే అవకాశం ఉంది.గత ప్రభుత్వం తీసుకున్న రుణాలు నుంచి తేరుకొనేందుకు కేంద్రం నుంచి అవసరమైన మద్దతును కోరడంతో పాటు రాష్ట్రానికి విరివిగా నిధులు అందించి అమరావతి.పోలవరం నిర్మాణానికి పూర్తి స్థాయిలో సహకరించాలని కోరనున్నట్లు సమాచారం.ఈ సందర్భంగా సీఎంగా తొలిసారి ఢిల్లీ వెళ్తున్నందున ప్రధాని నరేంద్రమోడీని సైతం కలిసే అవకాశం ఉందంటున్నారు.ఆయన అప్పాయింట్‌మెంట్‌కు చంద్రబాబు ఇప్పటికే తమ పార్లమెంటరీ పార్టీ నేత ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో కూటమికి చెందిన కేంద్ర మంత్రులు కింజరపు రామ్మోహననాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మలతో సీఎం చంద్రాబు బేటీ కావడంతో పాటు వారితో కలిసి ప్రధాని నరేంద్రమోడీని కలిసే అవకాశం ఉందుంటున్నారు. ప్రస్తుతం కేంద్ర బడ్జెట్‌పై కసరత్తు కొనసాగుతుంది.శాఖల వారిగా సమీక్షలు,వివిధ రంగాల నిపుణులు ద్వారా బడ్జెట్ కేటాయింపు అంశాలపై చర్చలు జరుగుతొన్న నేపథ్యంలో చంద్రబాబు పర్యటనకు కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పోలవరానికి సంబంధించి అంతర్జాతీయ నిపుణులు పరిశీలించి రెండు రోజుల్లో నివేదికను రూపొందించి సీఎం చంద్రబాబు, కేంద్రానికి సమర్పించే అవకాశం ఉంది.చంద్రబాబు ఇటీవల పోలవరంపై శ్వేత్రం విడుదల చేసారు.ఈ ప్రాజెక్టు నిర్మాణంలో తదుపరి కార్యచరణ ఎలా ఉండాలనే విషయంపై కేంద్ర జలశక్తి అధికారులతోను చర్చించే అవకాశం ఉందంటున్నారు. గత ప్రభుత్వ అలసత్వం వలన గత ప్రభుత్వం డయాఫ్రమ్‌వాల్ దెబ్బతింటే రెండేళ్ళ వరకు గుర్తించక లేకపోయిందని పోలవరం ప్రాజెక్ట్‌పై శ్వేత పత్రం విడుదల చేసే సందర్భంలో చంద్రబాబు అభియోగించారు. డయాఫ్రమ్ నిర్మాణానికి రూ.990కోట్లు అవుతుందన్నారు.రిపేర్లు చేసిన ఎంత వరకు ఆగుతుందో చెప్పలేమన్నారు.ఇప్పటికే రిపేర్లు చేసినా సీఫేజ్ ఎంతపోతుందో చెప్పలేక పోతున్నామన్నారు. ఈ క్రమంలో చంద్రబాబు >>2

# 6న ఇద్దరు తెలుగు సిఎంల భేటీ

**విభజన సమస్యలపై చర్చిద్దామని తెలంగాణ సిఎం రేవంత్‌కు సిఎం చంద్రబాబు లేఖ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై1:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం సాయంత్రం లేఖ రాశారు. రాష్ట్ర విభజన అంశాలపై ఈ లేఖ రాశారు. ఇరు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న విభజన సమస్యలను పరిష్కారించుకుందామని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇందుకు ఈనెల 6న మధ్యాహ్నం హైదరాబాద్‌లో సమావేశమవుదామని ప్రతిపాదన చేశారు. పరస్పర సహకారం తెలుగు ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుందన్నారు. విభజన జరిగి పదేళ్లు దాటినా చాలా సమస్యలు అలాగే ఉన్నాయని, పలు అంశాలు పరిష్కారం కాలేదని చంద్ర బాబు పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల ముఖాముఖి సమావేశాలతోనే ఇవి పరిష్కారం అవుతాయని ఏపీ సిఎం ఆ లేఖలో పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు సహకారాన్ని పెంపొందించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఉమ్మడి అంశాల సామరస్య పరిష్కారానికి ఎదురు చూసున్నట్లు లేఖలో వెల్లడించారు. తెలుగు రాష్ట్రాలకు ఇచ్చిన విభజన హామీలను ఆ లేఖలో ప్రస్తావించారు. ఇచ్చిన విభజన హామీల పరిష్కారం కోసం కలిసి చర్చించుకోవడమే మంచిదన్నారు.పరస్పర సహకారం >>2



# ప్రధానికి మీరు తలవంచడమా?

**స్పీకర్‌ను ప్రశ్నించిన రాహుల్**

# లేదు..గౌరవించా

**రాహుల్‌కు జవాబిచ్చిన స్పీకర్ ఓంబిర్లా**



**లోక్‌సభలో స్పీకర్, ప్రతిపక్షనేత మధ్య ఆసక్తికర సంవాదం**

**న్యూఢిల్లీ, జులై 1:** ప్రధాని మోడీ ముందు స్పీకర్ ఓంబిర్లా తలవంచినట్లు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. సోమవారం లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ స్పీకర్ ఎన్నిక జరిగిన రోజున ఆ ఘటన జరిగినట్లు చెప్పారు. పోడియం వద్ద షేక్‌హ్యాండ్ ఇస్తున్న సమయంలో మోడీ ముందు బిర్లా తలవంచినట్లు రాహుల్ ఆరోపించారు. కానీ తాను షేక్ హ్యాండ్ ఇచ్చిన సమయంలో బిర్లా నిటారుగా నిలుచున్నట్లు చెప్పారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, స్పీకర్ ఓం బిర్లా మధ్య లోక్‌సభలో వాగ్వాదం జరిగింది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడారు. ప్రధాని మోడీ ముందు స్పీకర్ ఓంబిర్లా తలవంచి నమస్కరించినట్లు రాహుల్ ఆరోపించారు. దానికి స్పీకర్ ఓం బిర్లా బదులిస్తూ పెద్దలను గౌరవించే సంస్కృతిని తాను పాటిస్తున్నట్లు తెలిపారు. 18వ లోక్‌సభకు స్పీకర్‌గా ఎన్నుకున్న సమయంలో.. ప్రధాని మోడీతో కలిసి తాను కూడా స్పీకర్ పోడియం వద్దకు వెళ్లానని, షేక్‌హ్యాండ్ ఇస్తున్న సమయంలో తాను ఓ విషయాన్ని గమనించినట్లు రాహుల్ తెలిపారు. తాను చేయి ఇచ్చి షేక్‌హ్యాండ్ ఇచ్చినప్పుడు మీరు నిటారుగా నిలబడ్డారని, కానీ ప్రధాని మోడీ షేక్‌హ్యాండ్ ఇచ్చినప్పుడు మీరు ఆయన ముందు తలవంచారని రాహుల్ ఆరోపించారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఓం బిర్లా స్పందించారు.పెద్దలను గౌరవించాలన్న సంప్రదయాన్ని తాను పాటిస్తున్నట్లు బిర్లా పేర్కొన్నారు. ప్రధాని మోడీ.. సభా నేత అని, సంస్కృతీ సంప్రదాయాల ప్రకారంతో పాటు వ్యక్తిగతంగా.. పెద్దలను గౌరవించడం తన ఉద్దేశం అని, సమ ఉజ్జీలను సమానంగా చూస్తానని, అదే తాను నేర్చుకున్నట్లు బిర్లా తెలిపారు. చైర్‌లో ఉండి కూడా ఓ విషయాన్ని చెప్పదలుచుకున్నానని, పెద్దల ముందు తలవంచడం తన సంస్కృతి అని, అవసరం అయితే వారి పాదాలను తాక నున్నట్లు కూడా బిర్లా వెల్లడించారు. రాహుల్‌గాంధీ మాట్లాడుతూ ఈ సభలో స్పీకర్ కన్నా ఎవరూ పెద్ద కాదు అని, ఆయన ముందు అందరూ తల వంచాలన్నారు. నేను మీ ముందు తల వంచుతానని, యావత్ ప్రతిపక్షం కూడా అలాగే చేస్తుందని రాహుల్ పేర్కొన్నారు. స్పీకరే కస్టోడియన్ అని, ఆయన మాటే లోక్‌సభలో తుది అంశమన్నారు. లోక్‌సభ సభ్యులుగా తాము స్పీకర్ సేవలో ఉన్నట్లు రాహుల్ తెలిపారు. మీరు ఏం చెప్పినా వింటామని,కానీ సభలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని రాహుల్ కోరారు. తొలుత రాహుల్ తన ప్రసంగంలో మాట్లాడుతూ శివుడి ఫొటోను చూపించారు. అయితే రూల్స్ ప్రకారం ఫొటోలను చూపించడం కుదరదు అని స్పీకర్ పేర్కొన్నారు.



సోమవారం పెనుమాక గ్రామంలో ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం చంద్రబాబు

# మీకు..నేనున్నాను

>> పాములు నాయక్ ఇంటికి వెళ్ళారు. పాములు నాయక్‌కు వృద్ధాప్య. ఆయన కుమార్తె ఇస్లావతి బాయికి వితంతు, భార్య సీతాబాయికి రాజధానిలో భూమిలేని పేదలకు ఇచ్చే పెన్షన్ లభిస్తుంది. వారు ముగ్గురు లబ్దిదారులకు స్వయంగా ఫించను అందజేసారు. లబ్దిదారుల కుటుంబసభ్యులతో ఆయన మాట్లాడారు. వారి స్దితిగతులు తెలుసుకుని తీవ్రంగా చలించారు. నవారు మంచెంపైనే ఆయన కూర్చుని, వారిచ్చిన టీని ఎంతో ఆత్రతగా తాగారు. అయిదేళ్ళ మీరు ఎన్ని కష్టాలు అనుభవించారో, స్వయంగా చూస్తున్నానంటూ ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఇక మీకు సమస్యలుంవడవు., మీకు ఇల్లు నిర్మించి అందజేస్తామని సీఎం చంద్రబాబు వారికి చెప్పారు. కొందరు పేదరికంలోనే పుట్టి అందులోనే చనిపోతున్నారు. వారి జీవితాలు మారాలన్నారు. దానికి ఏం చేయాలో అనే అంశంపై ఆలోచన చేస్తానన్నారు. పిల్లల్ని బాగా చదివిస్తే మీ జీవితాలు బాగుపడతాయన్నారు. ఇస్లావతి బాయి పిల్లలను చదువుకోవాలని చంద్రబాబు సూచించారు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నేను మీ జీవితాల్లో వెలుగులు నింపడానికే ఉన్నానన్నారు. మీరు నాతో అన్ని విషయాలు చెప్పుకొండి, లోకేష్ ప్రజాదర్బర్‌లో అన్ని విషయాలు తెలియజేయండన్నారు. నేను సామాన్యగానే ఉంటాను. మీరు నన్ను కలుసుకోవచ్చు. తనతో ఉన్న అధికారుతో ఆయన ఎస్టీ కాలనీ వెంటనే అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇక కూటమి ప్రభుత్వం ఫించన్ల పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎక్కడా నిర్లక్ష్యానికి తావు ఇవ్వకూడదన్న ఆదేశాలను ప్రభుత్వం జారీ చేసింది. తొలి రోజే 100శాతం పంపిణీ పూర్తయ్యేలా అధికారులు కార్యచరణ పూర్తి చేసారు. మొదటి రోజే 100శాతం పంపిణీ పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఒక్కో సచివాలయ ఉద్యోగి 50 మంది పింఛనుదారులను కేటాయించారు. కొన్ని చోట్ల అంగన్‌వాడీ, ఆశా సిబ్బందిని వినియోగిస్తున్నారు. తొలిరోజు ఎవ్వరైనా పెన్షన్ తీసుకోక పోతేవారు రెండవ రోజు తీసుకునేలా ఏర్పాట్లు చేసింది. సీఎం చంద్రబాబు పెనుమాకకు పెన్షన్లు పంపిణీ చేసేందుకు స్వయంగా రావడం ఆ గ్రామస్తులను ఉత్సాహపరిచింది. వారు ఆయనతో ఎంతో సన్నిహితంగా మెసులుతూ తమ గోడు విన్పించుకున్నారు. సీఎం చంద్రబాబు వారితో చాలా సామాన్యంగా ఉంటూ, వారి మాటలు వింటూ ముందుకు సాగారు. సీఎం చంద్రబాబు రక్షణ సిబ్బంది ప్రజల విషయంలో చాలా సమన్వయంతో ,సమయస్పూర్తితో వ్యవహరించింది.

## పెన్షనర్ కాళ్లు కడిగిన మంత్రి రామానాయుడు

**ప్రభాతవార్త: పాలకొల్లు (నరసాపురం):** రాష్ట్ర జల వనరుల మంత్రి నిమ్మల రామానాయుడు పెన్షన్ల పంపిణీని తన నియోజకవర్గంలో నిజంగా పెద్ద పండుగలాగా జరిపారు. పాలకొల్లు నియోజక వర్గంలో అడివిపాలెం గ్రామంలో మహిళ పెన్సనర్ కాళ్ళుకడిగి ఆమెకు రూ.7వేలు పెన్సన్ అందజేసారు. పలువురు దివ్యాంగులకు ఆయన రూ.15వేలు పెన్సన్ పంపిణీ చేసారు పాలకొల్లు నియోజకవర్గంలో మొత్తం పెన్సన్ దారులకు పెన్సన్ పంపిణి చేయడం జరిగిందన్నారు.

ఎన్‌టిఆర్‌భరోసా పెన్సన్ క్రింద జిల్లాలో 2,32,885 మందికి రూ.97.69కోట్లు ఇంటింటికి వెళ్ళి ఇవ్వడం జరిగిందన్నారు.

# చరిత్రాత్మకం

>>సిఎం పాల్గొన్నారు. ఎస్టీవాడలోనే తిరిగి స్థానిక యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం మసీదు సెంటర్‌లో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులు, ప్రజలతో సిఎం చంద్రబాబు ముచ్చటించారు.

**ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయనిర్ణేతలు:** 'మీ అందరి దయ, ఆశీస్సులతో 4వసారి సిఎంగా ప్రమాణ స్వీకారం చేశానని సిఎం చంద్రబాబు అన్నారు. టిడిపిని ఆదరించిన గ్రామంలో పెన్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించామని, మంగళగిరిలో గత ఎన్నికల్లో లోకేష్ ఓటమి చెందారని, అయినా పట్టువదలకుండా మళ్లీ ఇదే నియోజకవర్గంలో పట్టు సాదించి మీ అభిమానంతో ఎమ్మెల్యేగా గెలిచారన్నారు. గాజువాక, భీమిలి తర్వాత భారీ మోజరిటీ వచ్చిన నియోజకవర్గం మంగళగిరి అని అన్నారు. మిమ్మలినన గౌరవించే బాధ్యత మాపై ఉందన్నారు తాను 10 ఎన్నికలు చూశానని, ఎపుడూ చూడని విజయం మాకు దక్కిందన్నారు. గత ఐదేళ్లలో ఇలా సంతోషంగా కూర్చుని మాట్లాడుకుంది ఒక్క రోజు కూడా లేదన్నారు. పోలీసులు ఎపుడు గోడ దూకివస్తారో, భయంకర వాతావరణంలో ప్రజలు, నాయకులు బతికారని అన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయనిర్ణేతలు ప్రజలే అని అన్నారు. ఐదేళ్ల అణచివేతకు గురయ్యారని అన్నారు. అలాంటి వేల మంది తనను కలవటానికి వస్తున్నారని అన్నారు. నాకు సమస్యలు చెప్పుకోవటానికి వస్తున్నారని అన్నారు. ప్రజలకు మాపై చాలా ఆశలు ఉన్నాయని తెలిపారు. కానీ అన్నీ రాత్రికి రాత్రే జరిగిపోవని అన్నారు. రాష్ట్రానికి ఎంత అప్పు ఉందో అర్థం కావటం లేదన్నారు. పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టాలంటే భయపడుతున్నారని చంద్రబాబు ప్రజలకు తెలిపారు. ఐదేళ్ల వికృత చేష్టలతో రాష్ట్ర బ్రాండ్ దెబ్బతీశారన్నారు. గత సిఎం ఎక్కడికి వెళ్లినా పరదాలు కట్టుకుని వెళ్లారని, మురికి కాల్వ కూడా కనబడకుండా తెరలు కట్టారన్నారు. సమస్యలు దాస్తే దాగవని చెప్పారు.

# వడివడిగా అమరావతి

>>దుకు ప్రజా సహకారం ఎంతో అవసరం ఉందన్నారు. ప్రజాబలంతో మనం రాజధాని నిర్మించుకోవాలన్నారు. ఈ అయిదేళ్ళలో వ్యూహత్మకంగా, వడి. వడిగా అడుగులు వేస్తూ రాజధానిని నిర్మించాలి. భవిష్యత్తులో మరొకరు జగన్‌లా విధ్వంస ఆలోచనలకు తావివ్వకుండా అమరావతిని రాజధానిగా సుస్దిరపరచాలని రైతులు కోరుతున్నారు. ఆచరణాత్మక లక్ష్యాలను నిర్దేశించుకొని, తన హయంలోనే అందరి ఆశలను నెరవూరస్తూ మొదటి దశను పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇవ్వాల్సిన బృహత్తర బాధ్యత మన ప్రభుత్వం భుజస్కందాలపై ఉంది. అఖిల భారత సర్వీసు అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల అపార్ట్‌మెంట్లు 72శాతం, ఎన్జీవోల నివాస సముదాయాలు, 62శాతం గెజిటెడ్ అధికారుల క్వార్టర్లు 65వాతం మేరకు పూర్తయ్యాయి, ఇక్కడ మనం వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాల్సి ఉంది. గతంలో మనం చేపట్టిన పనులు ఎక్కడ ఆగిపోయాయో గమనిస్తే మనం ప్రారంభించిన ఆయా డిపార్డుల అధికారుల, సచివాలయం, శాశ్వత హైకోర్టు భవనాల పునాదులు అయిదేళ్ళ నీటిలో నానుతున్నాయి. ఈ నిర్మాణాల పటిష్టతకు సాంకేతిక నిపుణులతో అంచనా వేయించాలి. సవరించిన అంచనాలతో తిరిగి పనులు మొదలు పెట్టడానికి చర్యలు చేపట్టాలి. ఈ అయిదేళ్ళఓ వీటిని పూర్తయేలా చూడాలన్నారు. ఇందుకోసం కాంట్రాక్టర్లుకు పెండింగ్ బిల్లుల చెల్లింపు, మొబిలైజేషన్ అడ్వాన్సులు, గడవు పొడిగింపు ప్రస్తుత కాంట్రాక్టర్లకే పనులు అప్పగించాలా మళ్ళీ టెండర్లు పిలవాలా అన్న అంశాలపై సాధ్యమైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు. సీఎం వస్తున్నాడంటే హడావిడి వద్దు, పరదాలు కట్టొద్దు అని సూచించారు. పరదాలు కడితే, కట్టిన అధికారికి సస్పెన్షన్ తప్పదని హెచ్చరించారు. షాక్ ట్రీట్‌మెంట్ ఇవ్వడానికి నేను సిద్దంగా ఉన్నా, రాబోయేది చంద్రబాబు 4.0 పాలన, 95 సీబీఎన్ చూస్తారన్నారు. దానికి నేను సిద్దంగా ఉన్నా ప్రారంభం కాబట్టి స్లోగా వెళ్తున్నాను. ఇక స్పీడ్ పెంచాలన్నారు. ఈ ప్రభుత్వంలో 1995 నాటి ముఖ్యమంత్రిని గుర్తు పెట్టుకోవాలన్నారు. నువ్వు కుడా అప్పట్లో కుర్రాడివి, నీకు కుడా ఐడియా లేదు. అప్పట్లో హైదారాబాద్ నుంచి బయలుదేరుతున్నామంటే రాష్ట్రం మొత్తం రెడ్ అలర్ట్‌గా ఉండేదన్నారు. ఇప్పుడు అంతలా ఉండదు, కానీ తప్పు చేస్తే మాత్రం ఎవర్ని వదిలిపెట్టను. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు అందరు దీన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నడుమ సంభాషణ సరదా., సరదాగా ప్రజలను నవ్విస్తూ సాగింది. నేను ముందే చెప్పాను, ఏపీలో ప్రజలకు పాలనా స్వేచ్ఛ ఉంటుందన్నారు. ఇందుకు మీకో విషయం చెబుతాను. పోలవరంపై మనంఒ శ్వేత పత్రం విడుదల చేసామన్నారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతుండగానే ఓ మహిళ ఆయనను ప్రశ్నించింది. పోలవరంపై శ్వేతపత్రం విడుదల చేసారు. పోలవరం ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేదని ఆమె ఆయనను అడిగింది, అందుకు సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు గురించి ప్రజలంతా తెలుసుకోవా లన్నారు, చాలా మంచి ప్రశ్న వేసావన్నారు. ఓ దుర్మార్గుడు తన దుర్మార్గపు ఆలోచనలతో నిపుణులు చెప్పిన మాటలను పెడచెవిన పెట్టి పనిచేస్తే ఎలా ఉంటుందనే దానికి నిదర్శనంగా పోలవరం ప్రాజెక్టు మిగిలిపోయిందన్నారు. గత ప్రభుత్వం నిర్వాకరంతో ప్రాజెక్టుకు జరిగిన నష్టం ఇప్పటి వరకు రూ.70వేల కోట్లుగా నిపుణులు లెక్కించారని తెలిపారు. ఇది రూ. లక్షకోట్లు చేరినా ఆశ్చర్యం లేదన్నారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో ఏం చేయాలో తమకే అర్థం కావడం లేదని ఇంజినీరింగ్ నిపుణులు చెబుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ విషయంలో ఏం చేయాలనే దానిపై అమెరికా, కెనడా ఇంజినీర్లును రప్పించి వారితో చర్చిస్తున్నామని తెలిపారు. ప్రాజెక్టు కచ్చితంగా తమ ప్రభుత్వం నిర్మించి తీరుతుందన్నారు.

## నన్ను బహిష్కరించినందుకు భారీమూల్యం చెల్లించుకున్న బిజెపి

**టిఎంసి ఎంపి మహువా మొయిత్రా**

**న్యూఢిల్లీ, జులై 1:** పార్లమెంటులోప్రశ్నలు అడిగినందుకు డబ్బులు తీసుకున్నారనే అభియోగాలపై తృణమూల్‌కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాను గత లోక్‌సభలో బహిష్కరణకు గురయిన సంగతి తెలిసిందే. మళ్లీ సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి సభలో ప్రవేశించిన ఆమె నాటి విషయాన్ని ప్రస్తావిస్తూ బిజెపిపై విరుచుకుపడ్డారు. తన గొంతును అణిచివేసినందుకు ఆపార్టీ భారీ మూల్యం చెల్లించుకుందన్నారు. లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ఎంపి మహువా మొయిత్రా సోమవారం స్పందించారు. గత లోక్‌సభలో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, నా గళాన్ని అణిచివేసేందుకే అధికారపార్టీప్రయత్నించిందని, సభ్యత్వాన్ని రద్దుచేసి బహిష్కరణవేటు వేయించిందని కానీ ఒక ఎంపిని అణగదొక్కినందుకు బిజెపి భారీ మూల్యం చెల్లించుకుందని వారికిప్రజలు సరైన సమాధానం ఇచ్చారన్నారు. ఎన్నికల్లో ఆ పార్టీకి చెందిన 63 మంది ఎంపిలను ప్రజలు ఇంటికి పంపించారని దుయ్యబట్టారు. ప్రస్తుత ప్రభుత్వంలో బిజెపికి స్పష్టమైన మెజార్టీలేదని మిత్రపక్షాలపై ఆధారపడాల్సిన పరిస్థిత తలెత్తిందని ఎద్దేవాచేసారు. ఏదో ఒకరోజు సంకీర్ణ ప్రభుత్వం కూలిపోతుందని మహువా జోస్యం చెప్పారు. లోక్‌సభలోప్రశ్నలు అడిగేందుకు పారిశ్రామికవేత్త హీరానందానినుంచి మొయిత్రా డబ్బులు, ఖరీదైన కానుకలు తీసుకున్నారని ఆమె పార్లమెంట్ లాగిన్ వివరాలను దుబాయ్‌నుంచి యాక్సెస్ చేసారని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై దర్యాప్తుచేపట్టిన ఎథిక్స్ కమిటీ మహువా మొయిత్రాతోపాటు ఆమెపై ఫిర్యాదుచేసిన బిజెపి ఎంపి నిషికాంత్ దూబే న్యాయవాది జై అనంత్ దెద్రాయ్‌ను కమిటీ విచారించింది.



సోమవారం గొల్లప్రోలులో లబ్దిదారులకు పెన్షన్లు అందచేస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

## 100% గ్రామాలకు రక్షితమంచినీరు అందిస్తాం

>> కోసం నియోజకవర్గానికి వచ్చాను. రక్షిత మంచినీరు, ఉపాధి అవకాశాలు, సాగునీటి కాలువల పూడిక తీతలు వంటివి చేసి ప్రజలకు దగ్గర కావాలనేది నా ఆకాంక్ష అన్నారు.

**'పంచాయతీరాజ్ వ్యవస్థను నాశనం చేశారు':** కీలకమైన పంచాయతీరాజ్ శాఖను తీసుకొని ఆ శాఖలో జరిగిన ముఖ్య విషయాలను అధికారులను అడిగి తెలుసుకుంటుంటే గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలు బయటపడుతున్నాయి. పంచాయతీరాజ్ నిధులు ఏమయ్యాయో, ఎలా దారి మళ్లించారో కూడా అంతు పట్టడం లేదు. లోతుల్లోకి వెళ్లి సమీక్షిస్తుంటే అధికారులు చెబుతున్న విషయాలు విస్తుగొలిపేలా ఉంటున్నాయి. రాష్ట్రంలోని ఏ పరిశ్రమల నుంచి ఎంత మేర కాలుష్యం విడుదల అవుతుందనే ఆడిట్ లెక్కలు తీయిస్తున్నాం. పరిశ్రమల నిర్వాహకులే కాలుష్య నియంత్రణ చర్యలు అవలంభించేలా చేయాలి. అప్పులో ఉన్న రాష్ట్రంలో రూ.600 కోట్లు ఖరు చ పెట్టి రుషి కొండను తవ్వేసి మరీ రాజమహల్ కట్టారు. ఇప్పుడు అది ఎందుకు పనికి రాకుండా అయ్యింది. ఖరు చ పెట్టిన డబ్బంతా బూడిదలో పూసిన పన్నీరే అయ్యింది. విశాఖలో కట్టిన రాజ ప్రసాదం డబ్బుతో ఓ జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమయ్యేది. ఇలాంటివి రాష్ట్రంలో ఎన్నో జరిగాయి. వాటిని తవ్వి బయటకు తీస్తుంటే విస్తుపోవడం మొదట మా వంతు అవుతుంటే తర్వాత ప్రజల వంతు అన్నట్లు ఉంది. భారతదేశంలోనే మోడల్ నియోజకవర్గంగా పిఠాపురాన్ని నిలపాలనేదే నా కోరిక. దీనికి పూర్తి స్థాయిలో పనిచేస్తాను. పరిశ్రమలు ఉపాధి కల్పన కోసం ఎన్‌ఆర్‌ఐలతోనూ మాట్లాడుతున్నాను. నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తి ఫోకస్‌తో పని చేస్తానన్నారు. తాము నియమించిన వాలంటీర్లు లేకపోతే అసలు పింఛన్ల పంపిణీ అసాధ్యం అని గత ప్రభుత్వంలో ఉన్నవారు చెప్పారు. అలాంటిది సోమవారం సాయంత్రం లోగా పింఛన్ల పంపిణీ అయి పోతుంది. అరకొర మిగిలితే రేపు పూర్తి చేయాలని ఆదేశించామన్నారు. కూటమికి ఓటు వేసిన ప్రతీ ఒక్కరూ గరి వ్వంచేలా రాష్ట్రాన్ని తీర్చిదదిద్దాలన్నదే మా లక్ష్యం అన్నారు. ఈ సమావేశంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, మాజీ ఎమ్మె ల్యే ఎస్‌విఎస్‌ఎన్ వర్మ, పిఠాపురం నియోజకవర్గం జనసేన సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాసరావు, పిఠాపురం బిజెపి ఇంచార్జి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణి అతి పెద్ద విజయం

>> కు ప్రారంభమైన పెన్షన్లు పంపిణీ ప్రక్రియ రాత్రి 8 గంటల వరకు రికార్డు స్థాయిలో పంపిణీ చేశామన్నారు. ఒకేరోజు 95శాతంకు పైగా పెన్షన్లు పంపిణీ జరగడం ఒక చరిత్రగా భావిస్తున్నామని మంత్రి అన్నారు. గతంలో 2.65 లక్షల మంది వాలంటీర్లు ఉన్నప్పటికీ ఒక్కరోజులో కేవలం 85శాతం మాత్రమే పంపిణీ ప్రక్రియ ఏనాడూ జరగలేదన్నారు. కేవలం 1.35లక్షల మంది సచివాలయ ఉద్యోగులతో, కేవలం 12 గంటల వ్యవధిలో ఈ రికార్డ్ సాధించామన్నారు. ఒక సమర్థ నాయకత్వం, ఆదర్శవంతమైన నాయకుడు ఉంటే ప్రభుత్వ ఉద్యోగులు ఎంత స్ఫూర్తిదాయకంగా పని చేస్తారు. దిగ్విజయంగా పూర్తి చేస్తారు అనడానికి సోమవారం జరిగిన పెన్షన్ల పంపిణీ ప్రక్రియ నిదర్శనమన్నారు. ఇంత చక్కగా పనిచేయగలిగిన వ్యవస్థ ఉన్నప్పటికీ కూడా ఏప్రిల్ మాసంలో ఉద్దేశ్యపూర్వకంగా రాజకీయంగా బురద జల్లడం కోసం వాలంటీర్ లేకపోతే పెన్షన్లు పంపిణీ చేయడం అసాధ్యమన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది ప్రాణాలు పోవడానికి కారణం కూడా అయ్యారని ఆయన గుర్తు చేశారు. పెన్షన్లు పంపిణీ ప్రక్రియలో పాల్గొన్న సచివాలయ, ప్రభుత్వ ఉద్యోగులకు అభినందిస్తున్నామన్నారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియను పండుగ వాతావరణంలో జరిగేందుకు కారణమైన ప్రతి ఒక్కరికి మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జులై నెలలో మొదటి రోజునే రూ.3000కు తోడు ఏప్రిల్, మే, జూన్ నెలకు సంబంధించిన బకాయిలతో కలిపి రూ.7000 లబ్దిదారులకు ఇంటి వద్దనే అందజేశామన్నారు. రాష్ట్రంలోని మొత్తం 65.18 లక్షల లబ్దిదారులకు 28 కేటగిరిలో దాదాపు రూ.4408 కోట్ల పెన్షన్ల పంపిణీకి గాను రికార్డు స్థాయిలో పంపిణీ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వం రూ.1000 పెన్షన్ పెంచేందుకు ఐదేళ్ల గడువు తీసుకుందని, తమ కూటమి ప్రభుత్వం కేవలం 16 రోజుల్లో రూ.1000 పెన్షన్ పెచిందన్నారు. రూ.35లతో నందమూరి తారక రామారావు పెన్షన్ ప్రారంభిస్తే రూ.1000కి, రూ.2000కి తీసుకెళ్లిన ఘనత చంద్రబాబు నాయుడుదేనన్నారు. మళ్లీ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం 15 రోజుల్లో రూ.3000 నుంచి రూ.4000 వరకు పెంచిందన్నారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో అనేక విజయాలు సాధించబోతుందన్నారు.

## 4న హస్తినకు సిఎం

>> ఆర్దిక మంత్రికి ప్రాజెక్టుపై స్పష్టతను ఇచ్చి. విదేశీ నిపుణుల కమిటీ నివేదికను అనుసరించి ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకరించాలని కోరే అవకాశం ఉంది. ఇదే సందర్భంలో అమరావతి రాజధాని అభివృద్ధి అంశాన్ని ఆయన ప్రస్తావించే అవకాశం ఉంది.

# 6న ఇద్దరు తెలుగు సిఎంల భేటీ

>> తెలుగు ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుందన్నారు. పునర్విభజన చట్టం ప్రకారం ఎన్నో సమస్యలు పరిష్కారం కావాల్సి ఉన్నప్పటికీ ఆలస్యమవుతోందన్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రిగా మీరు(రేవంత్‌రెడ్డి) చేస్తున్న విశేషమైన కృషికి నా తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మీ అంకితభావం, మీ నాయకత్వం తెలంగాణ ప్రగతికి, అభివృద్దికి గణనీయంగా తోడ్పడుతున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. తెలుగు మాట్లాడే రాష్ట్రాల సిఎంలుగా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సుస్థిరమైన పురోగతి, శ్రేయస్సు కోసం పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, పురోగతికి మన నిబద్దత, సహకారం ఎంతో కీలకం కూడా. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి దశాబ్దకాలం పూర్తియ్యింది. పునర్వ్యవస్థీకరణ చట్టం నుంచి ఉత్పన్నమయ్యే సమస్యల గురించి చాలా చర్చలు జరిగాయి, అవన్నీ ఒక ఎత్తయితే, ఇప్పుడు జరగబోయే మన మీటింగ్ మరో ఎత్తు, రెండు తెలుగు రాష్ట్రాల సంక్షేమం, పురోగతికి సమస్యలు పరిష్కారం కావాల్సి ఉంది' అని చంద్రబాబు లేఖలో ప్రస్తావించారు. మరి చంద్రబాబు లేఖపై తెలంగాణ సర్కార్ నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేదీ ఆసక్తికరంగా మారింది,

## వారం - వర్జ్యం

తేది : 02-06-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
ఏకాదశి ఉ.8.43
కృత్తిక తె.4.39
వర్జ్యం సా.5.03-6.36
దు.సా.ఉ.8.23-9.16,
2) రా.12.10-1.03
రాహుకాలం - సా.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఆత్మవిశ్వాసంతో అడుగు ముందుకు వేస్తారు. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**వృషభం :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. దీర్ఘకాలిక రుణాలు తీరి ఊరట చెందుతారు.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో అనుకూలత పొందుతారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రగా వుంటుంది. శ్రమాధికంగా ఉంటుంది.

**సింహం :** ముఖ్యమైన పనులలో జాప్యం జరిగిన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**కన్య :** ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** ఇంటి విషయాలపై శ్రద్ధ చూపుతారు. సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**ధనుస్సు:** పనులు నెమ్మదిగా సాగుతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మకరం:** రుణ వత్తిడుల నుండి బయట పడతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**కుంభం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మీనం :** పాత మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక లావాదేవీలు అభివృద్ధి చెందుతాయి.

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:01/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 469280
2nd Prize Rs.7000/- 73728
3rd Prize Rs.3500/-
20357 29609 33697 50922 56463
67028 70245 81052 93074 96461
4th Prize Rs.200/-
0667 1136 2028 2960 3430
3574 7578 8593 8625 9735
5th Prize Rs.100/-
0525 0829 1451 1780 5483
5574 5578 7089 7845 9106
6th Prize Rs.50/-
012 022 050 051 095
383 589 693 796 996

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 775291
2nd Prize Rs.7000/- 09030
3rd Prize Rs.3500/-
02183 28815 35249 46725 52746
86260 93213 95962 97519 98630
4th Prize Rs.200/-
0534 0553 4193 4583 4784
5680 7435 7604 8489 9863
5th Prize Rs.100/-
0777 1257 1659 1698 2168
5621 6611 6683 7308 9327
6th Prize Rs.50/-
068 161 380 522 530
639 882 909 953 984

DrawDate on:01/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 982643
2nd Prize Rs.7000/- 67321
3rd Prize Rs.3500/-
00571 01274 11802 19334 43726
45790 53631 64507 78994 89970
4th Prize Rs.200/-
0842 1917 2343 2571 5943
6583 7695 8560 9395 9595
5th Prize Rs.100/-
1003 1191 2068 2414 3120
3289 5635 7572 7957 8547
6th Prize Rs.50/-
035 305 335 380 456
465 484 687 852 897

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 546608
2nd Prize Rs.7000/- 38420
3rd Prize Rs.3500/-
18693 20096 22893 33051 43161
45171 57599 58271 74846 80353
4th Prize Rs.200/-
0049 0365 0466 0760 1727
5054 6538 6898 7462 9274
5th Prize Rs.100/-
0141 0622 2059 5387 5892
7347 8190 8468 9223 9888
6th Prize Rs.50/-
136 140 303 376 379
469 501 653 912 935

DrawDate on:01/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 929203
2nd Prize Rs.7000/- 31581
3rd Prize Rs.3500/-
18411 31225 42814 53412 64166
64686 75641 86193 86530 97440
4th Prize Rs.200/-
1464 2117 2158 4232 4564
6065 6493 7327 7860 9332
5th Prize Rs.100/-
0386 0579 1101 2048 3071
4089 4249 5799 8401 9376
6th Prize Rs.50/-
037 074 176 270 278
488 492 640 700 987

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 139174
2nd Prize Rs.7000/- 74202
3rd Prize Rs.3500/-
17546 28707 39528 41533 52364
63233 74321 85231 85820 96821
4th Prize Rs.200/-
0535 0643 3037 3164 3304
4127 5031 5091 5897 6607
5th Prize Rs.100/-
3043 3432 3860 4149 4189
4810 5245 5550 6759 9760
6th Prize Rs.50/-
428 558 617 624 777
880 932 957 969 977

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:01/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- ND 821783
2nd Prize Rs.1000000/- 177544
3rd Prize Rs.7000/- 58194
4th Prize Rs.3500/-
02254 20956 27392 63115 63582
70827 72445 77062 88835 96677
5th Prize Rs.200/-
1893 2004 3434 3870 4490
5620 6420 6545 7524 8905
6th Prize Rs.100/-
0035 0686 0911 2335 5022
7881 8371 9253 9295 9714
7th Prize Rs.50/-
000 060 162 275 314
501 688 841 939 988
8st Prize Rs.100000/- 821783
9st Prize Rs. 50000/- 21783
10st Prize Rs. 30000/- 1783
11st Prize Rs. 1000/- 783
12st Prize Rs. 100/- 83
13st Prize Rs. 10/- 3

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SE 119904
2nd Prize Rs.1000000/- 358897
3rd Prize Rs.7000/- 85194
4th Prize Rs.3500/-
04644 25645 40854 47879 63877
64365 70731 71005 77492 82087
5th Prize Rs.200/-
0379 1045 1049 1269 4622
5998 7440 7541 8869 9025
6th Prize Rs.100/-
1163 2022 3036 3445 3501
4670 7403 7849 8236 8665
7th Prize Rs.50/-
119 317 410 447 652
703 816 820 821 961
8st Prize Rs.100000/- 119904
9st Prize Rs. 50000/- 19904
10st Prize Rs. 30000/- 9904
11st Prize Rs. 1000/- 904
12st Prize Rs. 100/- 04
13st Prize Rs. 10/- 4

DrawDate on:01/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- KB 233533
2nd Prize Rs.1000000/- 825615
3rd Prize Rs.7000/- 75841
4th Prize Rs.3500/-
06094 06333 08529 14676 16556
20120 25515 30722 92711 99209
5th Prize Rs.200/-
0121 0866 1063 1217 1352
2232 2308 3697 4137 4191
6th Prize Rs.100/-
0219 1836 2304 2632 4868
5437 6305 6361 6558 8581
7th Prize Rs.50/-
176 344 345 444 679
746 782 840 902 920
8st Prize Rs.100000/- 233533
9st Prize Rs. 50000/- 33533
10st Prize Rs. 30000/- 3533
11st Prize Rs. 1000/- 533
12st Prize Rs. 100/- 33
13st Prize Rs. 10/- 3

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- TE 935800
2nd Prize Rs.1000000/- 273773
3rd Prize Rs.7000/- 63673
4th Prize Rs.3500/-
12158 16002 27552 43404 48975
52480 61503 66990 68343 76991
5th Prize Rs.200/-
1088 1846 2070 2554 3600
5423 5777 6399 8831 9416
6th Prize Rs.100/-
0431 0555 0781 0836 1068
1534 2501 4480 6453 9980
7th Prize Rs.50/-
047 181 260 279 283
303 505 752 802 971
8st Prize Rs.100000/- 935800
9st Prize Rs. 50000/- 35800
10st Prize Rs. 30000/- 5800
11st Prize Rs. 1000/- 800
12st Prize Rs. 100/- 00
13st Prize Rs. 10/- 0

DrawDate on:01/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- CL 259194
2nd Prize Rs.1000000/- 762396
3rd Prize Rs.7000/- 42132
4th Prize Rs.3500/-
07117 09492 20915 29723 34399
42959 74450 76784 84701 84717
5th Prize Rs.200/-
0975 1812 3089 3090 3880
4133 4654 5168 6223 9705
6th Prize Rs.100/-
0103 1406 3699 4457 5774
6400 6826 7244 8581 9450
7th Prize Rs.50/-
035 186 334 355 514
625 636 724 891 944
8st Prize Rs.100000/- 259194
9st Prize Rs. 50000/- 59194
10st Prize Rs. 30000/- 9194
11st Prize Rs. 1000/- 194
12st Prize Rs. 100/- 94
13st Prize Rs. 10/- 4

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- CG 063818
2nd Prize Rs.1000000/- 653672
3rd Prize Rs.7000/- 45632
4th Prize Rs.3500/-
11232 31518 41848 55364 78800
79878 80671 82043 89492 98602
5th Prize Rs.200/-
0473 2017 4342 5094 6380
6819 7222 7751 8980 9267
6th Prize Rs.100/-
0130 0834 1012 1265 3660
6305 7735 7935 8596 9104
7th Prize Rs.50/-
328 335 407 568 631
752 861 891 911 961
8st Prize Rs.100000/- 063818
9st Prize Rs. 50000/- 63818
10st Prize Rs. 30000/- 3818
11st Prize Rs. 1000/- 818
12st Prize Rs. 100/- 18
13st Prize Rs. 10/- 8

## డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**విజయవాడ,జులై 1,ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరికీ డాక్టర్స్ డే సందర్భంగా తన హృదయపూర్వక శుభాకాంక్షలనే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఎక్స్ వేదికగా ఆయన చేసిన ట్వీట్‌లో ప్రాణాంతక కరోనా మహమ్మారి మానవాళిపై విరుచుకుపడ్డప్పుడు డాక్టర్లు చేసిన సేవలు విస్మరించలేనివి. మన దేశంలో దాదాపు 1600మంది వైద్యులు కరోనా బారినపడి ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని అందరం గుర్తుంచుకోవాలి. డాక్టర్లు తమ దగ్గరకు వచ్చిన రోగులపట్ల ప్రత్యేక శ్రద్ధను, సంరక్షణను చూపించాలి. అదే విధంగా రోగులు సైతం వైద్యులపట్ల బలమైన విశ్వాసాన్ని కలిగి ఉండాలి. అటు వైద్యులు, ఇటు రోగులు పరస్పరం గౌరవపూర్వకమైన భావనను పెంపొందించుకోవాలి. దురదృష్టవశాత్తూ ఇటీవలి కాలంలో వైద్యులపైనా, ఆసు పత్రులపైనా దాడులు చోటు చేసుకొంటున్నాయి. ఇటువంటి అవాంఛనీయమైన ఘటనల నుంచి రక్షణ అవసరమని వైద్య నిపుణులు విన్నవించారు. వైద్యులకు రక్షణ కల్పించాల్సిన అంశాన్ని, వైద్య వృత్తిలో ఉన్న వారికి రక్షణ ఇస్తున్న చట్టం అమలు విషయాన్ని రాష్ట్ర కేబినెట్ ముందుకు తీసుకువెళ్తాను.



# లోకేష్ ఇలాకాలో పింఛన్ల పండుగకు శ్రీకారం

### - లోకేష్, చంద్రబాబులకు పెనుమాక వాసుల ఆత్మీయ స్వాగతం

**మంగళగిరి,జులై 1,ప్రభాతవార్త:** యువనేత నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలో సోమవారం ఉదయం పండుగ వాతావరణం నెలకొంది.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అవ్వా,తాతల పెన్షన్‌ను రూ.4వేలకు పెంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు... 3నెలల ఎరియర్స్ కలిపి రూ.7వేలు పంపిణీ చేశారు.రాష్ట్రమంత్రి, యువనేత నారా లోకేష్ ఇలాకాలో పెంచిన పెన్షన్ల అందజేత కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడంతో ఇక్కడి అవ్వా,తాతల్లో ఆనందం వెల్లివిరిసింది.పెనుమాక కూడలి నుంచి నేతలిద్దరూ కాలినడకన గ్రామస్తులందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ పాములు నాయక్ ఇంటివద్దకు చేరుకున్నారు.పెనుమాక ఎస్టీ కాలనీకి చెందిన పాములు నాయక్‌కు వృద్ధాప్య పెన్షన్, ఆయన కుమార్తెకు వితంతు పెన్షన్‌ను మంత్రి లోకేష్ సమక్షంలో చంద్రబాబు అందజేశారు. ఈ సందర్భంగా పాములు నాయక్ కుటుంబ సభ్యులు తమకు ఇల్లులేదని చెప్పగా,అక్కడికక్కడే ముఖ్యమంత్రి ఇంటి మంజూరు పత్రం అందజేయడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ సందర్భంగా నాయక్ కుటుంబ సభ్యులు ఇచ్చిన టీనీరు సేవించిన ముఖ్యమంత్రి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా ఏర్పాటుచేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీ 1985లో మంగళగిరిలో గెలిచింది.ఆ తర్వాత గెలవలేదు,..2019లో 5350ఓట్లతో నేను ఓడిపోయాను, అయినా నియోజకవర్గాన్ని వీడకుండా సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి మంగళగిరి ప్రజలకు అండగా నిలిచాను.అందుకే తనను ఇక్కడి ప్రజలు రికార్డుస్థాయి మెజార్టీతో గెలిపించారన్నారు.మీ సహకారంతో నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని చెప్పారు. అనంతరం యువనేత లోకేష్ స్థానికులను కలసి వినతులు స్వీకరించి ఫోటోలు దిగారు.స్థానికంగా ఓ మహిళ నడుపుతున్న షాపుకు వెళ్లి లోకేష్ పెన్ కొన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దివ్యాంగుడు ముకేష్ రాజధాని నిర్మాణానికి రూ.10వేల సాయాన్ని అందజేశారు.

# ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన తరువాతే టిటిడి ధర్మకర్తలమండలి కూర్పు!

### - ఛైర్మన్ పదవికోసం ఆశావహులు చూపు

**తిరుమల,జులై 1ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యున్నత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి, రాష్ట్రహైకోర్టు ప్రధాన న్యాయ మూర్తులతో సమాన హోదా కలిగిన తిరుమల తిరుపతి దేవస్థానమ్ ధర్మకర్తలమండలి ఛైర్మన్ పదవి కోసం పలువురు ఆశావహులు పోటీ పడు తున్నారు. ఇప్పటికే పలువురి పేర్లు వినిపిస్తున్నా ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు మదిలో ఎవరికి స్థానం ఉందనేది మాత్రం బేరీజు వేయలేకపోతున్నారు. ఈ దఫా టిటిడి బోర్డును పూర్తిగా ఆధ్యాత్మిక,సేవాభావం కలిగిన వ్యక్తులకే కట్టబెట్టి, పూర్తిగా స్వామివారి ఖ్యాతిని ఆధ్యాత్మిక, ధార్మిక రీతిలో ముందుకు తీసుకెళ్ళాలనే లక్ష్యంతో ఉన్నారు. ఇదే స్ఫూర్తితో చంద్రబాబునాయుడు కూడా టిటిడి బోర్డులో రాజకీయనేతలకు గాకుండా పూర్తిగా సేవాభావం, ఆధ్యాత్మిక చింతన కలిగిన వారికే ఇవ్వాలనేది ఆలోచన. గతంలో 2014 తెలుగుదేశం ప్రభుత్వంలో టిటిడి బోర్డు ఛైర్మన్‌లుగా తిరుపతి,కడపజిల్లా వాసులకు అప్పగించారు. అయితే వారిద్దరూ పూర్తిస్థాయిలో భక్తులకు సేవలందించినా, పార్టీ ఉనికిని చాటుకోలేకపోయారు. దీంతో ఈ సారి ఆధ్యాత్మిక చింతన ఉన్న వ్యక్తులకే కట్టబెట్టాలనే ఆలోచనలో ఉన్నారనేది తెలుస్తోంది. గత ప్రభుత్వానికంటే భిన్నంగా ఇప్పుడు భక్తివాతావరణంతో బోర్డును ఏర్పాటు చేయనున్నారు. టిటిడి ఛైర్మన్ పదవికోసం మురళీమోహన్, రాఘవేంద్రరావు, అశ్వనీదత్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్లు వినిపిస్తున్నా ఖరారుకాలేదు. ఇంకా బోర్డులో సభ్యులుగా 17మంది వరకు అదృష్టం ఎవరిని వరిస్తుందోననేది అందరిలోనూ ఉత్కంఠగా మారింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక తోబాటు మహారాష్ట్ర, ఢిల్లీకి చెందిన పలువురు పారిశ్రామికవేత్తలకు అవకాశం ఉంటుంది. ఈ సారి రాష్ట్రంలోనూ టిడిపి, జనేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ఆ పార్టీలకు తగిన ప్రాధాన్యత కల్పించనున్నారు. 4వతేదీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనలో టిటిడి బోర్డు కూర్పుపై కూడా చర్చజరిపే అవకాశంఉంది. ఇక స్థానిక కోటాలో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఛైర్మన్(తుడ)కు సభ్యుడుగా స్థానం దక్కనుంది. రాజ్యాంగహోదాలోని ప్రముఖులతో సమానంగా టిటిడి బోర్డు ఛైర్మన్ పదవి ఉంటుంది.

## ఎపికి చెందిన ముగ్గురు జవాన్లు మృతికి మంత్రి లోకేష్ సంతాపం

**అమరావతి. జులై 1, ప్రభాతవార్త ప్రతినిధి:** లద్ధాఖ్ ప్రామంలో సాదరబోయిన నాగరాజు, సుభానా ఖాన్, ఎం.ఆర్కేరెడినడ మృతిచెందటం బాధాకరమని రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సంతాపం తెలిపారు. వారి ఆత్మకు శాంతిని చేకూరాలని , వారి కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని మంత్రి లోకేష్ ప్రకటన చేశారు. మృతుల కుటుంబ సభ్యులు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని మంత్రి లోకేష్ తెలిపారు.

## రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితం చేస్తాం: బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు



**విజయవాడ,జులై 1,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు.అన్ని జిల్లాల జాయింట్ యెక్షన్ ప్లాన్ ద్వారా ప్రభుత్వ సహాయ సహకారాలతో రాష్ట్రంలో అన్ని శాఖల విభాగాల సమన్వయం భాగస్వామ్యంతో ఈ కార్యచరణ చేపడతామన్నారు. జాతీయ బాలల హక్కు కమిషన్, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో వారు సంయుక్తంగా డిల్లి విజ్ఞాన భవన్‌లో బాలలు మత్తు పదార్థాలు,మారక ద్రవ్యాలు గురించి సదస్సు నిర్వహించింది.ఈ విషయాలను బాలల హక్కుల కమీషన్ ఛైర్మన్ కేసలి సోమవారం మీడియాకు తెలిపారు.నియంత్రణ చర్యలు గురించి మన దేశాలనికి సంబంధించిన అన్ని రాష్ట్రాల కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించి బాలలుతో పనిచేస్తున్న కీలక ముఖ్య శాఖలగు బాలల హక్కుల కమిషన్ పోలీసు శాఖ విద్యా శాఖ ఎక్సైజ్ శాఖ, సాంఘిక సంక్షేమశాఖ, పంచాయత్‌రాజ్ మున్సిపల్ శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆరోగ్య శాఖ మొదలగు శాఖలకు సంబంధించి అధికారులు పాల్గొన్నారు. కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి నిత్యానంద రాయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలల రక్షణ సంరక్షణ భద్రత విషయాల్లో పూర్తి స్థాయిలో సేవలు అందించినందుకు జాతీయ స్థాయిలో ఆయా రాష్ట్రానికి చెందిన ఒక జిల్లా కలెక్టర్‌ను ఎంపిక చేసి పురస్కారాలను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో డ్రగ్స నియంత్రణ కోసము చేపడుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బాలల హక్కుల కమిషన్ వివరించినట్లు తెలిపారు.మెడికల్ షాప్స్. మద్యం షాపులతో తప్పని సరిగా సీసీ కెమెరాలు తప్పని సరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం డ్రగ్స్ నియంత్రణ కోసము అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు నిపుణులు సహకారంతో చర్యలు తీసుకుంటున్నారని,

ఇప్పటికే కొంతమంది రాష్ట్ర మంత్రులతో కమిటీ వేయడం జరిగిందని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణ కోసము మరికొన్ని ప్రత్యేక కౌన్సిలింగ్ విదానాలు, పునరావాస కేంద్రాలు, రీ ఎడిక్షన్ కేంద్రాలను ఏర్పాటుతో పాటు పాఠశాలలు, కళాశాలలు పునరావాస కేంద్రాలు మరియు వసతి గృహాల్లో మనస్తత్వ వేత్తల నియామకం కోసము ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరడం జరుగుతుంది.

## పలువురు పోలీస్ ఉన్నతాధికారులు మాతృశాఖకు బదిలీ

**విజయవాడ,జులై1,ప్రభాతవార్తప్రతినిధి:** సాధారణ పరిపాలనా శాఖలో భాగంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న విజిలెన్స్, ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులను వారి మాతృ శాఖకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఏపీ విజిలెన్స్,ఎన్స్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా సోమ వారం ఈ ఉత్తర్వులు జారీ చేసారు. తిరుపతిలో రీజనల్ విజిలెన్స్,ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కె, ఈశ్వర్‌రెడ్డిని మంగళగిరిలో డీజీపీ కార్యాల యానికి రిపోర్టు చేయాలని ఆదేశించారు. కర్నూలు రీజినల్ విజిలెన్స్,ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఎస్పీ ఎన్. పూజితకు కడప, అనంతపురం జిల్లాల అదనపు బాధ్యతల తప్పించమే కాకుండా,డీజీపీ కార్యాల యంలో రిపోర్టు చేయాలనని స్పష్టం చేసారు.

## విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు సిఎం చంద్రబాబు నాయుడు నివాళి

**విజయవాడ,జులై1.ప్రభాతవార్తప్రతినిధి:** విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. లద్దాఖ్‌లోటీ-72 యుద్ధ ట్యాంకు కొట్టుపోయిన ఘటనలో రాష్ట్రానికి చెందిన జవాన్లు రామకృష్ణారెడ్డి, నాగరాజు, సుభాన్ ఖాన్ మృతి పట్ల ఆయన సంతాపం తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి ప్రకటించారు.లద్దాఖ్‌లో నది దాటే ప్రయత్నంలో సైనికులు చనిపోయారన్న ఘటన తనను కలచివేసిందన్నారు.లద్దాఖ్‌లో జరిగిన ప్రమాదంలో ముగ్గురు జవాన్లు మృతి పట్ల మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.జవాన్ల కుటుంబాలకు మనో ధైర్యం ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

**జవాన్ల కుటుంబాలకు రూ.కోటి చొప్పన నష్టపరిహా రం ఇవ్వాలి:మాజీ సీఎం జగన్**

ద్దాఖ్‌లోటీ-72 యుద్ధ ట్యాంకు కొట్టుపోయిన ఘటనలో రాష్ట్రానికి చెందిన జవాన్లు రామకృష్ణారెడ్డి, నాగరాజు, సుభాన్ ఖాన్ మృతి పట్ల మాజీ సీఎం వైఎస్ జగన్"ఎక్స్"తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసారు.ఈ ఘటన తనను ఎంతగానో బాధించిందన్నారు.జవాన్ల కుటుంబానికి రూ.కోటి చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.వారి కుటుంబ సభ్యులకు ఉపాధి,ఉద్యోగం,విద్యా.వైద్యసహకారాలు అందివ్వాలన్నారు.

## ఎఎన్‌యు విసి ప్రొఫెసర్ రాజశేఖర్ రాజీనామా

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జులై 1,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ సోమవారం తన పదవికి రాజీనామా చేసి ఆ లేఖను ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సంధ్యకోలేకు అందజేశారు.వైస్ చాన్సలర్ తన విధులకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. విశ్వవిద్యాలయానికి ఏ ప్లస్ గ్రేడ్ తెచ్చేందుకు ప్రతి ఒక్కరి సహకారం ఉందని అకడమిక్‌గా విశ్వవిద్యాలయం మరో మెట్టుకు ఎదిగేలా చేయాలన్నారు.విశ్వవిద్యాలయానికి సెంట్రల్ యూనివర్సిటీ స్థాయిని కల్పిస్తే విస్తృత అభివృద్ధి సాధ్యమవుతుందని,రాజధానిలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి ప్రత్యేకత ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ఆయన తన చాంబర్ నుంచి ఇంగ్లీష్ విభాగానికి వెళ్ళారు.




**- రెక్టార్ రాజీనామా:** ఏఎన్యూ రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద్‌మూర్తి తన పదవికి రాజీనామా చేస్తూ రాజీనామా లేఖను ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సంధ్యకోలేకు అందజేశారు. సోమవారం ఆయన తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సంధ్యకోలే మాట్లాడుతూ గౌరవ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్,రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాదమూర్తి రాజీనామా లేఖలను ఉన్నతవిద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కి పంపినట్లు పేర్కొన్నారు.

**- పదవుల నుంచి రిలీవ్ కోరిన అధికారులు:** విశ్వవిద్యాలయంలో పాలనాపరమైన పదవులు నుంచి తమను రిలీవ్ చేయాలని కోరుతూ వర్సిటీలోని డైరెక్టర్లు,కోఆర్డినేటర్‌లు మూకు మ్మడిగా తమ రిలీవింగ్ ఆర్డర్లను సోమవారం ఉదయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజ

# బిసి కులగణన చేపట్టి.. 34శాతం రిజర్వేషన్ కొనసాగించాలి

### - బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న బిసి సంక్షేమ సంఘం నాయకులు

**అమరావతి, జులై 1, ప్రభావార్త ప్రతినిధి:** దేశంలో గత 75 ఏళ్లుగా పాలించిన కేంద్ర ప్రభుత్వాలు బిసిలకు ఏ రంగంలో కూడా జనాభా ప్రకారం వాటా ఇవ్వలేదని, ఉద్యోగ, రాజకీయ ఆర్థిక సామాజిక రంగాల్లో కనీస ప్రాతినిధ్యం లభించలేదని బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ అన్నారు. సోమవారం గుంటూరులోని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇది ప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్యంలో అన్ని సామాజిక కులాలకు వారి వారి జనాభా ప్రకారం వివిధ రంగాల్లో వాటా ఇవ్వాలన్నారు. కానీ 70 సంవత్సరాలు గడిచినా వాటా ఇవ్వటం లేదన్నారు. బిసిలంటే ఉత్పత్తి కులాలని దేశ సంపదను సృష్టిస్తారని అన్నారు. కానీ సంపద అనుభవించే హక్కు లేదన్నారు. అవకాశం లేదన్నారు. పన్నులు కట్టే దేశ బడ్జెట్ ఇస్తున్నారని అన్నారు. కానీ బడ్జెట్లఓ కనీస వాటా లేదన్నారు. ఓట్లు వేసి అధికారం ఇస్తున్నారని, కానీ అధికారులు బిసిలకు వాటా ఇవ్వటం లేదన్నారు. ఈ దేశంలో బిసిలకు ఇలా అన్యాయం జరుగుతోందన్నారు. ఇది ప్రజా స్వామ్య దేశం అని అన్నికులాలకు, సామాజిక వర్గాలకు వారివారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలన్నారు. అపుడే దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి ఉంటుందన్నారు. అందుకోసం బిసిలకు రావల్సిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరగాలని పేర్కొన్నారు. బిసిలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు-వాటా కల్పిం చాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. 75 సంవత్సరాల ప్రజాస్వామ్య వ్యవస్థలో 56శాతం జనాభా ఉన్న బిసిలకు రాజకీయ రంగంలో 14శాతం , ఉద్యోగ రంగంలో 9శాతం, పారిశ్రామిక రంగంలో ఒకశాతం, ప్రైవేటు రంగంలోని ఉద్యోగాల్లో 5శాతం ప్రాతినిధ్యం లేదంటే బిసిలకు జనాభా ప్రకారం వాటా ఇవ్వవలసిన ఆవశ్యకతను తెలుపుతోందన్నారు.

## స్టాప్ డయేరియా రెండో దశ కార్యక్రమం ప్రారంభం

**విజయవాడ,జులై1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం స్టాప్ డయేరియా రెండో దశ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఇవి రెండు నెలల పాటు జరుగుతాయి.,అంటే నేటి నుంచి ఆగస్టు 31వరకు వీటిని నిర్వహిస్తారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ తెలిపింది. దీనిపై అన్ని స్థాయిల ఆసుపత్రులతో పాటు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించింది. ఐదేళ్ల లోపు చిన్నారులకు ప్రాణాంతకంగా మారుతున్న అతిసారాన్ని నిరోధించడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్టాప్ డయేరియా పేరుతో ప్రచార కార్యక్రమాన్ని రూపొందించింది. ఇందులో భాగంగా పిల్లలకు రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు 14 రోజులకు సరిపడా జింక్ మాత్రలు ఇస్తారు. అతిసారం నివారణపై తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించేందుకు రెండు నెలల పాటు ప్రచార కార్యక్రమాలు చేపడతారు.

# తిరుమల సమాచారం

## తిరుమలలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత

### - ఆకస్మిక తనిఖీల్లో పొరబాట్లు గుర్తిస్తే చర్యలు :టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,జులై 1ప్రభాతవార్తప్రతినిధి:** పరిశుభ్రత పాటించడంలో ప్రపంచంలోనే స్వచ్ఛతిరుమల అవార్డు అందుకున్న తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఆరోగ్యవిభాగం అదే స్ఫూర్తితో మరింత పటిష్టంగా పనిచేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే భక్తుల్లో సంస్థకు చెడ్డపేరు వస్తుందన్నారు. ఆరోగ్యవిభాగం బలోపేతం చేయడానికి అన్ని అవసరాలను యాజమాన్యం చూసుకుంటుందన్నారు. అయితే యావత్తు సిబ్బంది పరిసరాల పరిశుభ్రత విషయంలో ,యాత్రికుల రద్దీ అధికంగా ఉన్న ప్రాంతాల్లో సమర్ధ వంతంగా పనిచేయాలని, పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. సోమవారం తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో టిటిడి జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, ఎప్ఎసిఎఒ బాలాజీ, ఎస్ఇ 2జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒ ఆరోగ్యం హరికృష్ణ, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవితో కలసి ఆయన సమీక్షించారు. తిరుమలలో ప్రాంతాల వారీగా, షిప్టుల వారీగా అవసరమైన కార్మికుల జాబితా,

అంచనా వేసి సిబ్బంది సమస్యల పరిష్కారానికి సమగ్ర నివేదిక సమర్పించాలని ఇఒ శ్యామలరావు ఆదే శించారు. భక్తుల క్యూలు విస్తరించిన ప్రాంతాల్లో సిబ్బంది లేకపోవడం వల్లపారిశుధ్య పనితీరులో లోపం ఉందని గుర్తించారు.

దీన్ని అధిగమించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## యేడాదిలో ఒక్కసారైనా విశేషపూజ జరిపించాలి

### -పురాతన సంప్రదాయాలు పరిరక్షించాలి -వైఖానస ఆగమోక్తంగా కైంకర్యాలు నిర్వహించాలి : టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,జులై 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ప్రతిష్టకు భంగం కలగకుండా పురాతన సంప్రదాయాలు పరిరక్షించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఆలయ అర్చకులు, వైఖానస ఆగమ పండితులకు సూచించారు. ఆచారాలకు విఘాతం కలగకుండా చూసుకోవడంలో తమ పాత్రను ఇఒకు వివరించారు. ప్రతిసోమవారం స్వామి వారికి నిర్వహించే ఆర్జితసేవ విశేషసేవు కనీసం సంవత్సరంలో ఒకసారైనా నిర్వహించాలని ఇఒను కోరారు. తిరుమల ఆలయంతోబాటు టిటిడి ఆలయాల్లో వైకానస ఆగమాలను పరిరక్షణ, నిత్యకైంకర్యాలు, సంప్రదాయాలు అమలుచేయడంపై సోమవారం తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు, శ్రీనివాసదీక్షితులు, గోవిందరాజ దీక్షితులు,ఆగమసలహాదారులు మోహనరంగాచార్యులు, సీతారామాచార్యులు, రామకృష్ణదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,పోటు పేష్కార్ శ్రీనివాసులుతోకలసి ఆలయంలో నిత్య కైంకర్యాలు, సేవలపై ఇఒ సుదీర్ఘంగా చర్చించారు.

# జూన్‌నెలలోనూ వందకోట్లుదాటిన వెంకన్న హుండీ ఆదాయం !

## - రూ.113.65కోట్లు కానుకలు


**తిరుమల,జులై 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి వరుసగా ఆరవనెల జూన్‌మాసంలోనూ హుండీ ఆదాయం వందకోట్లరూపాయలుపైగానే రికార్డు చేకూరింది. దాదాపు 113.65కోట్ల రూపాయల వరకు భక్తులు కానుకల ద్వారా ఆదాయం నమోదైంది. జూన్‌నెలకు సంబంధించి గత 30రోజుల హుండీ ఆదాయం వందకోటు దాటడం విశేషం. దేశవిదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు భారీగా తరలివస్తున్నారు. తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి నగదు,నగలు సమర్పించుకోవడం కనిపిస్తోంది. ఇందుకు నిదర్శనంగా గతనెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే జూన్18వతేదీ హుండీ ద్వారా 5.41కోట్లు రూపాయలు, 25వతేదీ 4.46కోట్లు రూపాయలు, 27న 4.38కోట్లు, 20న 4.23కోట్లు వరకు ఆదాయం లభించింది. ఇక నెలలో వరుసగా సరాసరి 3.70కోట్ల రూపాయల పైగానే ఆదాయం చేకూరడంతో 30రోజులకు సంబంధించి 113.65కోట్ల రూపాయలు మార్కును అధిగమించింది. ఏకంగా వడ్డీకాసుల వెంకన్నకు రానున్న మూడు నాలుగునెలలు కూడా కీలకమే. స్వామివారి హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉంటుందనేది టిటిడి వర్గాల అభిప్రాయం. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయ కుడు ,కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంక టేశ్వరస్వామి వార్షిక బడ్జెట్‌లో కూడా అధికంగా హుండీ ఆదాయంపైనే ఆధారపడి రూపొందిస్తారు. ఏటా 5వేల కోట్ల రూపాయల పైగానే అంచనా వేసే వార్షికబడ్జెట్ లో 1,600 కోట్లరూపాయలు హుండీ ఆదాయం రాబడిగా నమోదవుతుంది. జూన్‌నెలలో తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 22.18లక్షల మంది వరకు చేరింది. జూన్ 2వతేదీ 83,740మందికి భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు. 15న 82,886మందికి, 23న 81,455 మందికి, జూన్ 30న 80,404 మంది, 19వతేదీ 79,584మంది,9న 81,744 మంది, 8న 79,398మంది భక్తులకు ఇలా సరాసరి రోజువారీగా 75వేలమంది వరకు భక్తులు మహాలఘులో గోవిందుడ్ని దర్శనం చేయించారు.

## ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ ఫలితాలు విడుదల

**విజయవాడ,జులై1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో జూన్‌లో ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహించిన పదో తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. ఓపెన్ టెన్త్ పరీక్షలు 15,058 మంది రాయగా 9,531(63. 30శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు.ఇంటర్ పరీక్షలకు 27,279 మంది విద్యార్థులు హాజరయ్యారు.వారిలో 18,842(69.07శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఫలితాలను మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ విడుదల చేసినట్లు ఏపీ సార్వత్రిక విద్యాపీఠం అధికారులు తెలిపారు.ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్‌లో చూసి తెలుసుకోవచ్చని అధికారులు సూచిం చారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి మానవ వనరుల మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల మనసుల్లో నిలిచేలా పనిచేస్తాం: మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, జులై 1 ప్రభాతవార్త** ప్రజల మనసుల్లో నిలిచేలా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం ఆయన నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని 8వ వార్డు పాతపేట ఆంజినేయస్వామి ఆలయం, అర్ధం కమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లబ్దిదారులు, పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, అనంతపురం నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్‌లతో కలిసి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్‌ను లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి మంత్రి పంపిణీ చేశారు. తొలుత మంత్రి పయ్యావుల తన స్వగ్రామం పెద్ద కౌకుంట్లలో లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ఉరవకొండకు చేరుకొని ఉదయం మొదలు మధ్యాన్నం వరకు పట్టణంలోని ప్రతివార్డులో లబ్దిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లా డుతూ పండుగ వాతా వరణం లో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఉదయం 6 గంటల నుంచే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని అన్నారు. వాడవాడలా సమాజ హితం కోరే నాయకులు, అధికార యంత్రాంగం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాలుపంచుకొంటున్నారన్నారు. గత ప్రభుత్వం దశలవారిగా పెంచి 3,000 చేసిన పింఛన్‌ను మన ప్రభుత్వం 4,000 రూపాయలకు పెంచడం, మూడు నెలల బకాయితో కలిపి 7,000 రూపాయలు పింఛన్ ఇవ్వడం జరుగుతోందన్నారు. రాష్ట్రం విడిపోయినప్పుడు జరిగిన నష్టం కన్నా గత ఐదేళ్ళలో జరిగిన నష్టం చాలా ఎక్కువన్నారు.



ఉరవకొండలోని పాతపేటలో వృద్ధులకు పింఛన్ నగదును అందిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, అనంతపురం నగర పాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్ తదితరులు

వార్త

పనిచేసే తత్వమూ, పనిపట్ల విశ్వాసమూ విజయానికి మూలకారణాలు.

-హెన్రీఫోర్డ్

# ఆరోగ్యాన్ని కాటేస్తున్న కాలుష్యం

కాలుష్యనివారణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యంకాని విధివిధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా కాలుష్యనివారణకు రూపొందిస్తున్న నిబంధనల్లో చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేయకపోవడంతో పర్యావరణం విషతుల్యంగా మారిపోతున్నది.దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనేకవ్యాధులకు లోనవుతున్నారు.మరెందరో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. అంతకంతకు కాలుష్య మేఘాలు కమ్ముకోవడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా వర్షాకాలం, చలికాలం వస్తుందంటే కాలుష్య రక్కసి విసురుతున్న పంజాకు వారూవీరు అని తేడాలేకుండాఅందరూ చిక్కుకుపోతున్నారు. ముఖ్యంగా దేశరాజధాని ఢిల్లీలో యేటా వాయుకాలుష్యం అదుపు తప్పిపోతున్నది. ముఖ్యంగా దీపావళి పండుగ సందర్భంగా విధిస్తున్న నిబంధనలను కొందరు పాటించకపోవడంతో పరిస్థితి ప్రతియేడాది పరాకాష్టకు చేరుకుంటున్నది. దాదాపు పది రోజుల పాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితులు వస్తున్నాయంటే ఏస్థాయికి చేరిందో ఊహించుకోవచ్చు. ఢిల్లీలోనే కాదు దేశంలోని అనేక నగరాల్లో కాలుష్య పరిస్థితి ప్రమాదకర స్థాయికి చేరుకుంటుందనే వార్తలు అందుతున్నాయి.ముఖ్యంగా కోల్‌కతా,ముంబాయి నగరాలతోపాటు దక్షిణాదిన బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలలో వాయునాణ్యత క్షీణిస్తున్నది.ఢిల్లీ పొరుగునున్న ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లలో కూడా రోగధూళి విస్తరిస్తుందనేవార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో ఆరు మెట్రోనగరాలు ముంబాయి, బెంగళూరు, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీల్లో జరిపిన సర్వేల్లో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. పర్యావరణం నీటి, గాలినాణ్యత,వాతావరణ మార్పులు అటవీ విస్తీర్ణం, చెత్త నిర్వహణ తదితర అంశాలపై జరిపిన సర్వేలో వాయుకాలుష్యం నగర జీవి ఊపిరితిత్తులకు పోట్లు పొడుస్తుందనే విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం తీవ్రస్థాయిలో ఉన్నట్లు వెల్లడికాగా మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి,వాయు కాలుష్యంతోపాటు నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. అన్నింటికంటే ముఖ్యంగా గ్రామాలనుండి నగరాలకు వలసలు పెరిగిపోవడం ఒక క్రమపద్ధతి, ప్రణాళిక లేకుండా కాలనీలు వెలుస్తున్నాయి.మురికివాడల నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమాలు తీసుకుంటున్నా మరొకపక్క ఈ వలసలతో అవి ఎక్కడికక్కడ విస్తరించిపోతున్నాయి.కాలుష్యాన్ని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. 2019లో భారత్ ఎంపికచేసిన 102నగరాల్లో ధూళికణాల ముప్పును ఇరవై నుండి ముప్పైశాతం మేర తగ్గించడానికి జాతీయ వాయు సూచికార్యక్రమం ఆరంభించారు.ఆ తర్వాత అదిక్రమేపీ 30నగరాలకు విస్తరించారు. 2025-26 నాటికి సూక్ష్మకణాలను నలభైశాతం దాకానియంత్రిస్తామంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాదాపు ఏడువేల కోట్ల రూపాయలకుపైగా వెచ్చించినా పరిస్థితుల్లో పెద్ద మార్పు రాలేదు. అంతర్జాతీయంగా ప్రధానంగా చైనా, అమెరికా లాంటి దేశాలు వాయుకాలుష్యాన్ని నియంత్రించడంలో సఫలీకృతం అవుతున్నాయి. కాలుష్యానికి మూలమైన దాదాపు ఐదువందలకుపైగా కార్ల మోడళ్లను నిషేధించి ప్రజారవాణా వ్యవస్థను కాలుష్యరహితంగా మార్చేందుకు చైనా పాలకులు తీసుకున్నచర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణాలకు ఎన్నో దేశాలు ఫుల్‌స్టాప్ పెట్టించాయి.అడవులసంరక్షణకుప్రత్యేక దృష్టి సారించి పర్యావరణాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలను ఆయాదేశాలు తీసుకుంటూపురోగాభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయి. మనదేశంలో పర్యావరణాన్ని కాలుష్యంచేస్తూ మోతాదుకు మించినపొగను వదులుతున్న వాహనాలు కోట్లసంఖ్యలో ఉండొచ్చు.వాటినినియంత్రించేందుకు ఎన్నోచట్టాలుతీసుకువచ్చారు.మరెన్నో నిబంధనలు విధించారు. జరిమానాలు వేస్తున్నారు. అన్ని కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఫలితంగా వాతావరణంలో కార్బన్‌మోనాక్సైడ్, నైట్రిక్ ఆసిడ్‌దుమ్ము ధూళి పెరుగుతున్నది. పెట్రోల్, డీజిల్‌లో జరుగుతున్న కల్తీ కూడా కాలుష్యాన్ని మరింతపెంచుతున్నది. ఈకల్తీని నిరోధించేందుకు అధికారగణం తీసుకుంటున్న చర్యలు ఏమాత్రం ఫలితాలు ఇవ్వడంలేదు. మొత్తంమీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న విషవాయువులవల్ల పర్యావరణం విషతుల్యమై ప్రజలు అనేక వ్యాధులకు లోనవుతున్నారు. గతంలో ఒక విశ్వవిద్యాలయం పరిశోధన శాస్త్రజ్ఞులు చేసినఅధ్యయనంలో 132 దేశాలకంటే భారత్ అట్టడుగునున్నట్లు వెల్లడైంది. భారత్‌లో ధూళికణాలు ఉండాల్సిన స్థాయికన్నా ఐదురెట్లు అధికంగా ఉండడంతో శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్‌దాకా అనేక వ్యాధులకు కారణమవుతున్నాయని ఆ నివేదిక వెల్లడించింది.ప్రధానంగా భావితరం బాలికలబతుకుదీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు బయటపడింది. వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు కారణమవుతున్నది. పక్షవాతం, ఊపిరితిత్తుల కేన్సర్‌కు ఈకాలుష్యమే మూలమవుతున్నది. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ కాలుష్య భూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణ యోగ్యమైన విధానాలు ప్రకటించడమే కాదు అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలి.

తక్కువ పదాల్లో ఎక్కువ విషయాలను చెప్పడం మేధావుల లక్షణమైతే, చెప్పేదేమీ లేకపోయినా ఎక్కువ పదాలు వినియోగించడం మూర్ఖుల లక్షణం.



-శామ్యూల్ జాన్సన్

న్యాయం గెలవడానికి ఒక్క కారణం చాలు. అన్యాయం నిలవడానికి సవాలక్ష సాకులు కావాలి.



-తిరుక్కురళ్

# ఆస్పత్రుల పునర్నిర్మాణానికి ప్రాధాన్యత దక్కేనా?

**ఈ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం ప్రభుత్వ ఆస్పత్రులను నిర్మించి వాటి పటిష్టమైన నిర్వహణ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటి ప్రభుత్వమైనా కనీసం ప్రధాన బాధ్యతగా తీసుకొని వేలాదిమంది పేద ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్న ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులకు కొత్త భవనాలు నిర్మించి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా ప్రభుత్వం తక్షణమే టీమ్స్‌ను పునరుద్ధరించడంతోపాటు గత ప్రభుత్వం ప్రకటించిన మూడు పెద్ద ఆస్పత్రుల నిర్మాణానికి కూడా కార్యాచరణ ప్రకటించి, సకాలంలో ఆస్పత్రుల నిర్మాణం పూర్తి చేసి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాల్సిన బాధ్యత నేటి కొత్త ప్రభుత్వంపైన ఉంది.**

చిట్టెడ్డి కృష్ణారెడ్డి

ఉస్మానియా, గాంధీలు తెలంగాణకే తలమానికం. దశాబ్దాల చరిత్ర కలిగిన ఈవైద్యఆస్పత్రులు సమస్యల నిలయంగా నేడు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తెలంగాణ రాష్ట్రం సహకారం అయిన తర్వాత వైద్యానికి పెద్దపీట వేస్తారని పేద ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూశారు. గాంధీ ఆస్పత్రికి సుమారు 170 సంవత్సరాల ఘనమైన చరిత్రఉంది. ఇది తెలంగాణలో రెండవ పురాతనమైన ఆస్పత్రి. భారతదేశంలో ఏడవ పురాతనమైన ఆస్పత్రిగా చరిత్ర కలిగిన దావకాన. నాణ్యమైన వైద్యాన్ని ప్రతి రోజూ వందల మందికి వందేళ్లకుపైగా అందిస్తూ వస్తున్న ఘన చరిత్ర కలిగిన గాంధీ ఆస్పత్రి. ఇది తెలంగాణ రాష్ట్రం మాత్రమే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌ల వైద్య, ఆరోగ్య అవసరాలను కూడా తీరుస్తోంది. భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) 2022-23 స్టేట్ ఫైనాన్స్ ఆడిట్ నివేదిక ప్రకారం ఆరోగ్యరంగ వ్యయంలో తెలంగాణ నిరంతరం వెనుకబడిఉంది.రాష్ట్రమొత్తం వ్యయంలో నాలుగుశాతం మాత్రమే ఉంది. 2017-18లో మిగతా రాష్ట్రాల్లో ఆరోగ్యానికి సగటు కేటాయింపులు 5.09 శాతం కాగా తెలంగాణలో 4.59 శాతం మాత్రమే కేటాయించింది. 2021-22లో సైతం మిగతా రాష్ట్రాలు ఆరోగ్యానికి 6.2 శాతం కేటాయించగా, తెలంగాణ కేవలం 4.19 శాతం మాత్రమే కేటాయించింది. తెలంగాణలో ఏర్పడిన కొత్త రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ బడ్జెట్ కేటాయింపులు గత యేడాదితో పోలిస్తే తగ్గించింది. ఈ సంవత్సరం బడ్జెట్ రూ.11,500కోట్లు కాగా, 2023-24 బడ్జెట్ రూ.12,161 కోట్లు కేటాయించడం జరిగింది.గత సంవత్సరంతో పోలిస్తే రూ.661 కోట్లు తగ్గింది. గత వందేళ్ల కాలంలో హైదరాబాద్ నలుమూలలో నాలుగు వెయ్యిపడకల హాస్పిటల్స్ నిర్మిస్తున్నామని ప్రకటించి గొప్పగా శంకుస్థాపనలు చేసినప్పటికీ వాటిని పూర్తి చేయకుండా వదిలేయడం వారికి ప్రజల పట్ల ఉన్న నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతుంది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యమే ప్రాథమిక అవసరం. అత్యంత ప్రాధాన్యతతో చేయవలసిన అవసరం ఉండే కానీ నిర్లక్ష్యంతో కాలం వృధా చేస్తూ వాటిని పూర్తిస్థాయిలో నిర్మించలేకపోయారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా ఎల్బీనగర్ గడ్డిఅన్నారంలో 21 ఎకరాల స్థలంలో 14 అంతస్తులు వెయ్యి పడకలతో ఆస్పత్రి నిర్మాణం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా ఎర్రగడ్డ చెస్ట్ హాస్పిటల్ ప్రాంతంలో 17 ఎకరాల్లో 14 అంతస్తులలో మరొక వెయ్యి పడకల ఆస్పత్రిని నిర్మాణం కూడా జరుగుతుందని చెప్పారు. దీనితోపాటు అల్వాల్‌లో 29 ఎకరాల్లో ఐదంతస్తులలో మరొక వెయ్యి పడకల ఆస్పత్రి వస్తుందని ప్రకటన చేయడం జరిగింది. అంతేకాకుండా కరోనా సమయంలో అత్యవసర వైద్య సదుపాయాలు అందించిన టీమ్స్ హాస్పిటల్ కూడా వెయ్యిపడకలుగా మార్చి అన్ని రకాల కీలక వైద్యసదుపాయాలు అందుబాటులోకి తెస్తామని ప్రకటించడం జరిగింది. ఈ నాలుగు హాస్పిటల్స్ కనుక పూర్తి అయిపోయి ఉంటే ఉస్మానియా, గాంధీ లాంటి హాస్పిటల్స్‌పైన ఒత్తిడి కూడా కొంతమేరకు తగ్గి పేద ప్రజలకు



నాణ్యమైన వైద్యంఅందే అవకాశముండేది. టీమ్స్ హాస్పిటల్ 13 అంతస్తుల్లో ఉన్నప్పటికీ అక్కడ పూర్తిస్థాయిలో వైద్య పరికరాలను పెట్టకపోవడం వైద్యులను ఉంచకపోవడంతో క్రమక్రమంగా రోగులసంఖ్య తగ్గిపోయి హాస్పిటల్ మూసివేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ టీమ్స్ హాస్పిటల్స్‌లో కేవలం ప్రతిరోజూ 15 నుంచి 20 మంది రోగులకు ఔట్ పేషెంట్ ద్వారా జ్వరం, జలుబు, దగ్గు లాంటి చిన్నచిన్న సమస్యలకు వైద్యాన్ని మాత్రమే అందించే ఆస్పత్రిగా తయారైంది. ఆర్భాటంగా ప్రకటించిన కొత్త ఆస్పత్రులు నేటికీ కూడా పూర్తికాకుండా అసంపూర్తిగానే మిగిలిపోయినటువంటి పరిస్థితిని రాష్ట్రప్రజల ముందు కనబడుతుంది. ప్రాణాలు కాపాడుకోవడానికి ప్రైవేట్ హాస్పిటల్స్ పరిగెత్తిన ఆ వైద్యబిల్లుల మోతచూసి గాంధీ, ఉస్మానియాలకు చేరుకుంటున్న పేద బిడ్డలు ఎంతో మంది. ఎంతో గణనీయమైన చరిత్ర కలిగిన ఈ ఆస్పత్రులు పేద ప్రజలకు ఊపిరిపోయడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. మారుతున్న జీవనశైలిలో, పర్యావరణంలో వస్తున్న మార్పులతో ప్రజలు నిత్యం వివిధ రకాలైన అనారోగ్యాల పాలవుతుండడం సహజంగా కనిపిస్తుంది. కార్పొరేట్ ఆస్పత్రులలో చిన్న జబ్బులకు సైతం లక్షల రూపాయల్లో బిల్లు వస్తుండడంతో పేద ప్రజలకు గాంధీ, ఉస్మానియాలే దిక్కవుతున్నాయి. జనాల తాకిడి పెరగడంతో వైద్యులు, వైద్యసిబ్బంది కూడా తీవ్ర ఒత్తిడితో, ఆశించిన స్థాయిలో మెరుగైన సేవలు అందించలేకపోతున్నారు. ఒకే బెడ్డుపై ఇద్దరు, ముగ్గురు రోగులను ఉంచి వైద్యమందించాల్సిన దుస్థితి కూడా నేటికీ కొనసాగుతుండడం దురదృష్టకరం.అనేక సందర్భాల్లో హాస్పిటల్‌నలో వరండాలే వార్డులుగా నేలపైన కూడా రోగులను ఉంచి అత్యవసర సేవలను అందించవలసిన పరిస్థితులను కూడా ఈ ఆస్పత్రులలో అనేక మార్లు కనిపించాయి. ఆస్పత్రులలో కనీస మౌలిక వసతులు కల్పించడానికి అవసరమైన నిధులు, బాధ్యతాయుతమైన నిర్వహణ అవసరమైన విధంగా చర్యలు చేపట్టకపోవడం చాలా బాధాకరం. నిత్యం రద్దీగా ఉండే ఈ ముఖ్య ఆస్పత్రులలో డ్రైనేజీలు పొంగిపొర్లడం, టాయిలెట్ల నిర్వహణ చాలా దారుణంగా ఉండటం, పరిశుభ్రత లోపించడం, అవసరమైన మేరకు ఫ్యాన్లు, లైట్లు రోగులకి ఉండకపోవడం, అత్యవసర సేవల విషయంలో సైతం పలుమార్లు ఎసిలు మొరాయించడం లాంటి అనేక సమస్యలతో నేటికీ ఇబ్బందులుపడుతున్నారు. పేషంట్లతో పాటుఉండే అటెండర్లకు కనీస వసతిభోజన సదుపాయాలు లేక ఎంతో గోసపడుతున్నారు. వీటికితోడు రోగుల రద్దీని తట్టుకునే స్థాయిలో పెద్దభవనాలు మిగతా సదుపాయాలు కల్పించలేకపోవటమనేది ఖండించదగిన విషయం. పురాతనమైన భవనాల్లోనే వైద్యసేవలు కొనసాగించడం ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి చాలా స్పష్టంగా కనబడుతోంది. ఆరోగ్యశ్రీ పథకంలో వైద్య చేయించుకోవడానికి పేద ప్రజలకు అవకాశం ఉన్న కార్పొరేట్ ఆస్పత్రులు కొన్నిరకాలైన జబ్బులు, జబ్బును నిర్ధారించుకునేందుకు చేసే పరీక్షలు, కొన్ని మెడిసిన్స్, ఇంజక్షన్స్ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రావు అని అదనపు ఛార్జీల భారం పేద ప్రజలపైన వేస్తూ వారిని అనేక ఇబ్బందులకు గురి చేస్తూ ఉండటం అనేకసందర్భాల్లో కనిపిస్తోంది. అంతేకాకుండా ఈ పథకంలో భాగంగా కేటాయించిన బెడ్లు అయిపోయాయి.ఎవరైనా పేషంటు డిస్చార్జ్ అయిన తర్వాతమీకు ఇస్తాం, మీరు మళ్లీరండి అని చెప్పడం జరుగుతుండటంతో సరైన సమయంలో వైద్యం అందక, ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.కాబట్టి ఈ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం ప్రభుత్వ ఆస్పత్రులను నిర్మించి వాటి పటిష్టమైన నిర్వహణ చేయవలసిన అవసరం ఎంతైనాఉంది. ఇప్పటి ప్రభుత్వమైనా కనీసం ప్రధాన బాధ్యతగా తీసుకొని వేలాదిమంది పేద ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్న ఉస్మానియా, గాంధీఆస్పత్రులకు కొత్త భవనాలు నిర్మించి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా ప్రభుత్వం తక్షణమే టీమ్స్‌ను పునరుద్ధరించడంతోపాటు గత ప్రభుత్వం ప్రకటించిన మూడు పెద్ద ఆస్పత్రుల నిర్మాణానికి కూడా కార్యాచరణ ప్రకటించి, సకాలంలో ఆస్పత్రుల నిర్మాణం పూర్తి చేసి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాల్సిన బాధ్యత నేటి కొత్త ప్రభుత్వంపైన ఉంది. ●

# మెట్రో నగరాల్లో తాగునీటికి కటకట!

రావుశ్రీ

దాదాపు గత ఐదు దశాబ్దాలుగా ధరిత్రి దినోత్సవం అని, ప్రపంచ జల దినోత్సవం అని, పర్యావరణ దినోత్సవం అని ప్రపంచదేశాలతో సహా మన భారతదేశంలోనూ జరుపుకుంటున్నారు. కానీ ఆ దినోత్సవాల ఆశయాలు దిశగా పయనంఉన్నదా? అంటే దాదాపు లేనట్లే కనపడుతుంది. దీంతో భూమిమీద అనేక విపత్తులు సంభవిస్తున్నాయి. పారిశ్రామికీకరణ వలన అడవులు నరికివేత, వివిధ రకాల కాలుష్యాలు పెరగడం, ఆధునీకరణ పేరుతో పట్టణాలు నగరాలు జనాభాతో కిటకిట హరిత విప్లవం ద్వారా అధికదిగుబడులు నిమిత్తం వాడే ఫెర్టిలైజర్స్ వాడకం, పెస్టిసైడ్స్ వలన భూగర్భజలాలు కలుషితం, అవసరాలకు మించి భూగర్భజలాలు తోడి వేయడం, ప్లాస్టిక్ వాడకం పెరుగుట ద్వారా మొత్తం జలవ్యవస్థని ప్రశ్నార్థకం చేస్తుంది. దీనికి తోడు, చెరువులు కుంటలు, బావులు అక్రమాలకు గురవడం వల్ల భూగర్భజలాలు కనిష్టస్థాయికి పడిపోయినాయి. దీంతో మొత్తంమెట్రోనగరాల్లో తాగునీటికి కటకటఏర్పడింది. బిందెడు నీళ్లకోసం గంటల తరబడి వేచిచూసే పరిస్థితి. దీనికి కారణం మానవతప్పిదాలే అని ఇకనైనా అందరూ గుర్తించాలి.దక్షిణాఫ్రికా రాజధాని కేప్‌టౌన్ ఎంత నీటి ఎద్దడిని అనుభవిస్తుందో, త్వరలో మనదేశంలో చాలా నగరాలు, పట్టణాలు నీటి బాధితనగరాలుగా ఏర్పడే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే బెంగళూరు, చెన్నై,దేశ రాజధాని న్యూఢిల్లీలో మంచినీరు కొరకు ఎంత ఇబ్బంది పడుతున్నాయోఅందరం చూస్తూనేఉన్నాం. దీనికి ప్రధాన కారణం భూగర్భజలాలు అడుగంటిపోవడమే. మితిమీరిన జనాభా పెరగడం, అవసరాలకు మించి నీటివినియోగం పెరగడడం, బోరుబావులు ఎక్కువగావేయడం. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయి. ఎన్నడూ లేని విధంగా ఇటీవల కాలంలో ఉత్తరభారతదేశంలో పగటిఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలో కూడా గత 120 సంవత్సరాల క్రితం రికార్డుఅయిన ఉష్ణోగ్రతలను బ్రేక్ చేసి అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో భూగర్భజలాలు ఎండిపోతున్నాయి. భవిష్యత్తులో మరింత నీటిఎద్దడిని ఎదుర్కొనే పరిస్థితులు కనపడుతున్నాయి. ఇకనైనా ప్రభుత్వాలు,స్థానిక పాలనా యంత్రాంగం, నీటి వనరుల శాఖ తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా అడవులు రక్షించుకోవాలి. మొక్కలు పెంచాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి. ఇంకుడు గుంతలు ఏర్పాటుచేయాలి. బోరుబావులపై నియంత్రణ ఉంచాలి. పట్టణ పరిపాలనశాఖ, టౌన్‌ప్లానింగ్, నీటి సరఫరా వ్యవస్థ పకడ్బందీగా పనిచేయాలి. ప్రతీ పౌరుడు నీటిని సక్రమంగా వినియోగించుకోవాలి. నీటిని వృధా చేయరాదు. చెరువులు కుంటలు పూడికలు తీయాలి.అక్రమాలను తొలగించాలి. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం, నియమనిబంధనలు అనుసరించి ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలి. ప్రకృతివనరుల దోపిడీపై నిఘా పెంచాలి. వ్యర్థాలు నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి. వలసలు నియంత్రణ చేయగలిగితే చాలా వరకూ సమస్యలు పరిష్కారమవుతాయి. ముఖ్యంగా ప్రభుత్వాలు, ప్రజలు, వివిధశాఖల అధికారులు సమన్వయంతో, సహకారంతో పనిచేయడంద్వారానే నీటి సమస్యలను అధిగమించగలం. అదే విధంగా రాష్ట్రాల మధ్య నదీ జలాల పంపిణీ సక్రమంగా జరగాలి. సమస్యలు పరిష్కారం చేసుకోవాలి. నదుల కాలుష్యం తగ్గించాలి.పూడికలు తీయాలి. కాలువలు చెరువుల నిర్వహణ కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ●

# ప్రజావాక్కు



## సినిమా టిక్కెట్ ధరలు చుక్కల్లో..

సామాన్యుడు టిక్కెట్‌కొని సినిమాచూసే రోజులు ఎప్పుడో పోయాయి. ఇటీవల కొత్త సినిమాలు విడుదలైతే టిక్కెట్ల రేట్లు భారీగా పెంచడం సరైన పద్ధతి కాదు. చిన్న హాల్స్ నుండి పెద్ద హాల్స్ వరకూ అన్ని చోట్లా ధరలు పెరగడం వలన ప్రేక్షకుడి జేబుకు చిల్లుపడుతుంది. దీనికితోడూ పార్కింగ్‌గేట్లు, క్యాంటీన్‌లో కూల్‌డ్రింక్స్ తిను బండారాలపై అధికధరలు.మరోపక్క బ్లాక్‌టిక్కెట్స్ జోరుగా అమ్మకాలు ఇవ్వన్నీ కలగలసి పేద, మధ్య తరగతి ప్రేక్షకుడికి వినోదాన్ని దూరంచేస్తాయి.కావునా ప్రభుత్వం తక్షణం వీటిపై తీవ్రంగా స్పందించాలి. టిక్కెట్ ధరలు తగ్గించాలి. థియేటర్లో శుభ్రత సదుపాయాలు ఫైర్‌సేఫ్టీపై దృష్టి పెట్టాలి. క్యాంటీన్లో ధరలను ఎంఆర్పి ధరలకే అమ్మాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## హోటళ్లలో లోపించిన పరిశుభ్రత

చాలా మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు,ఇతరత్రా ప్రైవేటు ఉద్యోగాలు చేసే దంపతులు వంటకు సమయం వెచ్చించలేకపోతున్నారు.నాన్ వెజిటేరియన్ కాకుండా వెజిటేరియన్ వంటలు కూడా రకరకాల పద్ధతుల్లో మనకు తెలియని పేర్లతో, కల్తీ పొడర్లతో తయారై నాణ్యతలేని మసాలా వంటకాల తాత్కాలికరుచికి అలవాటుపడి అపరిశుభ్రాన్నికడుపులో నింపుతున్నారు.ఇటీవల తెలంగాణాలో60కిపైగా పెద్ద హోటళ్లలో ఫుడ్ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేసినప్పుడు కుళ్లబెట్టిన మాంసాలు, పాడైపోయినగుడ్లు, బూజుపట్టిన, పుచ్చిపోయిన కూరగాయలవంటలు వండుతున్నట్లు గమనించారు. ఫుడ్‌సేఫ్టీపై అధికారుల తనిఖీలు,ఫైన్‌లు,శిక్షలు ఇవన్నీ చట్టాల్లోని లొసుగులతో చూసిచూడనట్లుపోతే అలసత్వంతో కఠిన శిక్షలు కరవైతే ప్రజలకు బతుకు భారమవుతుంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## గట్టి చర్యలు చేపట్టాలి

ప్రపంచవ్యాప్తంగా అనేకనగరాలు,పట్టణాలుకాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నాయి. మానవ చర్యలవల్ల వాయుకాలుష్యం అంతకంతకు పెచ్చుమీరుతున్నది. ఒక్క వాయు కాలుష్యం కారణంగానే యేటాసుమారు 67లక్షల మంది మృత్యువాత పడుతున్నట్లు ప్రపంచఆరోగ్య సంస్థ హెచ్చరించింది.ఇప్పటికైనా కాలుష్య నియంత్రణ కోసం ప్రభుత్వాలు, వ్యవస్థలు, ప్రజలు చురుగ్గా కృషి చేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## సీరియల్ నంబర్ ముద్రించాలి

రేషన్ కార్డులపై సీరియల్ నెంబర్ ముద్రించాలి. ప్రతి నెలా రేషన్‌కార్డుదారులసెల్‌నెంబర్‌కు ఫలానానెంబర్ నుండి ఫలానా నెంబర్ వరకు ఈ తేదీలో రేషన్ ఇవ్వబడును అని ప్రతిరేషన్ డీలర్‌నుండివారి కార్డుదారులకు ఎస్ఎమ్ఎస్‌ల ద్వారా తెలియ చేయడం వలన ఆయా తేదీలలో కార్డుదారులకు సులభంగా రేషన్ తీసుకోగలరు. పై పద్ధతులు ద్వారా రద్దీని తగ్గించవచ్చు. టెక్నాలజీని ఇందుకు ఉపయోగించుకోవడం వలన, పేదలు రేషన్‌కార్డుదారులు, ఆయా తేదీలలో సులభంగా రేషన్ పొందగలరు.వ్యాన్‌ల ద్వారా రోడ్లపై రేషన్ ఇవ్వడం అంటే ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినట్లే అవుతుంది. వ్యక్తిగత గోప్యత అనే ఆర్టికల్ గురించి తెలుసుకోకుండా గత ప్రభుత్వం వ్యాన్‌ల ద్వారా రోడ్ల లోరేషన్‌డెలివరీ ఇచ్చిప్రజల మనోభావాలను ఇబ్బంది పెట్టారు.

-అలహరి వెంకటేష్, ఆంధ్రప్రదేశ్

## నీటి ఒప్పందం శాంతియుతంగా జరగాలి

తీస్తానీటిఒప్పందం అనేదిశాంతియుతంగా జరగాలి.8.5 శాతం జనాభాకు ప్రధాన నీటి వనరుగా 14.5శాతం పంటలకు ప్రధాన జీవి గంజిగా ఉన్న ఈ నది నీటిని ఉమ్మడిగా పంచుకోవాలి అనిబంగ్లాదేశ్ అనుకోవడంలో ఎటువంటితప్పులేదు. మరోవైపు ఈ నీటిని పంచుకోవడం వలన ఉత్తరబెంగాల్ తీవ్రంగా నష్టపోతోందిఅని మమతచేస్తున్న వాదనలను సమగ్రంగా పరిశీలించవలసిన బాధ్యత ఉంది. 83 శాతం నది భారత్‌లోనే ప్రవహిస్తున్నప్పుడు సిక్కింలో150కిమీ.పశ్చిమ బెంగాల్‌లో123 కి.మీ ప్రవహిస్తున్నా నది నీటినివదులుకోవాలి అని ఏదేశం అనుకోదు. సిక్కింలోను, పశ్చిమబెంగాల్‌లో నిర్మిస్తున్న ప్రాజెక్టుసహజ పరికరాలకు లేదా ప్రకృతికి విఘాతం కలుగకుండా చూసుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

## పరీక్షల్లో తప్పిదాలు

ఈ యేడాది జరిగిన నీట్ 24 ర్యాంకులు వెలువడిన తర్వాత బయటపడిన దారుణ అక్రమాలు, ఉన్నత చదువుల వ్యాపారంలో పేపర్‌నీ సినిమాటిక్కెట్ బ్లాక్‌లో తీసుకున్నట్లు, తద్వారా వైద్యుడుగా మారడమే అభ్యర్థుల కోర్కెఅయితే, వారు భవిష్యత్తులో రోగుల ప్రాణాలు గాలిలో వదలరు అని భావించడం ఎంత మాత్రం నిజం. ఎంతో ప్రతిభతో ఉన్నత ర్యాంక్ వచ్చిన వ్యక్తులే పటిష్టమైన రోగ నిర్ధారణ చేయడం ఎంతో కష్టం. శిక్షపడడం జరిగినా, లేక తప్పించుకున్నా అది యావత్తు దేశానికి చేసిన అన్యాయం అనక తప్పదు.

-బొల్లోజు హేమకుమారి, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**


ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ప్రజాభిప్రాయాన్ని లెక్కచేయని రాజకీయ పార్టీలు



శ్రీనివాస గుండోజు

రాజకీయ నాయకులు పదవుల కోసం వారు అప్పటికే ఉన్న పార్టీ సిద్ధాంతాలకు, ఎన్నికల్లో ప్రజా తీర్పుకు విలువ ఇవ్వకుండా పార్టీలు మారుతుంటారు. అందుకు వారికున్న కారణాలు వారి అంతర్గత విషయం. రాజకీయ నాయకులు స్వలాభంకోసం పార్టీలు మారుతున్నారు. ఇక ప్రజల విషయానికి వస్తే ఫలానా పార్టీ సిద్ధాంతాలు, పార్టీ నాయకుని నాయకత్వాన్ని విశ్వసించి ఆ పార్టీ లేదా ఆ నాయకుడు అధికారపగ్గాలు చేపడితే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని భావించి ఎన్నికల్లో ఓట్లు వేస్తారు. వారి తీర్పు ప్రకారం స్పష్టమైన మెజారిటీ స్థానాలను గెలిచిన పార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే హక్కు రాజ్యాంగం కల్పించింది. ఇది ప్రజాస్వామ్యంలో ప్రజాతీర్పుకు ఇచ్చిన విలువ. దీనిని అతిక్రమించిన రాజకీయ నాయకులకు పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం శిక్షలుంటాయి. కానీ ఆ ఫిరాయింపుల చట్టంలో ఎన్నోలొసుగులు ఉండడంతో ఆచట్టాన్ని రాజకీయ వ్యభిచారులు లెక్కచేయకుండా చట్టంలో ఉండే లొసుగులను వాడుకొని ప్రజాభిప్రాయాన్ని తుంగలో తొక్కేసి యధేచ్ఛగా పార్టీలు మారుతున్నారు.ఒక ఎమ్మెల్యే తాను గెలిచిన పార్టీ అధికారంలో లేకపోతే, ప్రతిపక్షపాత్ర పోషించాలి. కానీ ప్రస్తుతం అలా జరగడం లేదు. ఎమ్మెల్యేలు ఎందుకు అధికారం ఉన్న పార్టీలోకి మారాల్సిన పరిస్థితి వస్తోంది? అధికారంలో లేకపోయినప్పటికీ తాను గెలిచిన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఐదేళ్ల ప్రజాతీర్పును గౌరవించి ప్రతిపక్షంలో నిలవలేనిస్థితి దాపురిస్తోంది. కేవలం ఎమ్మెల్యేలకే కాదు, సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపల్ కార్పొరేషన్ పాలక పదవులలో ఉన్న ఎవరైనా సరే ఐదేళ్ల ప్రజాతీర్పును గౌరవించి ప్రతిపక్ష పార్టీలో ఎందుకు కొనసాగలేకపోతున్నారు? అసలు ఇలాంటి విచ్చలవిడి పార్టీ మార్పులు ఎందుకు మొదలయ్యాయి? ఎవరు దీనికి ఆద్యులు? దీనికి ఎక్కడ, ఎప్పుడు ఫుల్‌స్టాప్ పడుతుంది? అనే ప్రశ్నలకు ఇప్పుడు సమాధానాలను అన్వేషిద్దాం. పూర్వం ప్రజా తీర్పుకు విలువనిచ్చి ప్రజాతీర్పును గౌరవించి సిద్ధాంతపరంగా పార్టీలను నమ్ముకుని ప్రజాక్షేత్రంలో పనిచేసేవారు. ఒకపార్టీ అధికారం కోల్పోయినంతమాత్రాన అధికారంలో లేని పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు అధికారంలో ఉన్న పార్టీలోకి మారకపోయేవారు. ప్రతిపక్షనేతగా ప్రజా సమస్యలపై ప్రజలపక్షాన అధికార పార్టీతో సైద్ధాంతికపరంగా పోరాడుతూ ప్రజలకు మరింత చేరువఅయ్యేవారు. అలాంటి నీతి, నిబద్ధత కలిగిన రాజకీయాలు ఎన్టీఆర్ హయాంలో టిడిపి, కాంగ్రెస్‌ల మధ్య కనిపించాయి. ఎన్టీఆర్ హయాం వరకు ప్రజాస్వామ్య విలువలు బతుకుతూనే వచ్చాయి. రాజకీయాలలో ప్రజలకు మంచి చేయాలనే తపన కంటే ఎదుటి పార్టీని బలహీనపరచాలి, వ్యూహాత్మకంగా దెబ్బ తీయాలనే అప్రజాస్వామిక ధోరణికలిగిన నాయకుల తీరు ఎక్కువైపోయింది. చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వాల మధ్య ఇలాంటి ధోరణి కనిపించేది. అప్పుడు పార్టీల సిద్ధాం తాలు కనుమరుగవుతూ వ్యక్తుల మధ్యవైరుధ్యాలే కనిపించేలా పరిస్థితులు మారుతూవచ్చాయి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి



సిఎంగా ఉన్న కాలంలో ప్రతిపక్షంలో ఉన్నటిడిపి ఎమ్మెల్యేల నియోజకవర్గాల నిధుల విడుదలలో వివక్షచూపడం,తమ పార్టీ ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించడం లాంటి కక్షసాధింపుచర్యలు మొదలయ్యాయి. దీనితో వారివారి నియోజకవర్గాల అభివృద్ధి జరగకపోతే వారి ఏలికలోఉండే నియోజకవర్గాల ప్రజలముందు దోషిగా నిల్చోవలసి వస్తుందని భావించి గత్యంతరం లేక అధికార పార్టీలోకి ప్రతిపక్షపార్టీలో గెలిచిన ఎమ్మెల్యేల చేరికలుండేవి. అయితే అప్పట్లో వైఎస్ఆర్ లాంటి నాయకులు సిద్ధాంతాలకు ఎక్కువ విలువనిచ్చే విధంగా ఉండటంతో ప్రతిపక్ష పార్టీలోని ఎమ్మెల్యేలైనా ఆయనను కలిసి తమ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరితే కొంతమేరకు సహకరించేవారే తప్ప పార్టీల ఫిరాయింపులను అంతగా ప్రోత్సహించేవారుకాదని పలువురు నాయకులు తెలుపుతుంటారు. ఇక అనంతర పరిస్థితులను పరిశీలిస్తే రాష్ట్ర విభజన జరిగిన అనంతరం ఏర్పడ్డ ప్రభుత్వాలు తెలంగాణలో బిఆర్ఎస్, ఆంధ్రాలోటిడిపిలు ఒకరిపైఒకరు ఆధిపత్యాన్ని ప్రదర్శించే రాజకీయక్రీడల్లోనే అధిక దృష్టి కేంద్రీకరించాయి. ఎమ్మెల్సీల కొనుగోలులో ఓటుకు నోటు కేసుఇందుకు ఉదాహరణ. అందుకు తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ టిడిపిని నామరూపాలులేకుండా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగి టిడిపి నుండి ఎన్నికైన ఎమ్మెల్యేలను మొత్తం గుండుగుత్తగా పార్టీ ఫారియంపులను ప్రోత్సహించి బిఆర్ఎస్‌లో చేర్చుకుంది.ఇందుకు టిడిపిలో గెలిచిన ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు ఇవ్వాల్సిన నిధులకు పూర్తిగా కోత విధించి, వారివారి వ్యాపారాల్లో లొసుగులపై ఫోకస్ చేసినట్లు అప్పట్లోవార్తలు చక్కర్లుకొట్టాయి.అలాగే అప్పట్లోప్రధాన ప్రతిపక్షంగా 19స్థానాలు గెలిచిన అసెంబ్లీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ టార్గెట్‌చేసేసి మెజార్టీ ఎమ్మెల్యేలను నయానో, భయానో లొంగదీసుకొని తమ పార్టీలో చేర్చుకుంది బిఆర్ఎస్. దీనితో కనీస ప్రతిపక్ష హోదా లేకుండా కాంగ్రెస్ గతపదేళ్లలో అధమస్థానానికి పడిపోయింది. ఆంధ్రాలోనూ పార్టీ ఫిరాయింపులు ఊపందుకున్నది. ఇదివరకు ప్రజాసేవ చేయాలనే దృఢసంకల్పంతో ఉన్నవారే రాజకీయాల్లోకి వచ్చేవారు. గతంలో ఆస్తులు కూడగట్టుకోవడం అటుంచితే ప్రజాసేవలో ఆస్తులు పోగొట్టుకున్నవారు కూడాఉన్నారు. అయితే రానురాను పరిస్థితుల్లో మార్పులువచ్చాయి. అధికార ప్రభుత్వాలు వ్యాపారులను వేధించడం మొదలైనప్పటి నుంచి ప్రభుత్వాల నుంచి తమ వ్యాపారాలను కాపాడుకునేందుకు వ్యాపార దిగ్గజాల కుటుంబం నుంచి ఒకరు రాజకీయాల్లో ఏదైనా పార్టీలోఉండాలనే తలంపు అధికమైంది.అలా రాజకీయ రంగప్రవేశం చేసి తమ వ్యాపారాలను కాపాడుకునే వ్యాపారవేత్తల విజయగాథలు,ఇతర వ్యాపారవేత్తలకు మార్గదర్శకంగా నిలవడంతో అధికార ప్రభుత్వాలకు కోటానుకోట్లను చందాలు ఇవ్వడంకంటే తామే ఒక ఎమ్మెల్యేనో,ఎంపినో అయిపోతేపోలా అనే ఆలోచన వ్యాపారవర్గాల్లో పెరిగిపోయాయి. వ్యాపారవేత్తలు రాజకీయాలోకి రావడం ఎప్పుడైతే అధికమైందో అప్పటి నుండి రాజకీయాల్లో వ్యాపార ధోరణి పెరిగిపోయింది. ఫిరాయింపులకు మరోకారణంరాజకీయాల్లో పెరిగిపోయిన బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు. ఎమ్మెల్యేల ఫోన్లు ట్యాపింగ్ చేసేసి వారి వ్యక్తిగత విషయాలపై లేదా వ్యాపార సంబంధాలపై, ఇతర విషయాలపై ఫోకస్ చేసి బ్లాక్ మెయిల్ చేసి పార్టీల ఫిరాయింపులకు దారి తీయడం లాంటి చర్యలు గత 10సంవత్సరాలలో అత్యధికంగా జరిగాయని ఆరోపణలున్నాయి. ఈ ఫిరాయింపులకు ఫుల్‌స్టాప్ పెట్టాలంటే ముందుమారాల్సింది పార్టీల అధినేతలు. ●



# కొత్త నేర చట్టాలపై విపక్షాలది అనవసర ఆరోపణే

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, జులై1:** కొత్త నేర,న్యాయ చట్టాలతో త్వరగా న్యాయం జరుగుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి అవి అమల్లోకి వచ్చిన తరుణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వాటిపై విపక్ష నేతలు అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన 77 సంవత్సరాల తర్వాత దేశానికి పూర్తిస్థాయి స్వదేశీ న్యాయవ్యవస్థ లభించిందని అమిత్ షా వెల్లడించారు. అందులోని నిబంధనలతో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు లబ్ధి పొందనున్నారని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా బ్రిటిష్ కాలం నాటి పలు సెక్షన్ల స్థానంలో కొత్త వాటిని తీసుకువచ్చామని తెలిపారు. మహిళలపై హింసకు సంబంధించిన నేరాలపై మాట్లాడుతూ బాధితురాలి ఇంటివద్దే ఆమె వాంగ్మూలం రికార్డు చేసేందుకు కొత్త చట్టాలు అనుమతిస్తాయని, ఆన్‌లైన్‌లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసుకునే వీలు ఉందని గుర్తుచేశారు. మూకదాడులకు సంబంధించి ఇంతకాలం ప్రత్యేక నిబంధన ఏదీలేదు. వీటిలో దానిని నిర్వచించాం. రాజద్రోహం అనే పదాన్ని తొలగించాం. అయితే దేశ సార్వభౌమత్వం, సమగ్ర తలకు భంగం కలిగించే చర్యలుశిక్షార్హమైనవి అని వెల్లడించారు. కొత్త చట్టాల కింద అర్ధరాత్రి 12.10 గంటలకు గ్వాలియర్‌లో తొలి కేసు నమోదైందని, అది ద్విచక్రవాహన దొంగతనానికి సంబంధించినదని హోంమంత్రి తెలిపారు. దీనికి ముందు ఢిల్లీలో వీధి వ్యాపారిపై తొలి కేసు నమోదైందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. తాజాగా దీనిపై మంత్రి స్పష్టత ఇచ్చారు. కొత్త న్యాయచట్టాలపై విపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. వాటిపై లోక్‌సభలో తొమ్మిదిన్నరగంటలు, రాజ్యసభలో ఆరుగంటలు చర్చించాం. నాలుగు సంవత్సరాల చర్చ తర్వాతే వాటిని తీసుకువచ్చాం. కొత్త చట్టాలతో త్వరగా న్యాయం జరుగుతుంది. నేర విచారణ నిర్దిష్ట సమయంలో పూర్తవుతుంది. వాటిపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. అలాగే తమ అభిప్రాయాలు చెప్పాలని ఎంపిలకు కూడా లేఖ రాశాం అన్నారు. గతంలో పోలీసుల హక్కులకు రక్షణ ఉందని, ఇప్పుడు ఫిర్యాదు చేసిన, బాధిత వ్యక్తి హక్కులకు కూడా రక్షణ లభిస్తుందని చెప్పారు. బ్రిటిష్ పాలన నాటి చట్టాలు శిక్షకు ప్రాధాన్యమిస్తే తాము న్యాయానికి పెద్ద పీట వేశామని మరోసారి గుర్తుచేశారు. మన దేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారతీయ శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి, భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో గతేడాది పార్లమెంట్ ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ అమల్లోకి వచ్చాయి.




# పార్లమెంటు ఆవరణలో ఇండియా కూటమి ఎంపిల నిరసన

**న్యూఢిల్లీ,జులై 1:** ప్రతిపక్షాల గొంతు నొక్కడమే లక్ష్యంగాచేసుకుని మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ప్రతిపక్ష పార్టీల ఎంపిలు ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను ఈప్రభుత్వం దుర్వినియోగంచేస్తోందని వారు మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలపై మోడీప్రభుత్వ వ్యవహార శైలికి నిరసనగా సోమవారం పార్లమెంటుప్రాంగణంలో ఇండియా కూటమికి చెందిన ఎంపిలు ఆందోళనకు దిగారు. ప్రతిపక్షాలను మాట్లాడకుండా చేయడం కోసం వారిపై కేంద్ర దర్యాప్తుసంస్థలను ప్రయోగించడం ఆపాలని ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేసారు. అయితే అవినీతిచేసిన వారు బిజెపిలో చేరితే వారికి అవినీతి చేసుకునేందుకు లైసెన్సు ఇస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈసందర్భంగా ప్లకార్డులు చేతబట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేసారు. ఈ ఆందోళనల్లో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీతోపాటు ఆమ్ ఆద్మీపార్టీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపిలు హాజరయ్యారు. ఈ ఏడాది మార్చి 21న ఢిల్లీ మద్యం కుంభకోణంకేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో ఢిల్లీ సీఎం ఆప్ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. అయితే ఇటీవల ఆయనకు ట్రయల్‌కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీనితో కేజ్రీవాల్ బెయిల్ రద్దుచేయాలంటూ ఢిల్లీ హైకోర్టును ఈడీ ఆశ్రయించింది. ఆయన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు స్టేవిదించింది. ఇంకోవైపు అరవింద్‌కేజ్రీవాల్‌ను సిబిఐ అరెస్టుచేసింది. జులై 12వ తేదీవరకూ కేజ్రీవాల్‌కు ఢిల్లీకోర్టుజ్యుడిషియల్ కస్టడీ విదించింది. మరోవైపు ఇదే కేసులో కేజ్రీవాల్‌ను సిబిఐ గతవారం అరెస్టుచేసిన సంగతి తెలిసిందే.

# 90 శాతం కాపీ పేస్ట్.. ఎంపిలను సస్పెండ్ చేసి తీసుకొచ్చారు

## కొత్త న్యాయ చట్టాలపై ప్రతిపక్షాలు



**న్యూఢిల్లీ, జులై 1:** గతేడాది పార్లమెంట్ ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ చట్టాలు అమల్లోకి వచ్చాయి. దీంతో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారత శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి, భారత సాక్షాధార చట్టం కనుమరుగు కానున్నాయి. ఫలితంగా భారత న్యాయవ్యవస్థలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని అధికార పక్షం చెబుతోంది. ప్రతిపక్షాలు మాత్రం కొత్త చట్టాలను బలవంతంగా అమల్లోకి తెచ్చారని ఆరోపిస్తున్నాయి. ఎన్నికల్లో రాజకీయంగా, నైతికంగా దెబ్బతిన్న ప్రధాని మోడీ, బిజెపి రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నట్లు నటిస్తున్నారు. అయితే నేటి నుంచి అమలవుతున్న మూడు నేర న్యాయ చట్టాలను 146 మంది ఎంపిలను బలవంతంగా సస్పెండ్ చేసి ఆమోదించారనేది అసలు వాస్తవం. కానీ, భారత పార్లమెంటరీ ఈ బుల్డోజర్ న్యాయం ఆధిపత్యాన్ని ఇండియా కూటమి ఆమోదించబోదు అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే అన్నారు. గత శీతాకాల సమావేశాలనుద్దేశించి ఖర్గే పై వ్యాఖ్యలు చేశారు. రెండు సభల్లో చాలామంది విపక్ష ఎంపిలను అప్పట్లో సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యానికి సంబంధించి విపక్షాలు చేపట్టిన నిరసన మధ్య అప్పటి సస్పెన్షన్‌లు కొనసాగాయి. ఆ సమయంలోనే కొత్త న్యాయచట్టాలు పార్లమెంట్ ఆమోదం పొందాయి. మరోవైపు కొత్త న్యాయచట్టాల్లో 90,00 శాతం పాత వాటి నుంచి కాపీ కొట్టారని సీనియర్ కాంగ్రెస నేత పిచిదంబరం తెలిపారు. ఇప్పటివరకు అమల్లో ఉన్న చట్టాల్లో కొన్ని సవరణలు చేస్తే సరిపోయేదని వ్యాఖ్యానించారు. కొన్ని అంశాల్లో మెరుగులు దిద్దినప్పటికీ వాటిని సవరణల రూపంలో తీసుకురావాల్సిందన్నారు. అయితే కొన్ని మార్పులు మాత్రం రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. కొన్ని విషయాల్లో స్థాయి సంఘాలు సైతం తమ అభ్యంతరాలు తెలియజేశాయని పేర్కొన్నారు. న్యాయ నిపుణులు, బార్ అసోసియేషన్లు, న్యాయమూర్తులు, న్యాయవాదులు పలు వేదికలపై కొత్త చట్టాల్లోని లోపాలను ఎత్తి చూపినట్లు చెప్పారు. వీటిని రాజ్యాంగబద్ధంగా అమలు చేసేందుకు దీర్ఘ కాలంలో ఇంకా చాలా మార్పులు చేయాల్సి రావొచ్చని తెలిపారు. కొత్త చట్టాలను తృణ మూల్ కాంగ్రెస్ ఎంపి డెరెక్ ఒబ్రియన్ రాజ్యాంగ విరుద్ధమైన, క్రూరమైనవిగా అభివర్ణించారు. ఇండియా కూటమి నుంచి కొంతమంది వీటిపై పార్లమెంట్ కమిటీ ఏర్పాటుకు డిమాండ్ చేశామన్నారు. చట్టాలపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ సవివరమైన లేఖను కూడా అందించినట్లు వెల్లడించారు. మరోవైపు వీటిని తేవడంలో కీలకపాత్ర పోషించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నాటి చట్టాలు శిక్షకు ప్రాధాన్యమిస్తే, తాము న్యాయానికి పెద్ద పీట వేశామని చెప్పారు. భారతీయుల కోసం భారతీయులు ఈ చట్టాలను రూపొందించారన్నారు. దీంతో ఇక వలసపాలన నాటి నేర న్యాయచట్టాలు శాశ్వతంగా కనుమరుగు కానున్నాయని తెలిపారు. కొత్త చట్టాల ఆత్మ, శరీరం, స్ఫూర్తి అంతా భారతీయమేనని పేర్కొన్నారు.

# సామాజిక ఉద్యమకారిణి మేధాపాట్కర్‌కు ఐదేళ్ల జైలు, రూ.10 లక్షల జరిమానా



**న్యూఢిల్లీ,జులై1:** హక్కుల కార్యకర్త ఉద్యమ నాయకురాలు మేధా పాట్కర్‌కు పాతికేళ్లనాటి క్రిమినల్ పరువునష్టం కేసుకు సంబంధించి ఐదు నెలల సాధారణ జైలు శిక్ష చెపుతూ ఢిల్లీలోని సాకేత్‌కోర్టు న్యాయమూర్తి తీర్పుచెప్పారు. ప్రస్తుత ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనా మేధా పాట్కర్ తన పరువుకు భంగం కలిగించారని పేర్కొంటూ ఆమెపై క్రిమినల్ పరువునష్టంకేసు దాఖలుచేసారు. తనప్రతిష్టను ప్రజల్లో కించపరిచే విధంగా ఆమె వ్యవహరించారని పేర్కొంటూ ఈ కేసు దాఖలయింది. దిగువకోర్టు ఐదేళ్ల జైలుతోపాటు లెఫ్టినెంట్ గవర్నర్‌కు రూ.10 లక్షలు పరిహారంగా కూడా చెల్లించాలని, ఆయన ప్రతిష్టకుభంగం కలిగించినందుకు ఈ జరిమానా చెల్లించాలని అన్నారు. అయితే ఆమె అప్పీలు చేసుకునేందుకు వీలుగా కోర్టు సిఆర్‌పిసి 389(3) ప్రకారం ఆమెకు విధించిన శిక్షను ఆగస్టు ఒకటవ తేదీ వరకూ సస్పెన్షన్‌లో ఉంచింది. ఢిల్లీలోని సాకేత్ మెట్రోపాలిటన్ కోర్టు మేజిస్ట్రేట్ రాఘవ్‌శర్మ ఈ ఏడాది మేనెలలోనే శిక్షార్హురాలిగా పేర్కొంటూ తీర్పును రిజర్వు చేసారు. 2000వ సంవత్సరంనుంచి సక్సేనాతో మేధాపాట్కర్ ఈకేసును ఎదుర్కొంటున్నారు. తనపైనా, నర్మదా బచావో ఆందోళన్‌కు వ్యతిరేకంగా సక్సేనా వాణిజ్య ప్రకటనలు ఇవ్వడంపై ఆమె కేసుదాఖలుచేసారు. అప్పటికి సక్సేనా అహ్మదాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న నేషనల్ కౌన్సిల్ ఫర్ సివిల్ లిబర్టీస్‌కు చీఫ్ గా వ్యవహరిస్తున్నారు. దీనిపై సక్సేనా కూడా రెండుకేసులు దాఖలుచేసారు. తనపై ఒక టివిచానల్ చర్చలో తన పరువుకు భంగం కలిగించే వ్యాఖ్యలుచేసారని ఆరోపించారు. కేసు విచారణలో భాగంగా మేజిస్ట్రేట్ తన తీర్పులు మేధాపాట్కర్ సక్సేనాపై చేసిన వ్యాఖ్యలు ఆయన పరువుకు భంగం కలిగించేవే కాకుండా ప్రజల్లో ఆయనపట్ల వ్యతిరేకభావం పెంపొందించేవిగా ఉన్నాయన్న వాదనతో ఏకీభవించారు.

# ధన్‌ఖడ్, ఖర్గే సంభాషణ.. సభలో నవ్వులే నవ్వులు!






**న్యూఢిల్లీ, జులై1:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు కొనసాగుతున్నాయి. అధికార, విపక్ష నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగడం సాధారణంగా చూస్తుంటాం. ఈ క్రమంలో రాజ్యసభలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేల మధ్య వాడివేడి సంభాషణ జరిగిన రెండు రోజులకే వారి మధ్య చోటుచేసుకున్న సరదా సంభాషణతో సభలో నవ్వులు విరిసాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రసంగించేందుకు విపక్ష నేత మల్లిఖార్జునఖర్గే లేచి నిలబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు మోకాళ్ల నొప్పుల కారణంగా ఎక్కువ సేపు నిలబడి ఉండలేకపోతున్నానని ఛైర్మన్ అనుమతిస్తే కూర్చొని మాట్లాడతానని విజప్తి చేశారు. దీనిపై ధన్‌ఖడ్ స్పందిస్తూ సభలో ప్రసంగించేటప్పుడు మీరు సౌకర్యవంతంగా ఉండేలా చూసుకోండి. ఒకవేళ ఇబ్బందిగా ఉంటే మీరు కూర్చున్న చోట నుంచే మాట్లాడవచ్చు. ఆ నిర్ణయం మీదే అని బదులిచ్చారు. కూర్చొని చేసే ప్రసంగం, నిలబడి మాట్లాడి చేసేంత ఉద్రేకంగా ఉండదని ఖర్గే నవ్వుతు చెప్పారు. విపక్ష నేత మాటలతో ఛైర్మన్ కూడా ఏకీభవించడంతో ఇద్దరూ నవ్వులు చిందించారు. ఈ విషయంలో నేను మీకు సాయం చేస్తాను అని ఛైర్మన్ ధన్‌ఖడ్ అన్నారు. ఛైర్మన్ కూడా కొన్ని సందర్భాల్లో తమకు సాయం చేశారని దాన్ని తాము ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటామని ఖర్గే పేర్కొనడంతో సభ మొత్తం నవ్వులతో నిండిపోయింది. తమ నవ్వులతో సభ్యులు నన్ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. వారికి ఛైర్మన్ కూడా తోడయ్యారు అని ఖర్గే మళ్లీ వ్యాఖ్యానించారు. తాను కూడా ఒక్కోసారి అలాగే మాట్లాడతానంటూ ధన్‌ఖడ్ చమత్కరించారు. ఇలా ధన్‌ఖడ్, ఖర్గేల మధ్య కొనసాగిన సంభాషణలతో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ కూడా చిరునవ్వులు చిందించారు. ఆర్‌ఎస్ఎస్ సిద్ధాంతంపై ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో ఒక్కసారిగా సభలో వాతావరణం వేడెక్కింది. ఆర్‌ఎస్ఎస్ సిద్ధాంతం దేశానికి ప్రమాదకరమని ఆరోపించారు. యూనివర్సిటీలు, ఎన్‌సిఇఆర్‌టీతోపాటు ఇతర విద్యా సంస్థల్లో వైస్ ఛాన్సలర్లు, ప్రొఫెసర్ల నియామకాలపై ఆర్‌ఎస్ఎస్ ప్రమేయం ఉంటోందన్నారు. ఖర్గే వ్యాఖ్యలపై ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ మండిపడ్డారు. ఈ సంస్థ దేశాభివృద్ధికి కృషి చేస్తోంది. దేశ ప్రగతి కోసం శ్రమిస్తున్న ఎంతో మంది గొప్పవారు దీనిలో ఉన్నారు. అలాంటివారు ఆర్‌ఎస్ఎస్‌లో భాగమవడం నేరమా? అని ప్రశ్నించారు.

# ఇప్పటికీ ప్రజల వద్దే 7581 కోట్ల రెండువేల రూపాయల కరెన్సీనోట్లు

## రిజర్వుబ్యాంకు తాజా నివేదిక వెల్లడి



**ముంబయి,జులై1:** రెండువేలరూపాయల కరెన్సీ నోట్ల చెలామణీని ఉపసంహరించిన తర్వాత 97.87శాతం నోట్లు తిరిగి వచ్చేసాయని, కేవలం 7581 కోట్లు మాత్రమే ఇంకా ప్రజలవద్ద ఉన్నట్లు రిజర్వుబ్యాంకు వెల్లడించింది. 2023 మే 19వ తేదీ ఆర్బీఐ రెండువేల రూపాయల కరెన్సీ నోట్లను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లుప్రకటించిన సంగతి తెలిసిందే. మొత్తం 3.56 లక్షలకోట్ల నోట్లు చెలామణిలో ఉన్నాయి. ఆనాటినుంచి ఈ ఏడాది జూన్ 28వ తేదీవరకూ చూస్తే 7581 కోట్లు మాత్రమే ఇప్పటికీ ప్రజలవద్ద ఉన్నట్లు బ్యాంకుప్రకటించింది. దీన్నిబట్టిచూస్తే 97.87శాతం నోట్లు చెలామణినుంచి వెనక్కి వచ్చేసాయని ఆర్బీఐ ప్రకటన విడుదలచేసింది. 2023 అక్టోబరు ఏడో తేదీవరకూ అన్ని వాణిజ్య బ్యాంకుల శాఖల్లోను వీటిని ఉపసంహరించుకునేందుకు అవకాశం కల్పించింది. అలాగే రిజర్వుబ్యాంకు 19 ప్రాంతీయ కార్యాలయాల వద్ద కూడా ఈ ఉపసంహరణ సౌకర్యం ఏర్పాటుచేసింది. అన్ని రిజర్వుబ్యాంకు కార్యాలయాల్లో కూడా రెండువేల రూపాయల కరెన్సీనోట్లను జమచేసుకునేందుకు అనుమతించారు. అలాగే పోస్టాఫీసుల ద్వారా కూడా రెండువేల రూపాయల నోట్లను ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాలకు పంపిస్తూ తమ ఖాతాల్లో జమచేయాలని కోరుకుంటున్నారు. దేశంలో అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీఘర్, గువాహతి, హైదరాబాద్, జైపూర్, జమ్ము, కాన్పూర్, కోల్‌కత్తా, లక్నో, ముంబయి, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురం నగరాల్లో రిజర్వు బ్యాంకు ప్రాంతీయ కార్యాలయాలున్నాయి. రెండువేల రూపాయల కరెన్సీ నోట్లను 2016 నవంబరులో రిజర్వుబ్యాంకు చెలామణిలోకి తెచ్చింది. వెయ్యిరూపాయల నోట్లు, 500 రూపాయల నోట్ల స్థానంలో వీటిని అమలుకు తెచ్చిన సంగతి తెలిసిందే.

# ఇయు అధ్యక్షస్థానంలోకి హంగేరీ..!

## రష్యాతో అంటకాగడంపై ఇయులో ఆందోళన



**బుడాపెస్ట్,జులై 1:** రొటేషన్ పద్దతిలో కొనసాగుతున్న ఐరోపాకూటమి అధ్యక్ష స్థానం ఈసారి హంగేరి చేపడుతోంది. రష్యాకు స్నేహపూర్వకంగా ఉండే హంగేరీ ఈసారి యూరోపియన్ యూనియన్ (ఈయూ) సారథ్యం చేపడుతుండటంపై కూటమి దేశాల్లో ఆందోళన వ్యక్తం అవోతంది. నేషనలిస్టు ప్రధాని వక్టిర్ ఓర్బాన్ 2010నుంచి నేటివరకూ ఈ మధ్య ఐరోపా దేశానికి ప్రధానిగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. సరళీకృత ప్రజాస్వామ్యం నుంచి కఠిన తరహా ప్రజాస్వామ్యవ్యవస్థవైపు తన పాలన సాగించారన్న భావన కూటమి దేశాల్లో ఉంది. అంతేకాకుండా మానవహక్కుల హననం, శాంతిభద్రతలపరంగా తరచూ బ్రస్సెల్స్‌తో వివాదాలు కొనితెచ్చుకుంటున్నారు. ఉక్రెయిన్‌పై దండయాత్ర కొనసాగుతున్న వేళ ఐరోపా కూటమిలో రష్యాతో స్నేహంచేస్తున్న ఏకైక దేశంగా హంగరీ నిలిచింది. గత ఏడాది యూరోపియన్ పార్లమెంటు హంగెరీదేశం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిస్తోందని ఒక తీరాన్మనంకూడాచేసింది. ఇలాంటిపరిణామాల నేపథ్యంలో ఆరునెలలపాటు యూరోపియన్ కూటమికి ఎలా అధ్యక్ష స్థానంతీసుకుంటుందన్న ప్రశ్నలు వస్తున్నాయి. 27 దేశాల కూటమికి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించేందుకు తాము సిద్ధమేనని వెంటనే విధుల్లోకి వస్తామనిహంగేరి చెపుతోంది. అన్ని సభ్యదేశాలతోను మంచి సబంధాలు కొనసాగిస్తామని హంగేరియన్ యూరోపియన్‌యూనియన్ వ్యవహారాల మంత్రి జానోస్ బోకా చెప్పారు. జూన్ మధ్యస్తంలోనే ఆయన ఈయూ అధ్యక్ష బాధ్యతల్లో నిర్వర్తించే ప్రణాళికలను విడుదలచేసారు. ఈసారి హంగేరి తన అధ్యక్ష హోదాలో ఐరోపాను మరోసారి గొప్ప కూటమిగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని ఇదే మా నినాదం అని ప్రకటించింది. 2011లో హంగేరి ఈయూ అధ్యక్షస్థానంలో కొనసాగింది. ఈయూ అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు వీలుగా హంగేరి ప్రధాని ఓర్బాన్ కీలకయూరోపియన్ దేశాలన్నింటిలోను గత వారంలోనే పర్యటించారు. అక్రమ వలసలు అరికట్టడం, పాశ్చాత్య బాల్కన్స్ దేశాలపరంగా మరో అడుగు ముందుకువెళ్లి ఈయూ సభ్యత్వం కల్పించడం వంటి కీలక అంశాలున్నాయి. ఇందుకు సం బంధించి ఈయూ అధ్యక్ష స్థానంలో ఏడు ప్రాధాన్యతలను సిద్ధంచేసుకున్నట్లు ఓర్బాన్ తెలిపారు. ప్రభుత్వకొనుగోళ్లు, శరణార్థులుగా వచ్చి ఆశ్రయం తీసుకునే వారిపట్ల అనుసరించే విధానం, ఎల్జీబిటిక్యూ హక్కులు వంటి వాటి ఈయూ స్తంభింపచేసిన నిధులను విడుదల చేయాలన్న ప్రధాన లక్ష్యంతోకూడా హంగేరీ ఉంది.

# చోప్రా సంఘటనపై నివేదిక కోరిన బెంగాల్ గవర్నర్

## జంటను రోడ్డుపై కొట్టిన జెసిబి తాజిముల్ అరెస్ట్



**కోల్‌కత్తా,జులై 1:** బెంగాల్‌లోని ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని చోప్రాలో బహిరంగంగానే ఎమ్మెల్యే అనుచరుడు ఒకజంటపై చేసిన దారుణ దాడిపై నివేదిక ఇవ్వాలని గవర్నర్ సివి ఆనందబోస్ మమతా బెనర్జీని కోరారు. ఈ సంఘటన వైరల్ విడియోలుచేసి ఎంతో షాక్ అయ్యానని, ఇది అత్యంత దారుణమైన సంఘటన అని పేర్కొంటూ తక్షణమే ఇందుకు సంబంధించి సమగ్ర నివేదిక అందచేయాలని ఆదేశాలు జారీచేసారు. ఆదివారం జరిగిన ఈ సంఘటనపై పోలీసులు కేసునమోదుచేసి ఎమ్మెల్యే అనుచరుడుగా భావిస్తున్న తాజ్‌ముల్‌ను అరెస్టుచేసారు. ఆతడిని స్థానిక టిఎంసి నేత అని జెసిబి అని కూడా పిలుస్తారన్నారు. ఈ జంట అక్రమ సంబంధం నెరపుతున్నట్లు వివాదం రేగడంతో వెంటే కంగారూ కోర్టు నిర్వహించి ఇద్దరినీ కర్రతో చితకబాదిన సంగతి తెలిసిందే. ఆదివారమే పోలీసులు ఆతడిని అరెస్టుచేసినట్లు ప్రకటించారు. ఆతడు తనంత తాను ఆప్రాంతంలో డాన్‌గా చెప్పుకుంటుంటాడని, అయితే టిఎంసి నాయకులు మాత్రం తాజిముల్‌కు పార్టీలో ఎలాంటి పదవిలేదని చెపుతున్నారు. విడియో ఆధారంగానే పోలీసులు కేసునమోఎదుచేసారు. ఉత్తరదినాజ్‌పూర్ జిల్లాలోనే దిఘల్‌గాంవ్ గ్రామానికి చెందిన తాజిముల్ ఇలా వీధిపంచాయితీలు నిర్వహిస్తూ ఫామ్‌లోకి వచ్చినట్లు తెలుస్తోంది. తనకు చెందినఅన్ని ప్రాంతాల్లోను ఇలాగే కంగారూ కోర్టులు నిర్వహించి వివాదాలు పరిష్కరిస్తుంటాడని, స్థిరాస్థి లావాదేవీలనుంచి సహజీవనం కేసుల వరకూ అన్నీ ఆయనే పరిష్కరిస్తుంటాడని, భౌతికంగా దాడులుచేయడంతో పాటు ఆతడు జరిమానాలు కూడా విధిస్తుంటాడని స్థానిక నాయకులు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యేకు సన్నిహితుడని ఆతడిని జెసిబి అని కూడా పిలుస్తారన్నారు. ప్రతిపక్షం లేకుండా చేసుకున్నాడని అందుకే ఆతడిని ప్రత్యర్థులందరినీ పతనంచేసిన నేతగా జెసిబి అని పిలుస్తారన్నారు. ఈ సంఘటనలో బాధితులు, వారి కుటుంబాలుకూడా ఫిర్యాదులుచేసేందుకు భయపడుతున్నట్లు తేలింది. మొత్తం లఖిపూర్ పంచాయితీ ప్రాంతం ఆతడు, ఆతని టీమ్ కంట్రోల్‌లో ఉంటుందని, ఆప్రాంతాన్ని ఏలుతున్నాడని, ఎమ్మెల్యే మద్దతు ఉన్నందున ఎవ్వరూ ఏమీ చెప్పలేకపోతున్నారని సిపిఎంజిల్లా అధ్యక్షుడు అనారుల్ హక్ అన్నారు. చోప్రా టిఎంసి ఎమ్మెల్యే హమిదుల్ ఇస్లామ్ మాట్లాడుతూ పోలీసులు చర్యలు తీసుకున్నారని, ఈసంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అలాగే బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా కూడా ఈసంఘటనను తీవ్రంగా ఖండించారు. నడిరోడ్డుపై బహిరంగంగా ఒక జంటను ఇలా కొట్టడం దారుణమన్నారు.



# యుద్ధం చేస్తామంటే విడుదల చేస్తాం

## ఖైదీలకు ఉక్రెయిన్ అవకాశం

**కీవ్, జులై 1:** దాదాపు రెండున్నరేళ్లుగా రష్యాతో పోరాడుతున్న ఉక్రెయిన్.. యుద్ధ భూమిలో తీవ్రమైన సిబ్బంది కొరతను ఎదుర్కొంటోంది. సైన్యాన్ని పటిష్టం చేసేందుకు ముమ్మరంగా నియామకాలు చేపడుతోంది. ఈ క్రమంలోనే తొలిసారిగా జైలులోని ఖైదీలను కూడా సైన్యంలోకి తీసుకొనేందుకు సిద్ధమైంది. ఇందుకోసం వారికి ప్రత్యేకంగా ఇంటర్వ్యూలు చేస్తోంది. మాస్కోకు వ్యతిరేకంగా యుద్ధంలో చేరుతామనే వారిపై కేసులో కొట్టేసి జైలు నుంచి విడుదల చేస్తామని ఉక్రెయిన్ ఆర్మీ ఖైదీలకు ఆఫర్ ఇచ్చింది. 'ఈ నిర్బంధ జీవితానికి ముగింపు పలకండి. కొత్త జీవితాన్ని ప్రారంభించండి. ఇందుకోసం మీరు చేయాల్సింది ఒకటే..! మీ మాతృభూమిని కాపాడుకునేందుకు ఫ్రంట్‌లైన్‌లో పోరాడాలి' అని ఆర్మీ రిక్రూటర్లు ఖైదీల్లో ప్రేరణ నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఖైదీలను విడుదల చేసి వారిని సైన్యంలో తీసుకునేందుకు ఉక్రెయిన్ గత నెల పార్లమెంట్‌లో ప్రత్యేక బిల్లును ఆమోదించింది. ఇప్పటికే 3000 మంది ఖైదీలను పైలట్ ప్రోగ్రామ్ కింద మిలిటరీ యూనిట్లలోకి తీసుకోగా ఇప్పుడు మరో 27 వేల మంది కోసం కొత్త రిక్రూట్‌మెంట్ ప్రోగ్రామ్‌ను చేపట్టింది. ఖైదీలకు పడిన శిక్షను సమీక్షించి.. వారి ఆరోగ్య స్థితిగతులను పరిశీలించిన తర్వాతే వారిని ఇంటర్వ్యూ చేస్తోంది. అత్యాచారం, హత్య వంటి కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న వారిని అనర్హులుగా ప్రకటించింది. ఇంటర్వ్యూలో ఎంపికైన వారికి ఆర్మీ క్యాంపుల్లో సాధారణ శిక్షణ ఇవ్వనుంది. ఆయుధాలను ఎలాపట్టుకోవాలి, యుద్ధ పరికరాలను ఎలా ఉపయోగించాలి అన్నది నేర్పించిన తర్వాత యుద్ధ విధుల్లోకి పంపించనుంది. ఈ ప్రోగ్రామ్‌కు ఖైదీల నుంచి మంచి స్పందన వస్తోంది. రష్యాతో యుద్ధం కారణంగా ఉక్రెయిన్ సైన్యంలో ప్రాణనష్టం భారీగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఎంతమంది సిబ్బందిమరణించారనే విషయాన్ని కీవ్ అధికారికంగా ప్రకటించినప్పటికీ సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని ఫ్రంట్‌లైన్ కమాండర్లు చెబుతున్నారు.

# పారిస్‌లో నడిరోడ్డుపై కూలిన విమానం..ముగ్గురు మృతి



**పారిస్, జులై 1:** ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఓ చిన్న విమానం నడిరోడ్డుపై కూలిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయ పడ్డారు. పారిస్‌కు తూర్పున నోఇయసిల్‌లో గల ఎ4 మోటర్ వేపై విమానం కూలిపోయినట్లు స్థానిక మీడియా తెలిపింది. తక్కువ ఎత్తులో ఎగురుతున్న ఈ తేలికపాటి విమానం విద్యుత్ వైర్లను తాకడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు పేర్కొంది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడినట్లు వెల్లడించింది. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపింది. గాయాల పాలైన వారిని ఎయిర్ అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ఈప్రమాదంలో ఏ4 మోటార్‌వే ఇరువైపులా భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# కాళ్లు కడిగి స్వీట్లు పంచి పెన్షన్ ఇచ్చిన మంత్రి



- పాలకొల్లు నియోజకవర్గంలో పండగే పండగ
- స్కూటర్పై ప్రతి ఇంటికి వెళ్లిన మంత్రి రామానాయుడు

ప్రభాతవార్త... పాలకొల్లు : ఎన్.టి.ఆర్.భరోసా పింఛన్ల ప్రతి ఇంటి గడపకు వెళ్ళి లబ్ధిదారులకు స్వయంగా మంత్రి మోటారు సైకిల్ మీద వైపు చేస్తూ సొమ్మును పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా మంత్రి నిమ్మల రామానాయుడు ప్రారంభించారు.పశ్చిమ గోదావరి జిల్లాలో 2,32,885 మంది పింఛన్ ధారులకు అదనంగా ఒకేసారి పెంచిన, మూడు నెలల ఏరియర్స్ కలిపి మొత్తం రూ.97.69 కోట్లు ఒకే రోజు ఇంటింటికీ పంపిణీ చేయుట చారిత్రాత్మకమని అన్నారు.పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఒక గొప్ప పండుగ వాతావరణంలో విజయ వంతంగా జరుగుతుంది. విడతల వారీగా కాకుండా, ఒకే సారి పెంచి,ఏరియర్స్ ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికే దక్కుతున్నారు. పింఛన్ల దారుల కాళ్లు కడిగి,యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని స్వీట్ బాక్స్ అందజేసి, స్వీటును తినిపించి పింఛను సొమ్ము అందజేయుట క్రొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. సోమవారం పాలకొల్లు నియోజక వర్గం యలమంచిలి మండలం అడవి పాలెం కొంతేరు, కాజ (వెస్ట్), పాలకొల్లు మండలం పెదమామిడి పల్లి, దిగమర్రు,



7వ పేజీలో

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# పక్షం రోజుల్లో హామీలు నెరవేర్చిన ముఖ్యమంత్రి

- 4,448 కోట్లు పంపిణీ
- త్వరలో 183 అన్నా క్యాంటీన్లో ప్రారంభం
- నూజివీడు అభివృద్ధి నా లక్ష్యం
- మంత్రి పార్థసారథి





ప్రభాతవార్త.. నూజివీడు అగిరిపల్లి : రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీని 15 రోజులలో నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికే దక్కుతుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. అగిరిపల్లి లో సోమవారం ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి పార్థసారథి స్వయంగా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని, పేదల సంక్షేమానికి ఎన్నికలలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం 2 వేల రూపాయల పెన్షన్ 3 వేల రూపాయలకు పెంచేందుకు 5 సంవత్సరాలు సమయం తీసుకుందని, కానీ తమ ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను 15 రోజులలోనే 3 వేల రూపాయల నుండి 4 వేల రూపాయలకు పెంచిందన్నారు. రాష్ట్రంలోని 65 లక్షల 18 వేల మంది లబ్ధిదారులకు 4408 కోట్ల రూపాయలను ఎన్టీఆర్ భరోసా పెన్షన్లుగా అందిస్తున్నామన్నారు. ప్రజలను కలవరపాటుకు గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని, యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు పెంపొందింపచేస్తున్నామని. రాష్ట్రంలో 183 అన్నా కాంటీన్లను ఆగష్టు, 16వ తేదీన ప్రారంభిస్తామన్నారు. అగిరిపల్లి మండలంలో 9855 మంది పెన్షన్ లబ్ధిదారులకు 6.65 కోట్ల రూపాయలను అందిస్తున్నామన్నారు. వికలాంగులు ప్రతిభావంతులకు 3 వేల నుండి 6 వేల రూపాయలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి 5 వేల నుండి 10 వేల రూపాయలకు, పక్షవాతం వంటి వ్యాధులతో బాధపడుతూ మంచం మీద నుండి లేవలేని పరిస్థితిలో ఉన్నవారికి 5 వేల నుండి 15 వేల రూపాయలకు పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. ఇకనుండి ప్రతి నెల 1వ తేదీనే పెన్షన్ లబ్ధిదారులకు వారి ఇంటివద్దే పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. పెన్షన్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునే వారిలో అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి పెన్షన్ మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో నూజివీడు ఇంచార్జ్ ఆర్డీఓ ఎం. ముక్కంటి, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో నూజివీడు పట్టణంలో అభివృద్ధికి ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తానని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. స్థానిక గాంధీనగర్ లో సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి పార్థసారథి స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం ప్రజలకు పాలన అందిస్తుందన్నారు. గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో ఆర్థిక, పరిపాలన, ప్రాంతాల విధ్వంసం జరిగిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర సమస్యలతో అగమ్యగోచర పరిస్థితిలో ఉందని అటువంటి రాష్ట్రాన్ని గాడిలో పెట్టి అభివృద్ధి బాటలో నడపగలిగేది ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనన్నారు. ఆ నమ్మకంతోనే ప్రజలు తమను ఆదరించారన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన నష్టంపై ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే మొదటి 5 ప్రాధాన్యత హామీలపై ముఖ్యమంత్రి సంతకం చేసారన్నారు. గతంలో 200 రూపాయల ఉన్న పెన్షన్ ను వెయ్యి రూపాయలకు పెంచామని, అనంతరం 2 వేల రూపాయలకు చేశామన్నారు. గత ప్రభుత్వం పెన్షన్ ను 2 వేల రూపాయల నుండి 3 వేల రూపాయల చేసేందుకు 5 సంవత్సరాల సమయం తీసుకుందని, తమ ప్రభుత్వం 3 వేల రూపాయల పెన్షన్ ను 15 రోజులలో 4 వేల రూపాయలకు పెంచి, గత 3 నెలల బకాయిలతో సహా 7 వేల రూపాయలను పెన్షన్ లబ్ధిదారులకు అందించామన్నారు. అదేవిధంగా ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామన్నారు. గత పాలనలో జరిగిన విధ్వంసం చూసిన ప్రజలలో నైరాశ్యం పోగొట్టి, వారికి భవిష్యత్తు పట్ల భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుస్తామన్నారు. రాష్ట్రంలో 203 అన్నా కాంటీన్లు ఉన్నాయని, వాటిలో 183 కాంటీన్లకు స్వంత భవనాలు ఉన్నాయని, వాటిని ఆగష్టు 16వ తేదీ నాటికి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన భోజనం అందించేలా కాంట్రాక్టర్ ఏర్పాటుకు టెండర్లు పిలిచామన్నారు. నూజివీడు పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటుచేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి పార్థసారథి చెప్పారు. నూజివీడు లో డ్రైనేజ్, రోడ్ల నిర్మాణాన్ని దశల వారీగా చేపడతామన్నారు. త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి 11 కోట్ల రూపాయలతో, పైపు లైన్ల మరమత్తులు, కొత్త లైన్ల ఏర్పాటు వంటి పనులు చేపడుతున్నామన్నారు. పారిశుధ్యం మెరుగునకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రతీ రోజు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. త్రాగునీటికి ఎటువంటి సమస్య లేకుండా అందించాలన్నారు. త్రాగునీరు సరఫరా, పారిశుధ్యం పనులలో మునిసిపల్ సిబ్బంది ఎటువంటి అలసత్వం వహించవద్దని, ప్రతీరోజు వార్డులలో తిరిగి పనిచేయాలన్నారు. విద్యుత్ పట్ల నిర్లక్ష్యం వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నూజివీడు పట్టణానికి రింగ్ రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు. పట్టణంలోని ఇండోర్ స్టేడియం పునర్నిర్మాణం చేసి వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. టిడ్కో గృహాలను లబ్ధిదారులకు త్వరలో అందిస్తామన్నారు. కార్యక్రమంలో నూజివీడు ఇంచార్జి ఆర్డీఓ ఎం. ముక్కంటి, ఇంచార్జ్ మున్సిపల్ కమీషనర్ లక్ష్మీనారాయణ, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## సామాజిక భద్రత కోసమే పెన్షన్ పంపిణీ :కలెక్టర్ నాగరాణి



భీమవరం జులై 1(ప్రభాతవార్త) :పరిశుభ్రతతోనే డయేరియాను అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి అన్నారు.సోమవారం భీమవరం అంబేద్కర్ సెంటర్ నుండి స్టాప్ డయేరియా అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ సి నాగరాణి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అతిసార వ్యాధిని అదుపుచేసేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అతిసార వ్యాధిని అరికట్టేందుకు నేటి నుంచి ఆగస్టు 31 వరకు స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవగాహన ద్వారానే ఈ వ్యాధిని అరికట్టవచ్చునని, జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రతిరోజు పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలను సందర్శించి, పిల్లల ఆరోగ్యంపై ఆరా తీయాలని, అవసరమైనవారికి ఓఆర్ఎస్, జింకు మాత్రలను పంపిణీ చేయడంతోపాటు, వారికి పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడా త్రాగునీరు కలుషితం అవ్వకుండా చూడాలని, రక్షిత నీటిని సరఫరా చేయాలన్నారు.



మొగల్తూరులో దివ్యాంగురాలికి పెన్షన్ అందించిన ఎమ్మెల్యే నాయకర్, పొత్తూరి రామరాజు. ప్రభాతవార్త



నరసాపురంలో పెన్షన్ పంపిణీ చేసిన నాయకర్ రామరాజు మేకల సతీష్ చైర్ పర్సన్ వెంకటరమణ తదితరులు. ప్రభాతవార్త

## వేలేరుపాడు మండలంలో పెన్షన్ పండుగ

వేలేరుపాడు, జులై 1 ప్రభాత వార్త : వేలేరుపాడు మండలం రుద్రంకోట గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో భాగంగా ఎంపీటీసీ శ్రీహరి, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్, సచివాలయం ఉద్యోగస్తుల చేతుల మీదుగా లబ్ధి దారులకు పెన్షన్ పంపిణీ చేసారు. లబ్ధి దారులు ముందుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ తెదేపా, జనసేన, బిజెపి కూటమి భారీగా సీట్లు గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని రాష్ట్రంలో సుపరిపాలన ప్రారంభం అయిందని, చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు, 3 వేలు నుండి 4 వేలకు వికలాంగ ప్రతిభావంతులకు 3 వేలు నుండి 6 వేలకు పెంచటం జరిగిందని ఏప్రియల్, మే, జూన్ నెలలు నెలకు వెయ్యి కలిపి 7 వేలు రూపాయలు, దివ్యాంగులకు 6 వేలు రూపాయలు ఇవ్వటం జరిగిందని, దేశ చరిత్రలో ఇలాంటి పంపిణీ ఎప్పుడు జరగలేదని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇస్తామని, ఆర్ %ఆర్ ప్యాకేజీ విషయంలో కూడా చంద్రబాబు గారితో పోలవరం ప్రాజెక్టు వద్ద వివరించామని అందరికి న్యాయం చేస్తామని దళారులను నమ్మి మోసపోవద్దని గత వైసిపి ప్రభుత్వంలో మోసపోయిన వారు ఉంటే వివరాలు మాకు అందజేస్తే న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో



ఐటీడిపి ఏలూరు పార్లమెంట్ అధ్యక్షులు శావిలి సుభాష్ చంద్రబోస్, గ్రామ పార్టీ అధ్యక్షులు కొరాది రామారావు, మండల అధికార ప్రతినిధి అమరవరపు వెంకన్న, బిజెపి మండల అధ్యక్షులు మలకపల్లి సరోజినీరావు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి కొవ్వాల క్రాంతి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సారె బాబ్జీ, కొమర్రాజు సత్యనారాయణ కూటమి పార్టీల నాయకులు బొల్లిన బాబ్జీ, కొత్తపల్లి బాబులు, కొరాది సత్యనారాయణ, మద్దినశేట్టి వెంకన్నబాబు, కొమ్మెరపాటి యువరాజు, నారాయణ, ముదిగొండ రామకృష్ణ కోవ్వాల నరేష్, మోడెగు రాంబాబు, కోటమర్తి జంపన్న, గాదపాటి మురలి, సబ్బాల రాజేష్, బచ్చలకూర శేషయ్య, వెంకట్రావు, మక్కిన రామారావు, బొర్రా రాంబాబు, ఎండి తాహిర్, యాతం సుబ్బారావు గార్లు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు

కాళ్ల, జులై 1, (ప్రభాతవార్త): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాన్య కార్యకర్తల పెన్షన్ అందజేయడం అభినందనీయమని ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణంరాజు అన్నారు. మండల కేంద్రమైన కాళ్లలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు. సంక్షేమం అభివృద్ధి కలిసి పాలనలో ప్రజలు ఎంతో అభివృద్ధి చెందుతారన్నారు. కార్యక్రమంలో మండల స్థాయి, గ్రామస్థాయి తెలుగుదేశం,జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలోనూ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పెన్షన్లను అందజేశారు.



## నూతన చట్టాలపై అవగాహన సదస్సు

కైకలూరు జులై 1 (ప్రభాతవార్త) :ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి , డిఎస్పీ ఈ శ్రీనివాసులు యొక్క ఆదేశాలపై కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ ఆకుల రఘు దేవస్థానంగా సోమవారం నుండి అమలులోకి వచ్చిన నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహనను కల్పించారు. సందర్భంగా టౌన్ సిఐ రఘు మాట్లాడుతూ 1860 సంవత్సరంలో రూపొందించిన చట్టాలకు తిలోదకాలు ఇచ్చి భారతదేశంలో అన్ని ప్రాంతాలకు వర్తించేలాగా బాధితులకు న్యాయం చేకూర్చే లాగా ఉండే చట్టాలుభారతీయ న్యాయ సన్హిత, భారతీయ నాగరిక సురక్ష సన్హిత,భారతీయ సాక్ష్య అధినయం అనే మూడు చట్టాలను గురించి ప్రజలకు అవగాహనను చేశారు.పాత చట్టాలలో ఉన్న కొన్ని లోపాలను



కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి వారు మార్పులు చేసి ప్రజలకు అన్ని విధాలుగా ఉపయోగపడేలాగా చట్టాలను రూపొందించినట్లు, నూతన చట్టాలు లో పొందుపరిచిన విధంగా పోలీసు వ్యవస్థ ఈరోజు నుండి పనిచేస్తున్నట్లుగా ప్రజలకు సిఐ రఘు వివరించారు.

## ప్రాణాలను కాపాడే వైద్యులే ప్రత్యక్ష దైవాలు



పెనుమంట్ర, జులై-01, (ప్రభాతవార్త): ప్రాణాలు నిలబెట్టే ప్రాణ దాతలు, ప్రత్యక్ష దైవాలు వైద్యులని పెనుగొండ భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ వెంకట అప్పారావు అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం భాష్యం పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు వైద్యుల వేషధారణలో అందరిని అలరించారు. అనంతరం పలువురి విద్యార్థులతో కూడి పెనుగొండ పరిసర ప్రాంత ప్రముఖ వైద్యులు డా. కలిదిండి రామకృష్ణ రాజు, స్త్రీ వైద్య నిపుణురాలు డా. కోటేశ్వరి దేవి, మహాలక్ష్మి, పెనుగొండ హాస్పిటల్ డా. ఎస్. వి .డి. పవన్ కుమార్ వంటి ప్రముఖులను కలుసుకొని జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాష్యం జోనల్ ఇన్చార్జ్ వి శ్రీమన్నారాయణ రెడ్డి, వాంప్స్ ఇంచార్జ్ రాణి రోజాజీ, ఉపాధ్యాయ-ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త క్రిమినల్ చట్టాల వల్ల పౌర స్వేచ్ఛకు భంగం

## - విధులను బహిష్కరించిన న్యాయ వాదులు

## - సమగ్ర చర్చ జరపాలని డిమాండ్



నరసాపురం ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త క్రిమినల్ చట్టాల అమలును నిలుపుదల చేయాలని నరసాపురం న్యాయవాదులు డిమాండ్ చేసారు... కేంద్ర ప్రభుత్వం భారత శిక్షాస్మృతిని భారతీయ న్యాయ సంహిత గాను, నేరవిచారణా ప్రక్రియా స్మృతిని భారతీయ నాగరిక సురక్ష సంహిత గాను, భారతీయ సాక్ష్యచట్టాన్ని భారతీయ న్యాయ అధినయం గాను మార్పులు చేస్తూ కొత్త చట్టాలను రూపొందించింది.. ఈ చట్టాలను జూలై 1 వ తేదీనుండి అమలు చేయాలని నిర్ణయించింది... ఈ చట్టాల అమలును వ్యతిరేకిస్తూ నరసాపురం న్యాయవాదులు సోమవారం నాడు కోర్టు విధులను బహిష్కరించి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు మాట్లాడుతూ హడావుడిగా ఈ చట్టాలను అమలు చేయడం వల్ల న్యాయ ప్రక్రియ కు విఘాతం ఏర్పడుతుందని అన్నారు.. న్యాయ నిపుణులు, వివిధ తరగతులకు చెందిన మేధావుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా క్రిమినల్ చట్టాలను మార్చడం తగదన్నారు.. కొత్తగా తీసుకు వచ్చిన ఈ చట్టాలలో పలు లోపాలు ఉన్నాయన్నారు.. ఈ చట్టాల లోని కొన్ని నిబంధనలు భావ ప్రకటనా స్వేచ్ఛ కు ఆటంకంగా ఉన్నాయని, న్యాయవాద వృత్తిలో ఒత్తిడికి గురయ్యే విధంగా ఉన్నాయని అన్నారు. అందువల్ల ఈ చట్టాల అమలును నిలుపుదల చేయాలని దేశ వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగిస్తున్నారని తెలిపారు... ప్రజా వ్యతిరేకమైన ఈ కొత్త క్రిమినల్ చట్టాల అమలును నిలుపుదల చేయాలని దానయ్య నాయుడు విజ్ఞప్తి చేసారు.. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.జి.కుమార్, న్యాయవాదులు పోలిశెట్టి వీర వెంకట నారాయణ స్వామి(బాబ్జీ) దేవ రంజిత్ కుమార్, నల్లమిల్లి జోసెఫ్, పూరిళ్ళ శ్రీనివాస్, చేగొండి బాలాజీ, నెక్కంటి క్రాంతి కుమార్, జె.సైమన్ విజయకుమార్, దొంగ నరసింహరాజు, గన్నాబత్తుల వల్లభరావు, కొత్తపల్లి రమేష్, నక్కా ఆనంద్ బాబు, అజదుద్దీన్,చెన్నూరి వెంకటేశ్వరరావు,మేడిది శ్రీమంత్,తానుకొండ సంతోష్ కుమారి, ఉల్లంపర్తి సత్యనారాయణ, బండి సుందర రామమూర్తి, ఇంజేటి జాన్ కెనడీ, రంపా పుల్లాజీ, కొల్లి మాణిక్యాలరావు, కొప్పినీడి చిట్టి పద్మజ, పులపర్తి హర్షవర్ధన్, బసవా నమశివాయ, కురెళ్ళ సోమశేఖర్, చేగొండి గణేశ్వరరావు, గన్నాబత్తుల శివాజీ చక్రవర్తి, తంగెళ్ళ వెంకటేశ్వరరావు, ముత్యాల వెంకట సుబ్బారావు, బొలిశెట్టి నవీన్ తదితరులు పాల్గొన్నారు..

# కూటమి చిత్తశుద్ధికి నిదర్శనం.

## - మాట నిలబెట్టుకున్న చంద్రన్న

## - పెన్షనర్ల మోము లో ఆనందం

## - ఎమ్మెల్యే నాయకర్



ప్రభాతవార్త నరసాపురం...:ఉదయం 6 గంటల నుండే అధికారులు,సచివాలయ సిబ్బంది తో కలిసి పింఛన్ల పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టిన నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు బిజెపి ఇంచార్జ్ మేకల సతీష్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ల సొమ్ము పెంచడంతోపాటు ఇంటి వద్దకే పంపిణీ చేస్తామని స్పష్టంగా చెప్పారని ఇచ్చిన హామీ మేరకు ఇంటి వద్దకు పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం అని నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ తెలిపారు.. సోమవారం ఉదయం 6 గంటల నుండే నర్సాపురం మండలం గొంది , పెదమైనవనిలంక పసలదీవి,కొప్పర్రు గ్రామాలో,నరసాపురం పట్టణం 1, 8, 25 వ వార్డులో మరియు మొగల్తూరు మండలం రామన్నపాలెం,పాతపాడు శేరేపాలెం గ్రామం లోపింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, బిజెపి ఇంచార్జ్ మేకల సతీష్, అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి నిర్వహించారు.. స్వయంగా ఉమ్మడి కూటమి పార్టీల నేతలు తరలివచ్చి పెంచిన 7 వేల రూపాయలు పంపిణీ చేయడంతో పింఛనర్లు, లబ్దిదారులు, అవ్వా తాతలు, వితంతువులు, వికలాంగులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ సందర్భంగా 25వ వార్డులో ప్రెస్ మీట్ లో బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పింఛన్ల మొత్తాన్ని 3000 నుంచి 4,000 కు పెంచుతానని చెప్పినట్లుగానే చంద్రబాబు నాయుడు తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆ హామీని నెరవేర్చేందుకు పూనుకున్నారని వారు వెల్లడించారు.. ఇచ్చిన మాటను నిలబెట్టుకుని అవ్వ తాతల కళ్ళల్లో వెలుగులు నింపారని హర్షం వ్యక్తం చేశారు.. పించను మొత్తాన్ని కూటమీ ప్రభుత్వం వయోవృద్ధులకు 4 వేలకు, దివ్యాంగులకు 3000 చొప్పున పింఛన్ మొత్తాన్ని ఆరువేలకు పెంచడం వల్ల వారి జీవితాలకు ఆసరా లభించినట్లు అవుతుందని చెప్పారు.. ఎన్నికల సమయంలో వైసీపీ అనుకూల అధికారులు కొన్ని చోట్ల లో ఏవేవో కుంటి సాకులు చెప్పి పింఛన్లు తొలగించారని, వృద్ధులకు నరకాన్ని చూపారని బొమ్మిడి నాయకర్ గుర్తు చేశారు..ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేయాలని నాడు టిడిపి జనసేన ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోలేదన్నారు..సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటివద్ద పింఛన్లు పంపిణీ చేయడానికి అన్ని రకాల అవకాశాలున్న అధికార యంత్రాంగం రెండు నెలలుగా అలా చేయలేదని విమర్శించారు.. ఏప్రిల్ నెలలో మండుటెండలో వృద్దులు దివ్యాంగులు వితంతువులను సచివాలయం వద్దకు రప్పించారన్నారు.. ఇందుకు టిడిపి జనసేన కారణమనే భావన ప్రజల్లో కల్పించడానికి తద్వారా వైయస్సార్సీపీకి రాజకీయ ప్రయోజనం కలిగించాలనే కుట్రలు చేశారని వెల్లడించారు.. సచివాలయ ఉద్యోగుల ద్వారానే ప్రస్తుత ఇంటింటికి పింఛన్లు పంపిణీ చేయనున్నామని పేర్కొన్నారు. పింఛన్ల అందుకున్న అవ్వా తాతలు, వితంతువులు,ఒంటరి మహిళలు,వికలాంగులు ఆనందం వ్యక్తం చేస్తూ చంద్రబాబు నాయుడు గారు, పవన్ కళ్యాణ్ చిత్రా పట్టానికి పాలబిషేకం చేసారు. వీవర్స్ కాలనీలో నాయకర్ మాట్లాడుతూ కూటమి ఆధ్వర్యంలో పెన్షన్ సమర్ధవంతంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. పోతూరి రామరాజు మాట్లాడుతూ పెన్షన్ కు అదనంగా గత మూడు నెలల్లో కూడా పెంచిన పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వం వచ్చిన 15 రోజుల్లోనే అమలు చేయగలడం చారిత్రాత్మక విషయం అన్నారు. జగన్ చేసిన కొట్లాది లక్షల అప్పులకు రాష్ట్రం పూర్తిగా నిర్వీర్యమైంది అన్నారు. బిజెపి కన్వీనర్ మేకలు సతీష్ ప్రభుత్వ లక్ష్యాన్నిఅభినందించారు. ఈ కార్యక్రమం లో అకన చంద్రశేఖర్,వలవల నాని, బందెల రవీంద్ర, నిప్పులేటి తారక రామారావు, గంట కృష్ణ,వాతాడి కనకరాజు, జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్, వాతాడి ఉమా,తోట శ్రీధర్, బెల్లంకొండ నాయుడు, బళ్ళ హనుమంతు,గణేష్నా శ్రీరామ్, కోపల్లి శ్రీను,గ్రంధి నాని, పులపర్తి రాంబాబు,పోలిశెట్టి నళిని,అంబటి అరుణ,శంకరపు వెంకటేశ్వరరావు,తిరుమణి అర్జున్ రావు,తిరుమణి కృష్ణరాజు,చింతా బోస్, నాగేశ్వరరావు,మైలా కుమారస్వామి మరియు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైస్సార్సీపీ గంజి ప్రసాద్ కుటుంబం టీడీపీ లో చేరిక



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలం లోని జి కొత్తపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నేత గంజి ప్రసాద్ అనుచరులు తెలుగుదేశం పార్టీలో భారీ చేరికలు, వైసిపి నేత గంజి ప్రసాద్, భార్య కుమారుడు, వారి అనుచరులతో కలిసి సోమవారం ఉదయం గ్రామ కమిటీ అధ్యక్షులు రేగంటి రాంబాబు ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, లంక సత్యనారాయణ,వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,అనంతరం వారు గంజిప్రసాద్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు.

# కొత్తపల్లిలో పింఛన్ పంపిణీ కార్యక్రమం



ప్రభాత వార్త పెరవలి మండలం : పెరవలి మండలం కొత్తపల్లి అగ్రహారం లో సోమవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో. లబ్ధిదారు ఇంటికి వెళ్లి పింఛన్ అందజేసిన కొత్తపల్లి సర్పంచ్ బండారు. వెంకట రమణమ్మ జనసేన తూర్పు గోదవరి జిల్లా జాయింట్ సెక్రటరీ ఉలుసు సౌజన్య అందచేసారు సీఎం చంద్రబాబు నాయుడు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రూ.7,000 పింఛను మొత్తాన్ని అర్హులకు అందచేసినమని తెలిపారు ఈకార్యక్రమం నిడదవోలు నియోజకవర్గ ఐటీడీపీ నాయకులు సత్తిరాజు ఉలుసు శ్రీను బండారు సత్యం పాల ఆది నారాయణ మరియు టీడీపి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# లయన్స్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే.



అత్తిలి - జులై 1 ( ప్రభాత వార్త ):వైద్యుడు లేని ఊరిలో నివసించరాదనే సామెతను బట్టి వైద్యుని ఆవశ్యకత తెలుసుకోవచ్చని లయన్స్ జిల్లా ఛైర్పర్సన్ యాతం రాంబాబు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అత్తిలి పిహెచ్సి వైద్యులు డాక్టర్ నాగరాజు , డాక్టర్ కిరణ్మయి లను సత్కరించారు. ఆరోగ్య కేంద్రానికి వీ ల్ ఛైర్ ను సమకూర్చనున్నట్లు క్లబ్ సభ్యుడు కొత్తపల్లి సూర్యనారాయణ తెలిపారు. క్లబ్ కోశాధికారి బండి గంగాధర్, మాజీ అధ్యక్షులు తాడిమేటి జయ సూర్య , దాసం బాబ్జి , సంకు బాబురావు , సన్నిధి సూర్యనారాయణ గుప్తా, పట్నాల బాబు , వర్ధినీడి శివ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఆవులకు ముద్ద చర్మ రోగం నివారణ టీకాలు

పెనుమంట్ర, జూలై-01, ప్రభాతవార్త: మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలు మరియు పశువుల ఆసుపత్రి యందు నేటి నుంచి ఆవులకు ముద్ద చర్మ రోగం టీకాలను వేస్తున్నట్లు పశు వైద్యాధికారి రవికాంత్ తెలిపారు. కావున రైతులందరు మీ యొక్క పశువులకు టీకాలు వేయించుకోవలసిందిగా డా. రవికాంత్ కోరారు. సందేహాల కొరకు ఆసుపత్రి లేక రైతు భరోసా కేంద్రం లలో సంప్రదించవలసినదిగా కోరడమైనది.

## అవ్వ తాతల ఆనందానికి హద్దులు లేవు



పెనుమంట్ర, జులై-01, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి అవ్వ తాతలకు ఒకేసారి రూ.7000/- పింఛన్ అందించడంతో లబ్ధిదారుల ఎంతో ఆనందంగా ఉన్నారని టిడిపి నరసాపురం పార్లమెంట్ దేవాంగ బీసి సాధికార సమితి కన్వీనర్ రొబ్బి భాస్కర్ రావు తెలిపారు. సోమవారం ఆయన పెనుమంట్రలో మాట్లాడుతూ మాట తప్పను, మడమ తిప్పను అన్న వైఎస్ జగన్ వెయ్యి రూపాయలు పింఛన్ పెంచుతానని చెప్పి, సంవత్సరానికి ?250 రూపాయలు లెక్కన పంచి మోసం చేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు పెంచిన పింఛన్లతో ఆయన ఫోటోకు పాలాభిషేకాలు జరుగుతున్నాయని అన్నారు.

# సంక్షేమ బోర్డు ద్వారా పథకాలు అమలు చేయాలి.



అత్తిలి - జులై 1( ప్రభాత వార్త ): రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా పథకాలు అమలు కు కూటమి ప్రభుత్వం ప్రత్యేక యంత్రంగానే ఏర్పాటు చేయాలని వేల్పూరు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బళ్ళ చిన వీరభద్ర రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేల్పూరు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం స్థానిక పార్వతీ దేవి ఆలయ ప్రాంగణంలో వాటాల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్రంలో ప్రభుత్వాలేన్ని మారుతున్న శ్రమజీవులైన నిర్మాణ కార్మికుల సంక్షేమం పట్ల చిత్త శు ద్ధి లేదని వీరభద్రరావు విమర్శించారు. గతంలో కార్మికులు ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డు ద్వారా పథకాలు అమలు చేయవలసిన ప్రభుత్వాలు గతంలో చంద్రన్న బీమా అమలు కు తెలుగుదేశం ప్రభుత్వం,నవరత్నాలు పేరుతో వైసీపీ ప్రభుత్వం, బోర్డులో ఉన్న నిధులను దారి మళ్లించి నిర్మాణ కార్మికులకు మొండి చెయ్యి చూపాయని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం బిల్డింగ్ మెటీరియల్ ధరలు తగ్గించాలని, ప్రజలకు ఉచితంగా ఇసుక సరఫరా చెయ్యాలని, సంక్షేమ బోర్డుని పునరుద్ధరించి కార్మికులకు బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అమలు చేయాలని, గత ప్రభుత్వం పాలనలో పెండింగ్లో ఉన్న క్లైములు, పారితోషకాలు వెంటనే మంజూరు చేసి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోరపల్లి రామకృష్ణ, తిరునాదం వెంకటేశ్వరరావు, అల్లాడి నాగ బలరాం,గొల్లపల్లి రాజా, ఆనందం గంగాధరరావు, దున్నే రుద్ర నాగేశ్వరరావు, యాతం శ్రీను, తాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చిన ముఖ్యమంత్రి: ఎమ్మెల్యే ఆరిమిల్లి.



అత్తిలి - జులై 1( ప్రభాత వార్త ): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏప్రిల్ నేలనుండి 4 వేలు పింఛన్ అందచేస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి గా చంద్రబాబు వాగ్దానాన్ని నెరవేర్చారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. తణుకు నియోజకవర్గంలో 34,848 మంది లబ్ధిదారులకు,24కోట్ల66లక్షలు రూపాయిలు పంపిణీ చేశామన్నారు.అత్తిలి గోగులమ్మ పేటలో ఎన్టీఆర్ భరోసా క్రింద పింఛన్ గా 7 వేల రూపాయలను రాధాకృష్ణ అందచేశారు.

## నోటు పుస్తకాలుపుస్తకాలు పంపిణీ



కాళ్ల జూన్, 1 (ప్రభాతవార్త): విద్యను ప్రోత్సహించాలని సామాజిక స్పృహతో విద్యార్థిని విద్యార్థులకు విద్యా విషయక సామాగ్రి అందజేయడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు కోట వెంకటరామ్ అన్నారు. మండలంలోని ఆనందపురం పంచాయతీ మేకలదిబ్బ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సి.హెచ్.పట్టాభిరామయ్య నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత పట్టాభిరామయ్య మాట్లాడుతూ తన స్వగ్రామంలో గత సంవత్సరం నుండి క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం బాధ్యతగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో చెల్లబోయిన యశ్వంత్, భరత్ మాతాజీ, అరేటి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట వెంకటరామ్, ఉపాధ్యాయులు పాలానాగశ్రీనివాస్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన పరిష్కారం అవసరం

## మీకోసంలో 164 అర్జీలు





ప్రభాతవార్త... ఏలూరు కలెక్టరేట్: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీకోసం) అర్జీలు పరిష్కారంపై సవివరమైన వివరణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీకోసం) జిల్లాస్థాయి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, డిఆర్ఓ డి. పుష్పమణి, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఏలూరు ఆర్డిఓ ఎన్ఎస్ కె ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ భాస్కరరావు లతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యల పరిష్కారం కోసం 164 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారుల నుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను క్షుణంగా పరిశీలించి తదుపరి పరిష్కరించాలన్నారు. నాణ్యతా ప్రమాణాలతో అర్జీలను పరిష్కరిస్తేనే అర్జీదారునికి మేలు జరుగుతుందన్నారు. అర్జీలు పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై సమాచారం ఇవ్వవలసివుంటుందని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయంలో పరిష్కరించడానికి అధికారులు కృషిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో రెవిన్యూ, పౌర సరఫరాలు, రీసర్వే, పోలీస్, భూ వివాదాలు, విద్యా, పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్, తదితర సమస్యలపై అర్జీలు స్వీకరించడం జరిగింది. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి మాట్లాడుతూ ఎపి సేవాసర్వీసులో ఏమైనా పెండింగ్స్ ఏమైనా ఉన్నట్లయితే వాటిని పరిశీలించుకొని పంపిణీ చేయాలన్నారు. అందిన అర్జీలలో కొన్ని.. పెదపాడు మండలం వట్లూరు గ్రామానికి చెందిన మల్లేశ్వరి తమ స్థలం ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని మా స్థలం మాకు అప్పగించి తమ స్థలానికి నడకదారి ఇప్పించాలని కోరుతూ అర్జీ అందజేశారు. నిడమర్రు మండలం సూరయ్యగూడెంకు చెందిన లక్ష్మి, స్థలాన్ని ఆక్రమించుకొని పశువుల పాకలు ఏర్పాటుచేసి తన ఇంటికి వెళ్లే దారిమార్గం లేకుండా చేసిన వారిపై చర్యలు తీసుకొని ఇంటికి దారిమార్గంను చూపించమని అర్జీ అందజేశారు. చింతలపూడి మండలం ప్రగడవరం కు చెందిన పద్మావతి తమకు సంపూర్ణ గృహహక్కు పథకం ఇప్పించవలసిందిగా కోరుతూ అర్జీ అందజేశారు. ముదినేపల్లి మండలం వణుదురు కు చెందిన దానయ్య తూర్పుదిశగావున్న పొలాలు గల పట్టాదారు కాల్వగట్టుకు సంబంధించిన పంటబోది దారిని తవ్వుకొని ఇక్కడ నివశించడానికి వీలులేదని ఇబ్బదులకు గురిచేస్తున్నారని కావున తమకు న్యాయం చేయుమని అర్జీ అందజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల ఇష్టం మేరకే గ్యాస్ పైప్ ఇవ్వండి

## – తాసిల్దార్ మహమ్మద్ మసూద్ అలీ హెచ్చరిక –

## వార్తకు స్పందన



చాట్రాయి, జులై 1, ప్రభాతవార్త : గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీ కోసం వచ్చిన సమయంలో పైపు అడిగితేనే ఇవ్వాలని లేనిపక్షంలో ఉచితంగా ఈ కేవైసీ చేసి పంపాలని చాట్రాయి తహశీల్దార్ మహమ్మద్ మసుద్ అలీ గ్యాస్ ఏజెన్సీదారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ కేవైసీ పేరుతో గ్యాస్ ఏజెన్సీలు దోపిడీ అనే శీర్షిక ఇటీవల ప్రభాతవార్త ప్రచురించగా తహసీల్దార్ స్పందించారు. దీనిపై సోమవారంచాట్రాయి మండలంలో ఉన్న మూడు గ్యాస్ ఏజెన్సీల యజమానులను మండల తాసిల్దార్ కార్యాలయం పిలిపించి ఈ కేవైసీ ఉచితంగా చేయాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాస్ పైపు అడిగితేనే ఇవ్వాలని ప్రతి వారికి అంటగడితే చర్యలు తప్పు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈకేవైసీ కోసం వచ్చిన వారికి కుర్చీలు ఏర్పాటు చేసి వినియోగదారులను గౌరవించాలని ఆయన సూచించారు. వినియోగదారులకు ఇష్టం లేకుండా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని దీనిలో ఎటువంటి సందేహం లేదని ఆయన చెప్పారు. ఈకేవైసీ చేసుకోమని ప్రభుత్వం సూచిస్తే గ్యాస్ పైపు ఎందుకు ఇస్తున్నారని డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వినియోగదారుల నుండి అక్రమంగా పైకం వసూలు చేసినట్లు తనకు ఫిర్యాదు వస్తే ఉన్నతాధికారులకు లేఖ రాసి అవసరమైతే ఏజెన్సీలను రద్దు చేసేందుకు కూడా వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు. దీనిపై వినియోగదారులు కూడా చైతన్యం కావాలని గ్యాస్ ఏజెన్సీలు అక్రమంగా వసూలు చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.

# కాళ్లు కడిగి స్వీట్లు పంచి పెన్షన్ ఇచ్చిన మంత్రి

కొత్తపేట,పాలకొల్లు పట్టణంలో కొన్ని వార్డులు,పోడూరు మండలం జున్నూరు, మట్టపర్రు గ్రామాల్లో జరిగే పంపిణీ కార్యక్రమంలో మంత్రి డా.నిమ్మల రామానాయుడు స్వయంగా మోటారు సైకిలు నడుపుతూ పంపిణీ కార్యక్రమం చెప్పట్టారు. అడుగుఅడునా మంత్రి వర్యులకు పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికారు. మంగళ హారతులను ఇచ్చి మంత్రికి మహిళలు నుదుటిన కుంకుమ తిలకం దిద్దారు.దేశ ప్రధాని నరేంద్ర మోదీ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటానికి లబ్దిదారులు, ప్రజలు, నాయకులు, మంత్రివర్యులు కలసి పాలభిషేకం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెంచిన వివిధరకాల పింఛన్లు విడతలు వారీగా కాకుండా ఓకే సారి రూ 4 వేలు నుండి రూ 15 వేలు వరకు పెంచి మరియు మూడు నెలలు ఏరియర్సు మరో రూ 3 వేలు కలిపి లబ్దిదారులకు అందజేయుట మరో చారిత్రాత్మక సంఘటన అన్నారు. ప్రతి లబ్దిదారులు సద్వినియోగం చేసుకుని, తమ ఆరోగ్యంతో పాటు కుటుంబ ఆర్ధిక అవసరాలను తీర్చుకుని సమాజంలో గౌరవంగా జీవించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆశయం అన్నారు.జిల్లాలో 2,32,885 మంది పెన్షన్లు దారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా జూలై నెలకు రూ.155.71 కోట్లు ఇంటింటికి వెళ్ళి లబ్ధి దారులకు పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామన్నారు. జిల్లాలో అర్హులైన పెన్షన్లు దారులకు జులై ఒకటవ తేదీ ఉదయం 6.00 గంటలకు ఎట్టి పరిస్థితుల్లో పింఛన్ల పంపిణీ ఇంటి వద్దనే అందజేసేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు.ఇందుకు పట్టణాల్లో మున్సిపల్ కమీషనర్లు, మండలాల్లో యంపిడివో లకు భాధ్యతలు అప్పజెప్పామని, పెన్షన్లకు పంపిణీకి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను వినియోగించాలని, వారు సరిపోని పక్షంలో నిర్దేశించిన శాఖల ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే వినియోగించాలని ఆదేశించామన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి ఉద్యోగికి 50 పెన్షన్లు పంపిణీకి మించకుండా క్లస్టర్ల వారీగా మ్యాపింగును ద్వారా జరుగుతుందన్నారు. జూలై ఒకటో తేదీన అందుబాటులో ఉన్న ఏ ఒక్కరికి పెన్షన్ అందలేదు అనే ఫిర్యాదు ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జిల్లాలోని 2,32,885 మంది పింఛన్దారులకు జూన్ నెల వరకు రూ.69.05 కోట్లు పంపిణీ కాగా, జూలై నెలలో 15 రకాల పింఛన్ ధారులకు అదనంగా పెంచిన మొత్తంతో కలిపి రూ.97.69 కోట్లు, 10 రకాల పింఛన్దారులకు ఏప్రిల్ మాసం నుండి రూ.1000/- లు చొప్పున ఏరియల్ మూడు నెలలకు రూ.3,000/- కలిపి మొత్తం రూ.58.01 కోట్లు వెరసి మొత్తం రూ.155.71 కోట్లు ఈ రోజున పండుగ వాతావరణంలో పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమీషనరు, తహశీల్దార్లు, యంపిడివోలు, గ్రామ సర్పంచులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

## ఆర్డీవో అచ్యుత అంబరీష్



కార్యక్రమంలో పలువురు డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

ప్రభాతవార్త నరసాపురం : సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో అచ్యుత అంబారిష్ ప్రజల నుండి 18, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ప్రజలనుండి వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి ఫిర్యాదుదారుడు సంతృప్తి పడేవిధంగా పరిష్కారం చేయాలని సూచించారు. అర్జీ దారులు పదేపదే సమస్యలు పరిష్కారం కాలేదని కార్యాలయాలకు రాకూడదని ఆర్డీవో అచ్యుత అంబారీష్ అధికారులతో చెప్పారు. ఈ

# ఆర్డీవో కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదిదారులు తెలిపిన వాటిపై ఆయా అధికారులకు వినతులను పంపించి, పరిష్కరిస్తామని జంగారెడ్డిగూడెం ఆర్డీవో అద్దయ్య తెలిపారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం పరిష్కార వేదిక కార్యక్రమం ఆర&ఈడవో అద్దయ్య అధ్యక్షతన జరిగింది. జంగారెడ్డిగూడెం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల నుంచి పలువురు తమ సమస్లయను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.

# ఆర్భాటంగా పెన్షన్ల పంపిణీ

చాట్రాయి, జులై 1, ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా పెంచిన పెన్షన్ల కార్యక్రమాన్ని చాట్రాయి మండలంలో ఆర్భాటంగా నిర్వహించారు. మండల కేంద్రమైన చాట్రాయిలో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మందపాటి బసవ రెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్లు కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రతి ఇంటికి వెళ్లి పేదలకు పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేశాక ఎన్నికల హామీని నెరవేర్చేందుకు గాను ఏప్రిల్ నెల నుండి పెన్షన్ పెంచుతానని చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని ప్రతి ఒక్కరికి 7వేలు చొప్పున అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. చాట్రాయి మండలం చీపురుగూడెం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు బొట్టు వరలక్ష్మి, గ్రామ పార్టీ నాయకులు బొట్టు రామచంద్రరావు, బొట్టు లక్ష్మణరావు, మందలపు జగదీష్ తదితరులు ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టగా మండల పరిషత్ అభివృద్ధి అధికారిని మంగా కుమారి , పంచాయతీ కార్యదర్శులు నాగరాజు పాల్గొన్నారు. మండలంలోని ఆరుగొలను పేట గ్రామంలో మాజీ సర్పంచ్ ఇజ్జి గాని వెంకటేశ్వరరావు, మండల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పానుగళ్ళ కోటేశ్వరరావు, గ్రామ తెదేపా అధ్యక్షులు ఈడా శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. చనుబండ గ్రామంలో ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పెన్షన్ల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జనార్ధన వరం గ్రామంలో మాజీ సర్పంచ్ పలగాని దుర్గారావు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు మాదాసు చంద్రకళ



ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. పోలవరం గ్రామంలో మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరిడి చిట్టిబాబు, హేము ల ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సోమవరం గ్రామంలో ఎర్రోజు రాంప్రసాద్ తదితరులు ఆధ్వర్యంలో పెన్షన్ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. మర్లపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు వెల్ది రాజా మరియు భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఓబిళ్ళనేని రాజా తదితరులు ఆధ్వర్యంలో పెన్షన్ ఇంటింటికి పంపిణీ చేశారు. చిత్తపూరు గ్రామంలో మాజీ సర్పంచ్ దామెర చిట్టిబాబు, రామదాసు, దేవరపల్లి జయరాజు లు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏది ఏమైనా సోమవారం జరిగిన పెన్షన్ కార్యక్రమంలో వృద్ధులు పెన్షన్ పెంపుదలపై ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# రోటరీ క్లబ్ వద్ద రక్తదాన శిబిరం.

అత్తిలి – జులై 1( ప్రభాత వార్త ):రోటరీ జిల్లా 3020 అధ్యక్షులు యమ్. వెంకటేశ్వరరావు ఈరోజు జిల్లా అంతటా రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని ఆదేశించారు . తణుకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డా. ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ రోటరీ రెడ్ క్రాస్ సొసైటీ నందు క్లబ్ 2024-25 సంవత్సరం అధ్యక్షుడు ఆనందం మస్తాన్ రావు (బాబీ),కార్యదర్శి కతారి సిద్ధార్థ, అధ్యక్షుడు జి సుధాకర్, సభ్యులు విరించి, గమిని రవికృష్ణ ,35 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు . ఈ కార్యక్రమానికి క్లబ్ సభ్యులు డా.వి.వెంకట రాజు ,గమిని రాంబాబు, వంగూరి హనుమంతరావు, బసవా రామక్రిష్ణ,అక్కిన కాశీ విశ్వనాథం,కెటివి రెడ్డి, యమ్. వెంకటేశ్వరరావు, రెడ్డి రంగారావు, ఆకెళ్ళ సుబ్రహ్మణ్యం,పి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశాల ఎంపిక కొరకు హెల్ప్ డెస్క్ ప్రారంభం

భీమవరం జులై 1 ప్రభాతవార్త :డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలలో జులై 1 నుంచి ఏపీ ఈఏపీసెట్ కళాశాల ప్రవేశాల ఎంపిక కొరకు హెల్ప్ డెస్క్ ను కళాశాల అధ్యక్షులు గోకరాజు వెంకట నరసింహ రాజు ప్రారంభించారుఈ సందర్భంగా డీఎన్నార్ కళాశాల అధ్యక్షులు గోకరాజు వెంకట నరసింహ రాజు మాట్లాడుతూ భీమవరం పరిసర ప్రాంత విద్యార్థులు ఏపీ ఈఏపీసెట్ ద్వారా ఇంజనీరింగ్ కళాశాల ఆప్షన్ ల ఎంపిక కొరకు ఈ హెల్ప్ డెస్క్ ఉపయోగించుకోవాలని కోరారు. డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల పేద ,బడుగు, బలహీన మరియు అన్ని వర్గాల ఉపయోగార్థం ఇటువంటి సేవలను ఉచితంగా వినియోగించుకోవాలన్నారు. కళాశాల కార్యదర్శిగాదిరాజు సత్యనారాయణరాజు (బాబు) గారు మాట్లాడుతూ ఏపీ ఈఏపీసెట్ అర్హత సాధించిన ప్రతి విద్యార్థి ఈ హెల్ప్ డెస్క్ కు వచ్చిఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశాలకు ఆప్షన్ ఎంట్రీకిసంబంధించిన సేవలను ఈ హెల్ప్ డెస్క్ ద్వార ఉపయోగించుకోవాలని కోరారు. ప్రస్తుత ఇంటర్నెట్ సెంటర్ లో విద్యార్థులు తల్లీదండ్రులు వెబ్ ఆప్షన్ల ఎంపికలో పూర్తిగా మోసపోతున్నారని ఈలాంటివి జరగకుండ, విద్యార్థుల ఇష్టం మేరకు కళాశాల ఎంపిక చేసుకోవచ్చున్నారు . డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.అంజన్ కుమార్ మాట్లాడుతూ ఏపీ ఈఏపీసెట్ 2024 ఇంజనీరింగ్ ప్రవేశాల కొరకు




విద్యార్థులు తమకు నచ్చిన బ్రాంచ్ మరియు కళాశాల ఎంపిక చేసుకోవడం ఈ యొక్క హెల్ప్ డెస్క్ సేవలనువినియోగించుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లిపు ప్రక్రియ జులై ఒకటినుంచేప్రారంభంఅవుతుందని,జులై 7వ తేదీ లోపు పూర్తి చేయవలసి ఉంటుందని, జులై 8 నుండి 12 వరకు 5 రోజుల పాటు వెబ్ ఆప్షన్ల ఎంపిక పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని ఈ సేవలు ఉపయోగించుకునేవిద్యార్థులు ఏపీ ఈఏపీసెట్ 2024 వారు పొందిన వారికి పొందుపరచిన సెల్ఫోన్ నెంబర్ను తమవెంట తీసుకురావాలని ఆయన తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం

# ఎమ్మెల్యే చిర్రి



జీలుగుమిల్లి, జూలై-01, ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. సోమవారం ఆయన మండలంలోని దర్భ గూడెం. జీలుగుమిల్లి. పి అంకంపాలెం పంచాయతీల్లోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం రూ. 7000/- వేలు పింఛన్లను లబ్ధిదారులకు అందజేస్తున్నామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను నెరవేర్చుతామని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వాన్ని గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఓ ఆర్ ఎస్ కార్నర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి కృష్ణ. జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డ మనుగు రవికుమార్. ఎంపీడీవో మంగతాయారు సిబ్బంది పాల్గొన్నారు.

# చింతలపూడిలో పెన్షన్లు పంపిణీ



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచి పంపిణీ చేయిస్తున్నారని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. చింతలపూడి మండలం సుప్రీంపేటలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. తొలుత ఆయనగ్రామంలోని బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన ఆరిమిల్లి.



అత్తిలి – జులై 1( ప్రభాత వార్త ):పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని , జాయింట్ కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ని భీమవరం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం వివిధ సమస్యలపై జిల్లా కలెక్టర్ తో చర్చించారు.

## సర్పంచ్‌లకు గౌరవ వేతనం విడుదల

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏప్రియల్, మే, జూన్, జులై నాలుగు నెలలకు గాను ప్రభుత్వం సర్పంచ్‌ల గౌరవ వేతనం విడుదల చేసిందని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ సోమవారం తెలిపారు. జిల్లాలో 544 గ్రామ పంచాయతీలకు గాను 92లక్షల 83వేల నిధులు విడుదలయ్యాయని, త్వరలోనే సర్పంచ్‌ల ఖాతాలకు ఆ నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు.

## జంగారెడ్డిగూడెంలో వైద్యులకు సన్మానం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : డాక్టర్స్ డే సందర్భంగా జంగారెడ్డిగూడెం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సర్వజన ఆసుపత్రి వైద్యులకు, ప్రైవేట్ ఆసుపత్రిలో 40 మంది వైద్యులకు చిరు సన్మాన కార్యక్రమం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కన్నం హనుమంతరావు, కార్యదర్శి కొండపల్లి పండు, కోశాధికారి కాకర్ల వీరభద్రరావు, సభ్యులు బవిరిశెట్టి మురళీ, దాసరి శేషు, అట్లూరి సురేష్, మద్దిపాటి నాగేశ్వరరావు, నంగులూరి జగత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అతిసార వ్యాధి పై అవగాహనా సదస్సు.



వేలేరుపాడు, జులై 1 ప్రభాత వార్త : వేలేరుపాడు మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అవగాహన సదస్సు విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అగత మరియూ ఆకీబ్ మాట్లాడుతూ అతిసార వ్యాధి పిల్లలకి ప్రమాదకరమణి అలాగే అతిసార వ్యాధి నుండి మీ పిల్లలని కాపాడుకోవడానికి ఓ ఆర్ ఎస్ ను పిల్లలకు త్రాగించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మండల అధ్యక్షులు ఓ ఆర్ ఎస్ నీటిని తన చేతుల మీదుగా బాలుడుకి పట్టించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు, గణేసుల ఆదినారాయణ, ములకలపల్లి నర్సింహారావు,మేచినేని సంజయ్,కుక్కునూరు రాంబాబు, కొవ్వాలా క్రాంతి, సుధాకర్ మరియూ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇరగవరం మండలంలో 97 శాతం పెన్షన్లు పంపిణీ.



అత్తిలి – జులై 1( ప్రభాత వార్త ): ఇరగవరం మండలం లో 9వెల 535 మంది పెన్షన్ దారులకు 9264 మందికి పెన్షనర్ పంపిణి చేసి 97 శాతం లక్ష్యాన్ని సాధించినర్లు ఎంపిడిఓ ఎస్. పద్మ జ్యోతి తెలిపారు. మిగిలి వారికీ 2 న పంపిణి చేస్తామన్నారు. పెన్షన్ పంపిణీని తాసిల్దార్ పివివి జయ సూర్య కుమార్ , డ్వామా పిడి ఎం. ప్రభాకరరావు పర్యవేక్షించినట్లు తెలిపారు.

## చదువులో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తెండి


కొయ్యలగూడెం ప్రభాతవార్త జూలై 1:ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని విద్యార్థినీ విద్యార్థులు తమ చదువులలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పరింపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి పేర్కొన్నారు. కొయ్యలగూడెం పట్టణంలో మూడో వార్డులో ఉన్న ఎంపీపీ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు సర్పంచ్ విజయ కుమారి చేతుల మీదుగా పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని మంచిగా చదువుకోవాలని తల్లితండ్రులకు, గ్రామానికి, మంచి పేరు తీసుకురావాలని ఆమె విద్యార్థులకు తెలిపారు.



ఈ కార్యక్రమంలో పదో వార్డ్ మెంబర్ పూలపల్లి రవికుమార్, ప్రధానోపాధ్యాయులు ఉస్సే. కోటేశ్వరరావు, ఉపాధ్యాయిని లు సుశీల రాజకుమారి, రాజ్యలక్ష్మి, కనకమహాలక్ష్మి, పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ పార్వతి, ఊసల. రాజేష్ పాల్గొన్నారు.


## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఓకే... ఎన్టీఆర్ బొమ్మ ఏది?.

ఉండి. జులై1. ప్రభాతవార్త. :రాష్ట్రవ్యాప్తంగా జులై ఒకటో తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణం లో కోలాహాలంగా జరిగింది. అధికారులు అనధికారులు మంత్రులు ఎమ్మెల్యేలు సాక్షాత్తు చంద్రబాబు నాయుడు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అధికారులతో కలిసి పెన్షన్దారులకు పెన్షన్ పంపిణీ చేశారు. అయితే అందరూ పెన్షన్ తో పాటు పెన్షన్ దారులకు ఒక పాంప్లెట్( కరపత్రం) కూడా పంపిణీ చేశారు. ఆ పాంప్లెట్ లో చంద్రబాబు పెన్షన్ దారుల ఫోటోలు తప్ప ఏదైతే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అన్నా రో ఎన్టీఆర్ ఫోటో లేకపోవడం పై పలు విమర్శలకు తావిస్తుంది. పెన్షన్ పేరు పెట్టి ఎన్టీఆర్ను గౌరవించడం లేక బొమ్మ లేకుండా చేసి అవమానించటమా అనే దానిపై పలువురు పెన్షన్ దారులు పెదవి విరుస్తున్నారు. పేదల, బడుగు, బలహీన, వర్గాల ఆశాజ్యోతి, పెన్నిధి, స్వర్గీయ ఎన్టీఆర్ బొమ్మ లేకపోవడంతో పలువురు ఆవేదన, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాంప్లెట్ పై ఎన్టీఆర్ బొమ్మ పెడితే బాగుండేదని ఒకరినొకరు గుసగుసలాడుతూ చర్చించుకుంటున్నారు. పాంప్లెట్ పై ఎన్టీఆర్ బొమ్మ లేకపోవటం అధికారుల తప్పిదమా లేక రాజకీయ నాయకుల అహంకారమా అంటూ రాజకీయ విశ్లేషకులు సైతం పెదవి విరుస్తున్నారు. జరిగిన తప్పిదాన్ని వచ్చే నెలలో నైనా సరిదిద్దుకొని ఎన్టీఆర్ బొమ్మను పెడితే బాగుంటుందని పలురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.




# ప్రారంభమైన ఉజ్వల టు పథకము

## - నియోజకవర్గ బిజెపి కన్వీనర్ జి ఆర్ కె.



ఆగిరిపల్లి జూలై 1 ప్రభాతవార్త :ప్రధానమంత్రి ఉజ్వలయోజన-1 పథకంలో షుమారు దేశంలో ఒక కోటి కుటుంబాలకు లబ్ధికే కూరిందని,సోమవారం ప్రధాన మంత్రి ఉజ్వల యోజన -2 పథకమునకు అర్జీలను సమర్పించుకునే అవకాశాన్ని కల్పించడం జరిగిందని నియోజకవర్గ బిజెపి కన్వీనర్ జి ఆర్ కె రంగారావు తెలియజేశారు. దేశంలోని మారుమూల గ్రామాలకు సైతం ఈ పథకాన్ని విస్తరించటం ద్వారా కోట్లాది కుటుంబాలకు మేలు జరగాలనే కోరికతో ప్రారంభించడం జరిగినదన్నారు. సుమారు రు6,500 విలువచేసే గ్యాస్ కనెక్షన్, ఒక సిలిండర్ ఉచితంగా అందజేయడం జరుగుతుంది.ఆ తదుపరి కూడా ప్రతిసంవత్సరం మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు అర్హత ఉన్న ప్రతి ఒక్క కుటుంబం ఈఅకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరుతున్నాను.తగిన పరిజ్ఞానం కలిగిన వారు ఆన్లైన్లో కూడా మీరు అర్జీని సమర్పించుకునే అవకాశం కలదు. ఈ క్రింది లింకును వినియోగించుకొనగలరు http://pmuy.gov.in/ home page లోని పీఎం ఉజ్వల యోజన 2.0 దరఖాస్తును ఎంపిక చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు కొవ్వలి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ కార్యక్రమం

కొయ్యలగూడెం ప్రభాతవార్త జూలై 1 :ప్రభుత్వ ఉద్యోగం అంటే ఎంతో బాధ్యతతో కూడిన పని , ప్రజలకు ఉన్నత అధికారులకు ఓర్పు సహనంతో కూడిన ఉద్యోగం అని పరంపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి అన్నారు . ఈ సందర్భంగా పరింపూడి పంచాయతీ కార్యదర్శి గరికిపాటి శ్రీనివాసరావు గ్రేడ్ 1, పదవి విరమణ కార్యక్రమం రేపల్లెవాడ రోటరీ ఫంక్షన్ హాల్ వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగంలో ఎన్నో ఒడిదుడుకులు తట్టుకుని కుటుంబం కంటే తోటి సహా ఉద్యోగులతో కలిసి ఉంటామని బాధనైనా సంతోషాన్నైనా వారితోనే పంచుకుంటామని, గత నాలుగు నెలల నుండి పరంపూడి పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వర్తించానని ఇక్కడ పదవీ విరమణ కార్యక్రమాన్ని సహుద్యోగులు బంధుమిత్రులతో ఇంత ఘనంగా జరుగుతూ ఉ



న్నందుకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు, సర్పంచులు వార్డు మెంబర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు

# జంగారెడ్డిగూడెంలో పెన్షన్లు పంపిణీ

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంజూరయ్యాయని, పింఛన్లను లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకోవాలని డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు అన్నారు. జంగారెడ్డిగూడెంలోని 18వ వార్డులో సోమవారం పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. లబ్ధిదరాఉల ఇళ్ల వద్దకు వెళ్ళి ఆయన పింఛన్లు అందజేశారు. మున్సిపల్ కమిషనర్ నరేంద్రకుమార్, పట్టణ టీడీపీ అధ్యక్షుడురావూరి కృష్ణ, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మేకా ఈశ్వరయ్య, 17వ వార్డు కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు, పార్టీ నాయకులు కర్రా భాస్కర్, పట్టణ టీడీపీ కార్యదర్శి తూటికుంట రాము, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**రామచంద్రాపురంలో :**

స్థానిక రామచంద్రాపురం 5వ సచివాలయం పరిధిలోని 12, 13, 14వ వార్డులలో పింఛన్ల పంపిణీని టీడీపీ ఉపాధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్ పంపినీ చేశారు. టీడీపీ నాయకులు మండవ




లక్ష్మణరావు, జనసేన పట్టణాధ్యక్షుడు షేక్ పీరూ, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, చెరుకూరి శ్రీధర్, కోరాడ రఘు, పాతూరి అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీనివాసపురంలో :**

మండలంలోని శ్రీనివాసపురం లబ్ధిదారులకు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు, జంగారెడ్డిగూడెం సీఐ పెయ్యల రాజేష్‌లు పంపిణీ చేశారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోనూ, గ్రామాల్లో పింఛన్లు పంపిణీ జరిగింది.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు -ఆర్డీవో అద్దయ్య

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** రానున్న వర్షాకాలంలో గోదావరి వరద నివారణకు, వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టామని జంగారెడ్డిగూడెం ఆర్డీవో కే.అద్దయ్య తెలిపారు. సోమవారం జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడారు. జులై, ఆగ్టు, సెప్టెంబరు నెలల్లో కుకునూరు. వేలేరుపాడు మండలాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టనున్నామని తెలిపారు. నివారణచర్యల్లో భాగంగాజంగారెడ్డిగూడెం ఆర్డీవో ప్రారంభిస్తున్నామని తెలిపారు. వరద ప్రాంతాల్లోని ఆఫీసర్లను నియమిస్తున్నామన్నారు. ప్రతీ మండల చేస్తున్నామన్నారు. గ్రామ స్థాయి నుంఇచ మండల చేస్తున్నామన్నారు. వచ్చే బుధవారం మూడవ తేదిన శాఖల అధికారులతో కోఆర్డినేషన్ కమిటి సమావేశం వేలేరుపాడు మండలాల్లోని ప్రజలకు మూడు నెలల సమయంలో రక్షణ చర్యలకు వరద ప్రభావిత తరలించడానికి కుకునూరులో 78, వేలేరుపాడులో



జులై 1 నుంచి గోదావరి వరద కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ రెండు మండలాలకు ప్రత్యేకంగా స్పెషల్ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు కూడా ఏర్పాటు స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు కుకునూరు, వేలేరుపాడు మ ండలాల్లో వివిధ ఏర్పాటు చేశామన్నారు. కుకునూరు, రేషన్ సిద్ధం చేశామన్నారు. వరదలు వచ్చిన ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు 77& రటాక్టర్లు, కుకునూరులో 42 ఆటోలు, వేలేరుపాడులో 70 ఆటోలను గుర్తించామన్నారు. 11 జనరేటర్లు, రెండు లాంచీలు, 11 నాటు పడవలు, 14 బోట్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న గర్భిణీ స్త్రీలను ముందుగా గుర్తించి వారికి సరైన వైద్య సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. కరెంటుకు అంతరాయం కలగకుండా జనరేటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతీ మండలంలో రాకపోకలు సౌకర్యార్థం ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్‌ల అధికారులను ముందుగా జేసీబీలు తదితర పరికరాలను ఏర్పాటు చేస్తున్నామని ఆర్డీవో అద్దయ్య వివరించారు. ప్రజాప్రతినిధులు వరద ప్రాంతాల్లో అధికారులకు సహకరించాలని ఆర్డీవో అద్దయ్య కోరారు.

## పెన్షన్లు పెంపు దేశంలోనే చారిత్రాత్మక అధ్యాయం

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** పెన్షన్ల పెంపు దేశంలోనే చారిత్రాత్మక అధ్యాయమని, ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు దేశంలోనే సువర్ణ చరిత్ర, సూపర్ సిక్స్ పథకాల్లో మొట్టమొదటి అవ్వతాతలకు, వితంతువులకు, దివ్యాంగులకు పెన్షన్లు పెంచి మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, ప్రధాన మంత్రి నరేంద్రమోడీలకు జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం టీడీపీ,జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీ.రామారావు విగ్రహానికి రావూరి కృష్ణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పట్టణాధ్యక్షుడు రావూరి కృష్ణ, ఏలూరు జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పెనుమర్తి రామ్‌కుమార్‌లు



ప్రసంగించారు. పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, నాయకులు బొబ్బరరాజ్‌పాల్‌కుమార్, చిట్రోజు తాతాజీ, కరుటూరి రమాదేవి, పగడం సౌభాగ్యవతి, రాజాన పండు, మద్దిపాటి నాగేశ్వరరావు, మిడతా పెంటయ్య, అల్లూరి రామకృష్ణ, మారివెట్టి బాల చిట్టెమ్మ, చింతల నాని, షేక్ యాకూబ్, ప్రమీల, వలవల తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి 13వ వార్షికోత్సవం వేడుకలు

కైకలూరు, జూలై 1 (ప్రభాతవార్త) నియోజకవర్గ కేంద్రమైన కైకలూరు పట్టణంలోని భవానమ్మ చెరువు పక్కన, మణికంఠపురంలో కొలువై ఉన్న శ్రీ హరిహరసుతుడైన అయ్యప్పస్వామివారి ఆలయ త్రయోదశ (13వ) వార్షికోత్సవం ఆలయ నిర్వాహకుడు, గురుస్వామి గోపిస్వామి పర్యవేక్షణలో సోమవారం ఘనంగా జరిగింది. ఉదయం స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, లక్ష్మీగణపతి అవాహన, మండప ఆవాహనపూజ, పంచామృత అభిషేకాలు, వస్త్ర, పుష్పాలంకరణ తదితర పూజాదిక్రతువులు ఘనంగా నిర్వహించారు. అనంతరం లక్ష్మీగణపతి హెూమం వైభవంగా జరిగింది. తొలుత ఆలయ ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ వినాయక, సుబ్రహ్మణ్యేశ్వర, మాలికాపురిమాత, పంచముఖ ఆంజనేయస్వామి ఎవార్లకు అర్చకస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీగణపతి హెూమంలో ఆలయ నిర్వాహకులు, గురుస్వామి గోపి స్వామి-నాగశిరోమణ, యాదాల చిన వెంకటనారాయణ రెడ్డిస్వామి) - వెంకట ఆదిలక్ష్మి, కొమ్మాలపాటి వేణుగోపాలరావు-విజయలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఎక్స్‌పైరీ తేదీ చూస్తున్నారా?



మార్కెట్లో ఏ వస్తువు కొన్నా.. దానిపై తయారీ తేదీ, గడువు తేదీలు కచ్చితంగా రాసుంటాయి. అవి ఎప్పుడు తయారయ్యాయి? ఎంతకాలం వరకు వినియోగించడానికి సురక్షితం? అనే విషయాల్ని ఇవి తెలియజేస్తాయి. అయితే వీటితో పాటు షెల్ఫ్‌లైఫ్/ యూజ్ బై అని కూడా కొన్నిటి మీద రాసుంటుంది. చాలామంది ఇది, గడువు తేదీ ఒకటేనేమో అని పొరబడుతుంటారు. కానీ ఈ రెండింటికీ స్వల్ప వ్యత్యాసం ఉందంటున్నారు నిపుణులు. లేబుల్‌ని సునిశితంగా పరిశీలిస్తే ఆ తేడాను ఇట్టే పసిగట్టేయచ్చంటున్నారు. మరి, అదేంటో తెలుసుకుందాం..

**రెండాంటి మధ్య తేడా ఏంటంటే...** మార్కెట్లో కొనే ఉత్పత్తులపై తయారీ, గడువు తేదీలు ఉంటాయన్న విషయం తెలిసిందే! అయితే వీటితో పాటు షెల్ఫ్‌లైఫ్‌ని కూడా ఆయా సంస్థలు లేబుల్‌పై పేర్కొంటాయి. కానీ ఇది, గడువు తేదీ ఒకటేనేమోనని అనుకుంటారు కొందరు. అయితే ఈ రెండింటి మధ్య స్వల్ప వ్యత్యాసం ఉందంటున్నారు నిపుణులు.

**గడువు తేదీ అంటే...** ఒక ఉత్పత్తిని ఎన్ని రోజుల తర్వాత అస్సలు వాడకూడదో తెలియజేసే కాల పరిమితి. ఆ తర్వాత దాని ప్రభావం తగ్గిపోవడమే కాదు.. అది హానికరం కూడా అని దీని అర్థం.

**అదే షెల్ఫ్ లైఫ్ విషయానికొస్తే..** ఉత్పత్తిని తెరిచిన తర్వాత.. దాని లేబుల్‌పై పొందుపరిచిన నియమ నిబంధనలకు అనుగుణంగా సరైన నాణ్యతా ప్రమాణాలతో దాన్ని నిల్వ చేయడం/భద్రపరచడం చేస్తే అది ఎంత కాలం సురక్షితంగా ఉంటుందని తెలియజేసే సూచిక ఇది. ఉదాహరణకు 12ఎం అని ఉంటే.. దానికి 12 నెలల షెల్ఫ్ లైఫ్ ఉందని అర్థం! సాధారణంగా దీన్ని ఉత్పత్తిపై 'యూజ్ బై' లేదా సెల్ బై అనే పదాలతో సూచిస్తారు.

షెల్ఫ్ లైఫ్ దాటినప్పుడు ఒకవేళ గడువు తేదీ మీరకపోయినా ఆయా ఉత్పత్తుల్ని వాడకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు. ఆహారం, మందులు, కాస్మెటిక్స్. వంటి ఉత్పత్తుల్ని ఉపయోగించే క్రమంలో ఈ రెండు తేదీల్ని దృష్టిలో పెట్టుకోవడం ముఖ్యమంటున్నారు. తద్వారా ఆహారం, అందంపై ప్రతికూల ప్రభావం పడకుండా జాగ్రత్తపచ్చంటున్నారు.

**నిల్వ చేయడమూ ముఖ్యమే!...** అయితే మార్కెట్లో కొన్ని ఉత్పత్తి ఏదైనా సరే.. వాటిపై పేర్కొన్న గడువు, షెల్ఫ్ లైఫ్ తేదీలకు అనుగుణంగా మన్నాలంటే దాన్ని నిల్వ చేసే లేదంటే భద్రపరిచే విషయంలో తగిన జాగ్రత్తలు



తీసుకోవాలంటున్నారు నిపుణులు. లేదంటే వాటి నాణ్యత తగ్గిపోయే ఆస్కారం ఉందంటున్నారు ఇందులోసం ఆయా ఉత్పత్తులపై పేర్కొన్న లేబుల్స్‌ని సునిశితంగా పరిశీలించాలంటున్నారు. ఉదా: ఫ్రిజ్‌లో పెట్టే ఉత్పత్తుల్ని లేబుల్‌పై పేర్కొన్న ఉష్ణోగ్రత వద్ద భద్రపరచడం ముఖ్యం అలాగే ఆహారం, మందుల్ని ఫ్రిజ్‌లో లేదంటే బయట ఉంచినా.. సరైన నిల్వ ప్రమాణాల్ని పాటించాలి. □


# కృత్రిమ కాళ్లతో యోగా పాఠాలు !



**భవిష్యత్తుపై ఎన్నో కలలు.. వాటిని సాకారం చేసుకోవాలనే ఆలోచనలతో ఆమె జీవితం అందంగా సాగిపోతోంది. అప్పుడే దురదృష్టవశాత్తూ ఓ ప్రమాదంలో తన రెండు కాళ్లనూ కోల్పోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా అయితే, నిరాశలో కూరుకుపోతారు. జీవితం ఇక ముగిసిపోయిందనుకుంటారు. కానీ, హైదరాబాద్‌కి చెందిన అర్పితా రాయ్ మాత్రం కృత్రిమ కాళ్ల సాయంతో లేచి నిలబడటమే కాదు.. యోగాసనాలూ వేస్తోంది. శిక్షకురాలిగా మారి పదిమందికీ నేర్పిస్తోంది. ఆ స్ఫూర్తి ప్రయాణాన్ని తెలుసుకుందాం.**

కాళ్లు తడవకుండా సముద్రాన్నీ, కన్నీళ్లు కార్చకుండా జీవితాన్నీ దాటలేం.. మరి కష్టమొచ్చిందని జీవన ప్రయాణాన్ని ఆపేస్తే ఎలా? అందుకే, రోడ్డు ప్రమాదంతో ఒక్కసారిగా నా బతుకే తలకిందులైన ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదు. రెండు కాళ్లూ లేకపోయినా నా అంతట నేను లేచి నిలబడగలుగుతున్నా. యోగా టీచర్‌గా మారి మరెంతో మంది జీవితాల్లో స్ఫూర్తి నింపాలనే లక్ష్యంతో సాగుతున్నా. మా స్వస్థలం పశ్చిమ్ బెంగాల్ రాష్ట్రంలోని బ్యారక్‌పూర్. కోల్‌కతాకు 30 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది మా ఊరు. 2006 ఏప్రిల్ 21. ఆ రోజు సాయంత్రం ఇంటికి అవసరమైన సరకులు తేవాలని స్నేహితుడి బండి మీద బయలుదేరా. ఇక కాసేపట్లో గమ్యం చేరుకుంటాం అనుకుంటుండగా వేగంగా వచ్చిన ఓ బైక్ మమ్మల్ని గుద్దేసింది. ఆ వేగానికి రోడ్డు మీద పడిపోయాం. ఆ వెనకే వస్తోన్న లారీ నా రెండు కాళ్లమీదుగా వెళ్లడంతో నుజ్జయి పోయాయి. వెంటనే ఓ హాస్పిటల్‌కి తీసుకెళ్తే ప్రాథమిక చికిత్స చేసి, పెద్దాసుపత్రికి పంపించారు. అయితే, రెండు కాళ్లకూ ఆపరేషన్ చేయాలంటే లక్షల్లో డబ్బులు కావాలన్నారు. నాకంటే ఏడాది పెద్దయిన అన్నయ్యే మా కుటుంబానికి ఆధారం. చాలా కష్టపడితేనే కానీ డబ్బులు సర్దుబాటు కాలేదు. ఇందుకు పన్నెండు రోజుల సమయం పట్టింది. ఈలోగా గాంగ్రిన్ ఇన్ఫెక్షన్ ఎనభై శాతం ఒంటికి పాకేసింది. వాస్తవానికి ప్రమాదం జరిగిన వెంటనే శస్త్రచికిత్స చేస్తే ఒక కాలైనా ఉండేదేమో! కానీ రెండు కాళ్లూ మోకాలి కింది వరకూ తీసేయాల్సి వచ్చింది. మత్తు దిగాక విషయం తెలిసి గుండెలవిసేలా ఏడ్చా. కానీ, ఫలితం ఉండదని అర్థ మైంది. ఆపై నాలుగు నెలలకు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యా.

**ఎవరి మీదా ఆధారపడొద్దని...** అందరు ఆడపిల్లల్లానే నాకూ కొన్ని కలలు ఉండేవి. ఎయిర్ హోస్టెస్‌గానో, మోడల్‌గానో రాణించాలని అనుకునేదాన్ని. ఆ దిశగా దారులు వేసుకుంటోన్న సమయంలోనే ఈ యాక్సిడెంట్ అంతా తలకిందులైంది. కొందరు జాలి చూపించేవారు. ఇంకొందరేమో నేనెప్పటికీ కుటుంబానికి భారమే అంటూ నిట్టూర్పులు విడిచేవారు. ఇవన్నీ నా మనసుకి బాధ కలిగించేవి. అయినా, ఎన్నాళ్లిలా ఏడుస్తూ కూర్చుంటా.. అందుకే నెమ్మదిగా వాస్తవాన్ని అంగీకరించడం మొదలుపెట్టా. వైద్యులు నా శరీరాకృతి దెబ్బతినకుండా ఉండటానికి రోజూ ఓ గంట నిలబడమన్నారు. పంటిబిగువునన బాధను భరిస్తూ చాలా కష్టంగా అలవరుచుకున్నా. మామూలు మనిషిని కావడానికి చక్రాల కుర్చీలోనే వెళ్లి ఉద్యోగ ప్రయత్నాలు చేశా. చివరికి ఓ కాల్ సెంటర్‌లో చేరా. నాకు ఇతరులపై ఆధారపడటం ఇష్టం ఉండేది కాదు. దీనికోసం నా శరీరం ఫ్లెక్సిబుల్‌గా ఉండాలని భావించా. ఇందుకు యోగా ఉపయోగపడుతుందని చెప్పడంతో కృత్రిమ కాళ్లతో సాధన చేయడం ప్రారంభించా.



**ఫొటోల్లో కాళ్లు కనిపించకుండా..** అంతా నీవల్ల కాదన్నారు. కానీ, ప్రయత్నలోపం ఉండకూడదని గట్టిగాఅనుకున్నా. మొదట చిన్నగా ఆరంభించా. ఆపై కిష్టమైె ఆసనాలూ వేయగలిగా. కొన్ని భంగిమ్మర వేయడం సాధారణ వ్యక్తులకైనా కష్టమే. అలాంటి వాటిపైనా నేను పట్టు సాధించగలగడం చూసి అంతా ఆశ్చర్యపోయేవారు. వాటిని ఇన్‌స్టాలో పోస్ట్ చేసేదాన్ని కొత్తల్లో నా కాళ్లు కనిపించకుండా స్కర్ట్‌లు, వదులు పానయంటు వేసుకుని ఉన్న ఫొటోలను మాత్రమే క్రాప్ చేసి అప్‌లోడ్ చేసేదాన్ని కానీ, తరవాత నన్ను నేను అంగీకరించగలిగితేనే ఇతరులూ ఇష్టపడతారని అర్థం చేసుకున్నా. అంతా అభినందించడంతో నాలో మరింత ఉత్సాహం వచ్చింది. నేనూ ఇతరులకూ బోధించ గలనన్న నమ్మకం వచ్చాక ఉపాధ్యాయ కోర్సులు చేశా. తరవాత యోగా టీచర్ ఉద్యోగం కోసం హైదరాబాద్ వచ్చి స్థిరపడ్డా. అలా 2019 నుంచి ఔత్సాహికులకు యోగా పాఠాలు నేర్పించడం ఆరంభించా. ఒకరిద్దరితో మొదలైన ఈ తరగతుల్లో కొవిడ్ ముందు నాటికి ఇద్దరు దివ్యాంగులతో సహా పాతికమంది విద్యార్థులు ఉండేవారు. వారీ విషయాన్ని మరికొంతమందితో చెప్పడంతో క్రమంగా ఆసంఖ్యపెరిగింది. అయితే, నేనిప్పుడు వినియోగిస్తున్న కృత్రిమ కాళ్లు మాన్యువల్ రకాలు. మైక్రోప్రాసెసర్, అండ్ అడ్వాన్స్‌డ్ లింబ్స్ ఖరీదైనవి కావడంతో ఇప్పటివరకూ కొనుక్కోలేక పోయా. భవిష్యత్తులో వాటి సాయంతో మరిన్ని అద్భుత ప్రయోగాలు చేయగలుగుతానని నమ్ముతున్నా. మరో పక్క యోగా సైకాలజీ, గైడెడ్ మెడిటేషన్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులు పూర్తి చేశా. ఓ కార్పొరేట్ కంపెనీలో పుల్‌టైమ్ ఉద్యోగం చేస్తున్నా. మరో పక్క సాధారణ వ్యక్తులతో పాటు ప్రత్యేక అవసరాలున్న చిన్నారులూ, దివ్యాంగులు, కృత్రిమ కాళ్లతో నడిచే వ్యక్తుల కోసం ప్రత్యేకంగా తరగతులు నిర్వహిస్తున్నా. సెంట్రల్ రిజర్వ్‌డ్ పోలీస్‌ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) పోలీసులకూ వర్క్‌షాపులు నిర్వహించా. దేశవిదేశాల్లోని వారికీ ఆన్‌లైన్ కాలేజీ, యోగా సమావేశాల్లో మోటివేషన్ స్పీచ్‌లనూ ఇస్తున్నా. □

# వానల్లో పెద్దవాళ్ల కోసం !

ఇంట్లో అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్యల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు మారుతున్న సీజన్ తగ్గట్లుగా జాగ్రత్తలు తీసుకొంటూ పరిరక్షించాలి. వర్షాకాలంలో వారినెలా సంరక్షించాలో చూద్దాం.



✦ కాచి చల్లార్చిన లేదా గోరువెచ్చని నీటిని తరచూ తీసుకోవడం అలవాటు చేయాలి. సాధారణ వర్షా కాలంలో నీటి ద్వారా కలరా, టైఫాయిడ్, డయేరియా వంటి అనారోగ్యాలు దరి చేరే ప్రమాదం ఉంది. దీని నిరోధించాంటే వేడి నీటిని మాత్రమే తాగాలి. స్నానానికి కూడా గోరువెచ్చని నీటిని ఏర్పాటు చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు ఉండాలి. రయిన్‌కోటు వంటి ఏర్పాట్లు ఉండేలా జాగ్రత్త పడాలి.

✦ వ్యాధులెక్కువగా ప్రబలే సీజన్ కావడవంతో వ్యాధినిరోధక శక్తిని పెంచేలా ఆహారాన్ని అందించాలి. వాతావరణంలో మార్పులు, అతి చల్లదనం. తరచూ చినుకుల్లో తడవడంవల్ల జలుబు, జ్వరం దగ్గు బాధిస్తాయి. వీటికి దూరంగా ఉంచాలంటే గింజధాన్యాలు, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించాలి. వాతావరణంలో మార్పులు అతి చల్లదనం, తరచూ చినుకుల్లో తడవడంవల్ల జలుబు, జ్వరం, దగ్గు బాధిస్తాయి. వీటికి దూరంగా ఉంచాలంటే గింజధాన్యాలు, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని ఇవ్వాలి. తీపి, నూనె పదార్థాలు, ప్రాసెస్డ్ ఫుడ్‌కు దూరంగా ఉంచాలి. ఇంటి భోజనానికి పెద్దపీట వేసేలా చూడాలి. తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు సహా పీచు ఎక్కువగా ఉండే ఆహారానికి ప్రాధాన్యతనివ్వాలి. దీంతో జీర్ణశక్తి మెరుగుపడుతుంది. త్వరగా అనారోగ్యాలు దరిచేరవు.

✦ వీరు విశ్రాంతి తీసుకునే గది, దాని చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉండాలి. గదికి సమీపంలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తపడాలి. లేదంటే వాటిపై దోమలు పెరిగే ప్రాదం ఉంది. గదిలో వెలుతు ఉండేలా చూడాలి. ఇండోర్ ప్లాంట్స్ పెంపకం మంచిది. వీరు నిద్రపోయే గది వెచ్చగా ఉంటే రక్తప్రసరణ మెరుగ్గా ఉంటుంది. దోమ లెక్కువగా ఉండే ప్రాంతమైతే ఈ సీజన్‌లో కిటికీలకు నెట్ వేయడం మంచిది. లేదంటే దోమకాటు కూడా తీవ్ర అనారోగ్యాలకు దారి తీస్తుంది. □

# ఆకుకూరల గంజి



అద్భుత రుచి ఆకు కూరల్లో రాణీ లాంటిది బచ్చలి. ఇది ఏ కాలంలోనైనా దొరుకుతుంది. కనుక ఎప్పుడంటే అప్పుడు తినొచ్చు. మనం పప్పు, టొమాటోలతో కలిపి చేస్తే.. వేరే వేరే రాష్ట్రాల్లో వేరేవేరే విధాల్లో వండుతారు. ఉత్తరాఖండ్ వాసులు 'కాఫులీ' పేరుతో చేస్తారు. పేరు బాగుంది కదూ! రుచీ సూపరే. ఎలా చేస్తారంటే. . కడాయిలో రెండు చెంచాల నూనె వేసి.. వేడయ్యాక.. ఆవాలు, ఎండుమిర్చి కచ్చాపచ్చా దంచిన వెల్లుల్లి వేయాలి. ఆవాలు చిటపటలాడాక. ఉల్లిపాయ ముక్కలు, ఉప్పు, బచ్చలికూర పేస్టు వేయాలి. కాస్త వేగాక.. రెండు చెంచాల నెయ్యి వేయాలి. కాస్త వేయించి.. రెండు చెంచాల గంజి పోయాలి. దగ్గరగా అయ్యాక.. తగినంత కారం, ఉప్పు వేసి.. ఇంకో నిమిషం ఉంచి దించేయాలి. అందులో అర కప్పు మీగడ వేస్తే.. ఘుమఘుమలాడే 'కాఫులీ' సిద్ధమై పోతుంది. ఇది అన్నం, రొట్టెలు.. ఎందులోకైనా బాగుంటుంది. ఇదెంతో ఆరోగ్యకరమైన వంటకం అంటారు ఆహార నిపుణులు. రుచీ, ఆరోగ్యం రెండూ కావాలంటే ఇలాంటివి తింటుండాలి. పైగా చేయడం కూడా చాలా తేలిక. నచ్చితే మీరూ చేసి చూడండి. □

# లుక్ మార్చేద్దామా !



యువత అంటేనే సరదాలు, ఫ్యాషన్‌లు. తరచూ ఏదో ఒక పార్టీ ఉండనే ఉంటుంది. ఇలాంటప్పుడు అందరిలోనూ స్టైలిష్‌గా కనిపించాలని చేసే ప్రయత్నాలు ఒక్కోసారి సంతృప్తినివ్వవు. ఇలాంటప్పుడు ఈ చిట్కాలు పాటించి చూడమంటున్నారు నిపుణులు.

◆ పార్టీలకు ఎప్పుడూ ఒకే తరహా డ్రెస్సింగ్ స్టైల్ కచ్చితంగా బోర్ కొట్టేస్తుంది. ఫ్యాషన్ ట్రెండ్స్‌లో కాలానుగుణంగా వచ్చే మార్పుల్ని పసిగడితే చాలు. మీరు అప్‌టూడేట్‌గా ఉన్నట్లే. రానున్నవన్నీ వానలే కాబట్టి కాస్త ముదురు రంగుల్ని పూల డిజైన్లనీ ఎంచుకోండి. ఇవి పగటి పూటకైతే బాగుంటాయి. సంప్రదాయ కార్యక్రమాలకు పెప్లమ్ టాప్ లాంగ్ స్కర్ట్ చక్కటి ఎంపిక. రాత్రిళ్లు జరిగే వేడుకల్లో బ్లాక్ కో ఆర్డ్ సెట్ ధరించి గోల్డ్ మెటాలిక్ బెల్ట్ పెట్టేస్తే చాలు. మీ లుక్ అదుర్స్. లేదంటే గోల్డ్, సిల్వర్ షైనింగ్ లాంగ్‌గౌన్, దానికి జతగా లాంగ్ ఫ్లోరల్ ప్రింటెడ్ టాప్ కూడా వేసుకోవచ్చు.

◆ చాలామంది దుస్తుల మీద పెట్టిన శ్రద్ధ చెప్పుల మీద పెట్టరు. మీరూ ఆ తరహానే అయితే మారాలిననందే. వస్త్రధారణకు తగ్గట్టుగా చెప్పులను ఎంపిక చేసుకోవాలి. ప్యాంటు, షార్టులు వేసుకున్నప్పుడు బూట్లు, స్నీకర్స్ బాగుంటాయి. అలాగే డ్రెస్‌ల మీదకు హీల్స్ బాగా నప్పుతాయి. మీరు కట్టుకున్నవి సంప్రదాయ రకాలైతే జ్యూతీలకు మించినవి లేవు.

◆ దుస్తులెంత ఆకర్షణీయంగా ఉన్నా.. కాస్తయినా మేకప్ చేసుకోకపోతే ఇబ్బందే ఇప్పుడు గ్లాసీ, నేచురల్ మేకప్‌లే ట్రెండ్. వాటికోసం సింపుల్ ప్రొడక్ట్స్ వచ్చేశాయి. అలాంటివి ఎంచుకోండి అలాగే పెదాలకు లిప్‌స్టిక్, కళ్లకుకాజల్ మాత్రం మరచిపోకండి. □

# వీర హనుమ



సామర్థ్యం రామభక్త హనుమంతుడికి మాత్రమే ఉందని అందుకు పురికొల్పారు. ఇక మారుతి తన శక్తిని మననం చేసుకుని, వానరులకు ధైర్యం కలిగించేలా మహా రూపం ధరించాడు. ఒక దూత పాటించాల్సిన ఉత్తమ లక్షణాలను సముద్రాన్ని దాటడంలో చూపాడు. అతిథ్యం స్వీకరించమని కోరిన మైనాకుణ్ణి సున్నితంగానే తిరస్కరించి, ఆపై దీవించి సంతృప్తిపరిచాడు. కార్యదక్షతను పరీక్షించడానికి వచ్చిన నాగమాత సురసు యుక్తితో మెప్పించి ఆశీర్వాదం పొందాడు. తన వేగాన్ని నిరోధించబోయిన సింహికను సంహరించాడు. లంకలో అడ్డొచ్చిన లంకినిని దండించి, సీతమ్మ చెంతకు వెళ్లాడు. చూడగానే కంగారు పడక ఆమేనని తేల్చుకుని ధైర్యమిచ్చేలా శుభవచనాలు పలికాడు. శ్రీరాముడి దూతనని పరిచయం చేసుకుని రామయ్య గుర్తులు చెప్పి సీతమ్మ ఆశలకు జీవం పోశాడు. ఆమె వెలిబుచ్చిన సంశయాలకు చాలా వినయంగా 'అమ్మా! ఇటువంటి పనులకు అతి మామూలువారిని పంపిస్తారు. అతి సామాన్యుణ్ణి నేను. సుగ్రీవుడి దగ్గర నాకంటే అధికులు, నాతో సమానులు ఉన్నారే గానీ నాకంటే తక్కువ ఎవరూ లేరు. త్వరలోనే రామలక్ష్మణులు వానరసేన సమేతంగా లంకపై దండెత్తి రావణ సంహారం చేస్తారని సీతమ్మకు భరోసా కలిగించాడు. కార్యసాధనుడు ఎలా ఉండాలో చూపించాడు. రావణాసురుడి పుత్రుణ్ణి, మంత్రి ప్రహస్తుడి కుమారుణ్ణి అడ్డొచ్చిన వారిని సంహరించాడు. చాకచక్యంగా వ్యవహరించి రామణసభకు చేరుకుని లంకేశుడుకి రామ హెచ్చరికలు వినిపించి, రాక్షసుల ఆగడాలను తిప్పికొట్టి మరొక్కసారి సీతమ్మకు అభయం కల్పించాడు. ఆమె ఆశీర్వాదం తీసుకుని ఇవతలి ఒడ్డుకు చేరుకున్నాడు. 'చూశాను సీతమ్మను'.. అనే ఒక్క మాటతో జాంబవ, సుగ్రీవ, అంగద వానర సైన్యానికి ఉత్సాహం కలిగించి, రామలక్ష్మణులకు ఉపశమనం కలిగించాడు. ఇలా సుందరకాండలో అడుగడుగునా వీరత్వం, సమయస్ఫూర్తి, వినయవిధేయుతలు ప్రదర్శించి వినయ విధేయ వీర హనుమగా నిలిచాడు. □

ఆధ్యాత్మికం

# నీటి పరి శుభ్రతకు ..



తాగ డానికి, వంటకు ఉపయోగించే నీళ్ల పరిశుభ్రంగా ఉంటేసగం జబ్బులు రావు. నీటి కాలుష్యాన్ని నివారించడానికి వాటర్ క్యాన్ తెప్పించుకుంటాం కదా! దానికి వాటర్ డిస్పెన్సర్ బిగిస్తే నీళ్ల పరిశుభ్రంగా ఉంటాయి. వంపడం తేలికవు తుంది. పనయ్యాక తీసి ఇంకోదానికి అమర్చవచ్చు. ఇది మేలురకం ప్లాస్టిక్‌తో రూపొందిచ్చారు హానికరం కాదు. దీన్ని శుభ్రపరచ దమూ సులువే. □

# ఆరోగ్యానికి 'సూపర్ సిక్స్'

**ఆహారం ప్రపంచంలో అత్యున్నతమైనవిగా. సూపర్‌ఫుడ్స్‌కి పేరు. అసలు వీటిని ఎవరు, ఎప్పుడు ప్రచారంలోకి తెచ్చారో తెలియదు కానీ ఈ జాబితాలో చాలానే ఉన్నాయి. అకైబెర్రీ, అవకాడో, కాలే, మాచా వంటివి ఎక్కువగా ఆదరణ పొందుతున్నాయి. వీటిల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలం. అయితే, అదే స్థాయిలో న్యూట్రియంట్లను నింపుకొన్ని దేశీయన సూపర్‌ఫుడ్స్ ఏంటో చూద్దాం.**

**సూపర్‌ఫుడ్స్..** ఈ మధ్యకాలంలో బాగా వినబడుతోన్న పదం. వీటిల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయనీ, దీర్ఘకాలిక వ్యాధుల్ని అదుపులో ఉంచుతాయనీ చెబుతున్నారు. అలాంటి వాటిల్లో ఎక్కువగా విదేశీ రకాలే కనిపిస్తున్నాయి కానీ, వాటికి దేశీయ ప్రత్యామ్నాయాలూ ఉన్నాయంటారు పోషక నిపుణులు.

**అకై బెర్రీ-ఉసరి..** చూడడానికి అచ్చం నల్లనద్రాక్షలా ఉండే అకై బెర్రీ, ఉసిరి రెండు ఒకే రకమైన ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉన్న శక్తివంతమైన సూపర్‌ఫుడ్‌లు. విటమిన్ సి నిల్వల్లో అకై బెర్రీని మించిన ప్రయోజకారి ఉసిరి. దీంతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. పైగా ఉసిరిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలూ నిండుగా ఉంటాయి. ఇది దీర్ఘకాలిక వ్యాధుల్నే కాదు.. కాలేయ ఆరోగ్యం, అధికబరువుని తగ్గించడంలోనూ కీలకంగా పనిచేస్తుంది.





**మాచా మునగ ...** మాచా అనేది నీడలో పెరిగే లేత తేయాకుని సంప్రదాయ పద్ధతుల్లో చేసే పొడి. తీపి, చేదు, వగరు కలగలిపిన రుచిలో ఉండే దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. ఇవి సెల్ డ్యామేజీని నిరోధించడంతోపాటు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడంలోనూ కీలకంగా పనిచేస్తాయి. దీనికి భారతీయ ప్రత్యామ్నాయాన్ని మునగాకు అందిస్తుంది. ఇందులో కీలక విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లతో పాటు తోణ శక్తినిందించే గుణాలూ ఎక్కువే. అందుకే దీన్ని పోషకాల పవర్‌హౌస్ అని పిలుస్తారు.

**చియా సీడ్స్-సబ్జాగింజలు..** చియా గింజల్నే మెక్సికన్ సీడ్స్ అని కూడా అంటారు. వీటిల్లో ఫైబర్, ఒమేగా–3 సమృద్ధిగా ఉంటాయి. ఒంట్లో వ్యాధినిరోధకతను పెంచుతాయి. ఈ గింజలు జిగురుగా ఉండటం వల్ల వీటినెక్కువగా స్మూతీలు, సాధారణ పుడ్డింగ్‌లను చిక్కబరచడానికి వాడతారు. అయితే వీటి కంటే ఖరీదు తక్కువగా ఉండే సబ్జా గింజల్ని దేశీయ సూపర్‌ఫుడ్‌గా వినియోగించొచ్చని అంటున్నారు నిపుణులు. ఎక్కువ ప్రొటీన్, తక్కువ కెలోరీలు ఉన్న ఇవి ఒంట్లో వేడిని నియంత్రించడంతోపాటు అవసరమైన శక్తినీ ఇస్తాయి. ఈ గింజల్లో ఐరన్ ఫైబర్ పుష్కలంగా ఉండి జీర్ణవ్యవస్థ పనితీరునీ మెరుగుపరుస్తాయి.



**కాలే- పాలకూర ...** కాలే సూపర్ ఫుడ్ మాత్రమే కాదు. వంటకాలకు ప్రత్యేక రుచినీ అందిస్తుంది. దీనికి ప్రత్యామ్నాయం అదే విధమైన పోషకాలు, రుచితో ఊడిని ఇండియన్ సూపర్‌ఫుడ్ పాలకూర. విటమిన్ ఎ,సి,కెలతో పాటు ఇనుము, కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంది. బచ్చలికూర కూడా కాలేకు గొప్ప ప్రత్యామ్నాయంగా పనిచేస్తుంది. అదే విధమైన ఆరోగ్య ప్రయోజనాలనూ, రుచినీ అందిస్తుంది.



**క్వినోవా- ముతక గోధుమ రవ్వ ...** ప్రొటీన్, ఫైబర్‌లు ఎక్కువ ఉండే క్వినోవాను తీసుకోవడం మంచిదే కానీ, దానికి ప్రత్యామ్నాయంగా ముతక గోధుమ రవ్వనూ వాడుకోవచ్చు. ఇందులో మెగ్నీషియం, ఐరన్, బి విటమిన్లతో పాటు ప్రొటీన్, ఫైబర్, పలు రకాల ఖనిజ లవణాు దండిగా ఉంటాయి. క్వినోవాలనే ముతక గోధుమ రవ్వ కూడా తొమిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలతో కూడిన పూర్తి ప్రొటీన్ ఆహారం. శాకాహారులు మంచి ఎంపిక.



**మకా వేర్లు :** పెరూ దేశానికి చెందిన మకా వేర్లు అంతర్జాల ట్రెండింగ్ ఆహారాల్లో సూపర్‌ఫుడ్‌గా దూసుకుపోతున్నాయి. ఇవి మెనోపాజ్ దశలో హార్మోన్ల అసమతుల్యతను సరిచేయగలవు. మెదడు ఆరోగ్యాన్నీ, జీవనక్రియల్నీ మెరుగుపరుస్తాయి. మన దేశంలో దొరకడం కాస్త కష్టమే. లభించినా ఖరీదు ఎక్కువే. అయితే దీనికి ప్రత్యామ్నాయంగా శతావరిని వాడొచ్చు. దీన్నే ఆస్పరాగస్ అని కూడా అంటారు. ఇది మాకా వేర్లకంటే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో ప్రొటీన్, కార్బోహైడ్రేట్స్ థయామిన్, విటమిన్ సి.ఇ.కె. క్యాల్షియం, ఇనుము మాంగనీస్ వంటి పోషకాలు ఎక్కువ. ఒత్తిడి, కుంగుబాటుల్ని అదుపులో ఉంచుతుంది. అజీర్తి, గుండెల్లో మంట మూడ్ స్వింగ్స్ వంటివాటిని తగ్గి)స్తుంది. □



# వరల్డ్‌కప్ ఆఫ్ ది టోర్నీగా 12 మంది

## అత్యధికంగా భారత్ నుండి ఆరుగురికి స్థానం

### అఫ్ఘానిస్థాన్ నుండి ముగ్గురు ఎంపిక



**ఢిల్లీ:** ఇటీవల దిగ్విజయంగా ముగిసిన ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9లో టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రటించింది. ఈ ఎడిషన్‌లో వివిధ దేశాలకు చెందిన జట్లు నుండి టీ 20 వలర్డ్ కప్ టోర్నీలో ప్రతిభ కనపరచిన మొత్తం 12 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. ఇందులో అత్యధికంగా టీమిండియాకు చెందిన ఆరుగురు ప్లేయర్లు ఉండటం విశేషం. తర్వాత ఆఫ్ఘనిస్థాన్ జట్టు నుండి ముగ్గురు ఆటగాళ్లు ఉన్నారు. ఇంకా వెస్టిండీస్, ఆస్ట్రేలియా,దక్షిణాఫ్రికా నుండి ఒక్కొక్క రు ఉన్నారు. టీమిండియా నుండి కెప్టెన్ రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్థిక్ పాండ్య, అక్షర పటేల్, జస్ప్రిత్ బుమ్రా, అర్షదీప్ సింగ్‌కు టోర్నీ ఆఫ్ ది టీమ్‌లో స్థానం దక్కిందిన వీరితో పాటు రషీద్ ఖాన్, ఫజల్లా ఫరూకీ, అన్రీచ్ నోకియా, మార్కస్ స్టోయినిస్, నికోలస్ పూరన్, రహ్మానుల్లా గుర్బాజ్ ఉన్నారు. కాగా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఈ టోర్నీలో అదరగొట్టాడు. అటు కెప్టెన్‌గా, ఇటు బ్యాటర్‌గా రెండు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాడు. ఈ టోర్నీలో ఆడిన 8 మ్యాచ్‌ల్లో 157.70 స్ట్రైక్ రేట్‌తో 257 పరుగులు చేశాడు. అందేలో 3 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ముఖ్యంగా సూపర్-8లో ఆస్ట్రేలియాపై ఆడిన మ్యాచ్‌లో 41 బంతల్లో 92 పరుగులతో ఇన్నింగ్స్ టోర్నీలోనే హైలెట్‌గా నిలిచింది. టిమిండియా ఆల్ రౌండర్ హార్థిక్ పాండ్య ఫైనల్ మ్యాచ్‌లో ఏకంగా హీరో అయ్యాడు. ఈ టోర్నీలో ఆల్ రౌండర్‌గా తన పాత్ర అద్భుతంగా పోషించాడు. 144 పరుగులు బాదాడు. అంతే కాకుండా బౌలింగ్‌లోనూ రాణిస్తూ 11 వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో వరల్డ్ కప్ టోర్నీలో 100+పరుగులు, 10+వికెట్లు తీసిన ఏకైక భారత్ ప్లేయర్‌గా పాంద్య నిలిచాడు. అలాగే ఆఫ్గనిస్థాన్ ప్లేయర్ రహనుల్లా గుర్బాజ్ ఈ టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్‌గా నిలిచాడు. ఆఫ్గనిస్థాన్‌కు శుభారంభాలు అందిసూన మంచి స్కోర్లు నమోదు చేశాడు. ఆఫ్గన్ ఆడిన 8 మ్యాచ్‌ల్లో 281 పరుగులు చేసి టాప్‌లో నిలిచాడు. వెస్టిండీస్‌కు చెందిన నికోలస్ పూరన్ ఆ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు తమ జట్టు సెమీస్‌కు చేరకపోయినా, గ్రూప్ దశలో పూరన్ ఆకట్టుకునే ప్రదర్శన చేశాడు. ఈ టోర్నీలో 228 పరుగులతో రాణించాడు. ఆఫ్గనిస్థాన్‌పై 98 పరుగులు ఇన్నింగ్నే ఈ టోర్నీలో అత్యధిక వ్యక్తిగత స్కోర్‌గా ఉంది. భారత్ కు చెందిన మిస్టర్ 360 ప్లేయర్ సూర్య కుమార్ యాదవ్ టీమిండియాకు మిడిలార్డర్‌లో కీలకంగా మారాడు. ఈ టోర్నీలో 199 పరుగులతో రాణించాడు. ముఖ్యంగా సెమీస్‌లో ఇంగ్లండ్‌పై 47 పరుగుల ఇన్నింగ్స్ జట్టుకు ఎంతో ఉపయోగపడింది. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ మార్కస్ స్టోయినిస్ బ్యాట్, బంతితో ఆకట్టుకున్నాడు. ఏకంగా 164 స్ట్రైక్ రేట్‌తో 169 పరుగులు చేశాడు. ఇటు బౌలింగ్ లోనూ స్టోయినిస్ తన మార్క్ చూపించాడు. బంతితో రాణిస్తూ 10 వికెట్లు పడగొట్టాడు. భారత్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ కీలకమైన మ్యాచ్‌ల్లో జట్టును ఆదుకున్నాడు. సెమీస్‌లో ఇంగ్లండ్‌పై 3 వికెట్ల ప్రదర్శనతో అదరగొట్టిన అక్షర్, ఫైనల్‌లో జట్టు ఆపదలో ఉన్నప్పుడు బ్యాటింగ్‌కు దిగాడు. ఈ మ్యాచ్‌లో 47 పరుగులు బాది జట్టు మంచి స్కోర్ సాధించడంలో కీలకమయ్యాడు. మొత్తంగా 92 పరుగులు, 9 వికెట్లు పడగొట్టాడు. ఆఫ్గనిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ నేతృత్వంలోని జట్టు ఈ టోర్నీలో అద్భుతాలు సృష్టించింది. కెప్టెన్సీలో ఆకట్టుకున్న రషీద్ బౌలర్‌గానూ తన కర్తవ్యం నిర్వర్తించాడు. ఈ టోర్నీలో 14 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. టీమిండియా ఛాంపియన్‌గా నిలవడంలో జస్ప్రిత్ బుమ్రా కీలక పాత్ర పోషించాడు. జట్టుకు అవసరమైనప్పుడల్లా నేనున్నా అంటూ బ్రేక్ ఇచ్చాడు. ఈ టోర్నీలో 4.17 ఎకనమీతో బౌలింగ్ చేసి 5 వికెట్లు నేలకూల్చాడు. దీంతో బుమ్రాకు మ్యాన్ ఆఫ్ టోర్నీ అవాడ్డు దక్కింది. భారత్‌కు చెందిన మరో పేసర్ గన్ అర్షదీప్ సింగ్ టీమిండియా తరపున ఈ టోర్నీలో అత్యధిక వికెట్లు పడగొట్టాడు. 7.16 ఎకనమీతో 17 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. ఇక ఆఫ్గనిస్థాన్ బౌర్ ఫజల్లా ఫరూకీ టోర్నీలో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా అర్షదీప్‌తో సమానంగా నిలిచాడు. ఫరూకీ ఈ టోర్నీలో 17 వికెట్లు పడగొట్టి ఆఫ్గనిస్థాన్ విజయాల్లో కీలకంగా మారాడు.

## రాయల్ ఛాలెంజర్స్ కోచ్‌గా దినేశ్ కార్తిక్



**ఢిల్లీ:** రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 కోసం తమ జట్టులోన మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మాజీ ప్లేయర్ దినేశ్ కార్తిక్‌ను రాయల్ ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ కోచ్‌గాను, మెంటార్‌గా నియమిస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి సోమవారం ఈ విషయాన్ని ప్రకటించింది. 'మా కీపర్‌కు మళ్లీ జట్టులోకి స్వాగతం. దినేశ్‌ను ఇప్పటి నుండి కొత్త రోలలో చూడబోతున్నారు. క్రికెట్ నుండి మనిషిని దూరం చేయవచ్చు కానీ, మనిషి నుండి క్రికెట్‌ను కాదు. మా జట్టు బ్యాటింగ్ కోచ్, మెంటార్‌గా ఎంపికయ్యాడు. అతడు మా జట్టులో 12వ మెంబర్' అని రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు యాజమాన్యం పేర్కొంది. కాగా దినేశ్ కార్తిక్ 2024 ఐపీఎల్ సీజన్‌లోనే ఆటకు రిటైర్మెంట్ ప్రకటించాడు.

## 6 నుండి జింబాబ్వేతో టి 20 సిరీస్

### టీమిండియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 ముగిసిన వారం రోజుల్లోనే టీమిండియా మరో సిరీస్‌కు సిద్ధమైంది. ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌కోసం భారత్ క్రికెట్ జట్టు జింబాబ్వే పర్యటించనుంది. జింబాబ్వే క్రికెట్ జట్టుతో తలపడే టీమిండియాకు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ వ్యవహరించనున్నాడు. ఈ నెల 6వ తేదీ నుండి ఈ పర్యటన మొదలు కానుంది. జింబాబ్వేలోని హరారే వేదికగా ఈ నెల 6, 7, 10, 13, 14 తేదీల్లో ఆ దేశ జట్టుతో మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సీరిస్ కోసం సీనియర్లు హార్థిక్ పాండ్య, సూర్య కుమార్ యాదవ్, రుషిబ్ పంత్, అక్షర్ పటేల్‌కు విశ్రాంతి కల్పిస్తూ టీమిండియా జట్టు సెలక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. ఇక రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాలు రిటైర్మెంట్ ప్రకటించారు. దీంతో వారిని జింబాబ్వేతో తలపడే భారత్ జట్టులో పరిగణలోకి తీసుకోలేదు. ఈ నేపథ్యంలో సీనియర్ల గైర్హాజరీతో శుభమన్ గిల్ టీమిండియా కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇక వరల్డ్ కప్ ట్రావెలింగ్ రిజర్వ్ ప్లేయర్లలోని రింకూ సింగ్, ఆవేశ్ ఖాన్, ఖలీల్ అహ్మద్ ఈ సిరీస్‌కు ఎంపికయ్యారు. వరల్డ్ కప్ జట్టులోని సభ్యులు యశస్వి జైస్వాల్, శివమ్ దూబే, సంజు శాంసన్ కూడా ఈ పర్యటనకు ఎంపికయ్యారు. అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, తుషార్ దేశ్‌పాండే క్త్తొగా జట్టులోకి వచ్చారు.

## భారత్ చేతికి టెస్ట్ ట్రోఫీ

### 10 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా చిత్తు




**ఢిల్లీ:** దక్షిణాఫ్రికా మహిళలతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో 10 వికెట్ల తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది. బెంగుళూరులోని చెపాక్ వేదికగా జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో చివరి రోజు సోమవారం దక్షిణాఫ్రికా విధించిన 37 పరుగులు స్వల్ప లక్ష్యాన్ని భారత్ మహిళల జట్టు వికెట్ నష్టపోకుండా ఛేదించింది. షెఫాలీ వర్మ 24 పరుగులు, సతీష్ 13 పరుగులతో నాటౌట్‌గా నిలిచ మ్యాచ్‌ను ఫినిష్ చేశారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి కంగా 603 పరుగుల భారీ స్కోర్ చేసింది. భారత్ బ్యాటర్లలో షఫాలీ వర్మ 205 పరులుగులతో డబుల్ సెంచరీ చేసి చెలరగగా, స్మృతి మంధాన 146 పరుగులు, రిచా ఘోష్ 86 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడారు. అనంతరం దక్షిణాఫ్రికా తమ మొదటి ఇన్నింగ్స్‌లో 266 పరుగులకు ఆలౌట్ కావడంతో పాలోన్ గండం దాటలేకపోయింది. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికాను భారత్ స్పిన్నర్ స్నేహ్ రాణా 8 వికెట్లతో దెబ్బతీసింది. ఇక సెకండ్ ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్లలో సునే లూస్ 109 పరుగులు, వోల్వార్ట్ 109 పరుగులుతో సెంచరీలు చేసి రాణించారు. భారత్ బౌలర్లలో దీప్తీ శర్మ, గైక్వాడ్, రాణా తలా రెండు వికెట్లు పడగొట్టగా, షఫాలీ వర్మ, హర్మాన్ ప్రీత్ కౌర్ తలా వికెట్ సాధించారు. ఈ క్రమంలో ఫాలో ఆడిన సఫారీలు సెకండ్ ఇన్నింగ్స్‌లో ఈ స్వల్ప 37 పరుగుల లక్ష్యాన్ని ఊదిపడేసిన భారత్ ట్రోఫీని సొంతం చేసుకుంది. ఇక ఈ మ్యాచ్‌లో 10 వికెట్లతో సత్తా చాటిన స్నేహ్ రాణాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

## అథ్లెటిక్స్ ఛాపియన్‌లో..

### స్వర్ణాలతో మురిసిన తెలుగు రాష్ట్రాలు

**ఢిల్లీ:** జాతీయ సీనియర్ ఇంటర్ స్టేట్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో చివరి రోజు తెలంగాణకు ఒక స్వర్ణం, ఆంధ్రప్రదేశ్‌కు ఒక స్వర్ణం, ఒక రజతం లభించాయి. హర్యానాలోని పంచ్‌కులాలో జరిగిన మహిళల విభాగంలో ఏడు క్రీడాంశాలైన 100 మీటర్ల హార్డిల్స్, హైజంప్, షాట్‌పుట్, 200 మీటర్లు, లాంగ్‌జంప్, జావెలిన్ త్రో, 800 మీటర్ల సమాహారమైన హ ఎప్టాథ్లాన్‌లో తెలంగాణ క్రీడాకారిణి అగసార నందిని పసిడి పతకాన్ని దక్కించుకుంది. నందిని ఓవరాల్‌గా 5,806 పాయింట్లు సాధించి అగ్రస్థానాన్ని సొంతం చేసుకుంది.

మహిళల 100 మీటర్ల హార్డిల్స్‌లో అంతర్జాతీయ అథ్లెట్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యర్రాజి జ్యోతి 100 మీటర్లు హార్డిల్స్ ఫైనల్ రేసును 13.06 సెకన్లలో ముగించి విజేతగా నిలిచింది. పురుషుల 200 మీటర్ల విభాగంలో ఆంధ్రప్రదేవ్‌కు చెందిన నలుబోతు షణ్ముగ శ్రీనివాస్ రజత పతకాన్ని సాధించాడు. ఫైనల్లోన షణ్ముగ 20.95 సెకన్లలో గమ్యానికి చేరి రెండో స్తానాన్ని పొందాడు.

## తగ్గిన వాణిజ్య సిలిండర్ ధర

**న్యూఢిల్లీ, జులై 1:** వ్యాపారులు, వాణిజ్య సంస్థలకు ఊరటనిస్తూ చమురు మార్కెట్ కంపెనీలు వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాయి. 19 కిలోల సిలిండర్ ధర గరిష్టంగా రూ.32 వరకు తగ్గింది. ఢిల్లీలో ప్రస్తుత ధర రూ.1,646కు దిగి వచ్చింది. కొత్త ధరలు సోమవారం నుంచే అమల్లోకి వచ్చాయి. ప్రధాన నగరాల్లో వాణిజ్య సిలిండర్ కొత్త ధరలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లో రూ.1,872, విజయవాడలో రూ.1,832, విశాఖపట్నంలో రూ.1,704, ముంబైలో రూ.1,598, కోల్‌కతాలోరూ.1,756, చెన్నైలో రూ.1,809, బెంగళూరులో రూ.1,724, తిరువనంతపురం రూ.1,676గా ఉన్నాయి. కొన్ని నెలలుగా వాణిజ్య సిలిండర్ ధర తగ్గుతూ వస్తున్న విషయం విదితమే. జూన్ 19 కిలోల సిలిండర్ ధరను రూ.69.50 తగ్గించారు. అంతకుముందు మే 1న కూడా ధరను సవరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అధిక నిర్వహణ వ్యయాలతో సతమతమవుతున్న హోటళ్లు, రెస్టారెంట్లు సహా ఇతర వ్యాపారులకు దీంతో ఊరట



లభిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు, డిమాండ్-సరఫరా, పన్ను విధానాల ఆధారంగా గ్యాస్ సిలిండర్ ధరలను ప్రతీ నెలా సవరిస్తుంటారు. తాజా తగ్గింపునకు గల కారణాలను మాత్రం కంపెనీలు ప్రత్యేకంగా వెల్లడించలేదు. కానీ సానుకూల స్థూల ఆర్థిక పరిస్థితులు, మార్కెట్లో స్థిరత్వం కారణంగానే ధరలు దిగొస్తున్నాయని నిపుణులు విశ్లేషించారు. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గృహవినియోగ సిలిండర్ ధరలను మాత్రం కంపెనీలు సవరించలేదు. హైదరాబాద్‌లో 14.2 కిలోల సిలిండర్ ధర రూ.855, విజయవాడలో రూ.844, విశాఖపట్నంలో రూ.811గా ఉంది.

## మహీంద్రా అమ్మకాలు రయ్..రయ్..

**న్యూఢిల్లీ, జులై 1:** దేశీయ దిగ్గజ వాహన తయారీ కంపెనీ మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ జూన్ 2024లో అమ్మకాల పరంగా బలమైన వృద్ధిని సాధించినట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. మొత్తం దాని వాహన అమ్మకాలు ఈ నెలలో 69,397 యూనిట్లుగా నమోదయ్యాయి. ఇది ఎగు మతులతో సహా 11% వృద్ధిని సాధించింది. ముఖ్యంగా వీటిలో ఎస్‌యువి వాహనాల కొనుగోలుకు వినియోగదారులు ఆసక్తి చూపించ డంతో దేశీయ మార్కెట్లో ఈ విభాగంలో 40,022 వాహానాలను విక్రయించారు. అంటే ఇది దాదాపు 23%వృద్ధి చెందింది. అదే మొత్తంగా ఎగు మతులతో కలిపి చూసుకుంటే ఈ విభాగంలో 40,644 వాహనాలను విక్రయించారు. మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్, ఆటోమోటివ్ డివిజన్ ప్రెసిడెంట్ వీజయ్ నక్రా మాట్లా డుతూ, జూన్ చాలా ముఖ్యమైన నెల. గత యేడాది ఇదేనెలతో పోలిస్తే అమ్మకాలు 11% వృద్ధి చెందాయి. త్వరగా అన్ని కొత్త మోడల్‌లను వినియోగదారుల అభిరుచులకు అను గుణంగా విడుదల చేయడా నికి సిద్ధంగా ఉన్నాము. దేశంలో పండుగల సీజన్ సమీపిస్తున్న తరుణంలో అప్పటి వరకు కొత్త సాంకేతికతతో అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని పలు మోడళ్లను తీసుకొస్తామనిచెప్పారు. ఇదిలా ఉండగా, అంతకుముందు మహీంద్రా గ్రూప్ ఎండి, సిఇఒ అనీష్ షా మాట్లాడుతూ, కంపెనీ తన ఎలక్ట్రిక్ వెహికిల్ ఆర్మ్ మహీంద్రా ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ లిమిటెడ్ లిస్టింగ్ కోసం 2030 టైమ్‌ఫ్రైమ్‌ను పరిశీలి స్తోందని చెప్పారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. మార్కెట్లు ముగిసే సమయానికి నిఫ్టీ 112 పాయిం ట్లు పెరిగి 24,123 పాయింట్ల వద్ద నిలివగా, బిఎస్ఇ సెన్సెక్స్ 443 పాయింట్లు పెరిగి 79,476 పాయింట్ల వద్ద నిలిచింది. డెరివేటివ్ మార్కెట్‌లో సుమారు 3.3 లక్షల లాంగ్ కాంట్రాక్ట్‌లు నమోదయ్యాయి. దాంతో మార్కెట్లు ఆల్‌టైమ్ హై చేరుతున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎఫ్ఐఐ, ఇతర పెద్ద ఇన్వెస్టరులన మార్కెట్లు మరింత పెరిగాక గరిష్టాల వద్ద అమ్మకాలకు సిద్ధమవుతారని చెబుతున్నారు. కాబట్టి ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచిస్తున్నారు. టెక్ మహీంద్రా, టిసిఎస్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, టైటాన్, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి కంపెనీల స్టాక్‌లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, ఎల్అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్‌బ్యాంకు, సన్‌ఫార్మా, టాటా స్టీల్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, డాక్టర్ రెడ్డీస్, ఒఎన్‌జిసి, హిండాల్కో, రిలయన్స్, సిప్లా వంటి కంపెనీల షేర్లు నష్టా ల్లోకి జారుకున్నాయి.

## సిల్వాన్ ప్లైబోర్డ్ లిస్టింగ్ భేష్

**ముంబై, జులై 1:** దేశీయ స్టాక్ మార్కెట్లో సిల్వాన్ ప్లైబోర్డ్ కంపెనీ ఐపిఒకు వచ్చింది. కంపెనీ ఐపిఒ షేర్లు 20శాతం ప్రీమియం ధరతో ఎన్ఎస్ఇ ఎస్ఎమ్ఇలో రూ.66 వద్ద మార్కెట్‌లో బంపర్ లిస్టింగ్ నమోదు చేశాయి. అలాగే లిస్టింగ్ జరిగిన కొద్దిసేపటికే కంపెనీ షేర్లు ఇంట్రాడేలో అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. వాస్తవా నికి కంపెనీ ఒక్కో షేరును గరిష్టంగా రూ.55 ధర వద్ద ఇష్యూ చేసింది. వాస్తవానికి ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం జూన్ 24 నుంచి జూన్ 26 వరకు తెరిచి ఉంచ బడింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.28.05 కోట్లను సమీకరించింది. అద్భుతమైన లిస్టింగ్ తర్వాత సిల్వాన్ ప్లైబోర్డ్ షేర్లు దాదాపు 5శాతం పెరిగి రూ.69.20కి చేరుకున్నాయి. తాజా ఐపిఒ నుంచి సమీకరించిన మొత్తానినన కంపెనీ వర్కింగ్ కేపిటల్ అవసరాలతో పాటు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించాలని నిర్ణయించిం ది. అలాగే ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 84.11 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఇతర కేటగిరీలు 75.42శాతం సబ్‌స్క్రైబ్ అయ్యా యి. పెట్టుబడిదారుల కోసంలాట్ పరిమాణాన్ని కంపెనీ 2వేల షేర్లుగా నిర్ణయించడంతో రిటైల్ ఇన్వెస్టర్లు పాల్గొనేందుకు కనీసం రూ.1.10 లక్షలు ఇన్వెస్ట్ చేయాల్సి వచ్చింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.